11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 37 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ శుక్రవారం 19 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 37 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD FRI 19 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

# ముట్టడి.. కట్టడి!

## నాంపల్లిలోకాంగ్రెస్ వర్సెస్ బీజేపీ

## ముట్టడికి బయల్దేరిన పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, ఏఐసీసీ ఇన్ చార్జి మీనాక్షి తదితరులు

- గాంధీభవన్ మెయిన్ గేటు మూసేసిన పోలీసులు
- నేషనల్ హెరాల్డ్ కేసు: బీజేపీ కార్యాలయం వరకు వెళ్లేందుకు కాంగ్రెస్ యత్నం.. అడ్డుకున్న పోలీసులు
- నేషనల్ హెరాల్డ్ కేసులో గాంధీ కుటుంబాన్ని ఈడీ కేసులతో వేధిస్తున్నారని ఆరోపణ
- గాంధీ భవన్ నుంచి బీజేపీ కార్యాలయం వరకు కవాతుకు ప్రయత్నం
- కాంగ్రెస్ ర్యాలీని అడ్డుకున్న పోలీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:**నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ కేసులతో వేధిస్తున్నారని ఆరోపిస్తూ తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులు హైదరాబాదులో గాంధీ భవన్ నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయం దిశగా కవాతు చేయడానికి ప్రయత్నించడంతో ఉద్రిక్తత నెలకొంది. ఏఐసీసీ రాష్ట్ర ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు

వివరాలు 2లో..

- అంతరించి పోతున్న గొలుసుకట్టు కాలువలు..! సర్‌ప్లస్ నాలాలు..!
- ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్న ఈ అంశపై..! అప్రమత్తం కాకపోతే అంతే సంగతులు..!
- తప్పుడు 'ఎన్‌వోసి'ల జారీతో, కుంచించుకు పోతున్న చెరువులు, నాలాలు..
- కట్టుకాలువలు-సర్‌ప్లస్ నాలాల స్వభావం వేరైనా..! రెండూ సహజ నీటి ప్రవాహాలే..



# చెరువుల అనుసంధానానికి కీలకం..!

## గొలుసుకట్టు కాలువలు..! సర్‌ప్లస్ నాలాలే..!

- బహుదూర్‌పల్లి బాబాఖాన్ లేక్‌ఐడి నెం.2856 చెరువు నుండి..
- గాజులరామారం పరికి చెరువు లేక్‌ఐడి నెం.4801 వరకు నాలాలకు అంతరాయం..
- ఇరిగేషన్ "నార్త్ ట్యాంక్ డివిజన్" పరిధిలో వాల్టా చట్టాలకు తిలోదకాలు..!
- నీటిపారుదల శాఖ నిర్లక్ష్యంతో.. భవిష్యత్తు వరద విపత్తులకు మార్గాలు..!
- చెరువు నీటిని "తూముల"ద్వారా కింది చెరువుకు లేదా వ్యవసాయానికి పంపడం..
- చెరువులో ఎక్కువైన "అలుగు నీటిని" సర్‌ప్లస్ నాలాలతో బయటకు పంపించడం..
- దాదాపుగా ఈ రెండింటి ఉద్దేశం ఒకటేనని చెప్పటానికి కారణాలు లేకపోలేదు..!
- అయితే ఈ రెండు నీటి ప్రవాహాల మార్గాలు ఆక్రమణకు గురవుతున్నాయి..
- సహజసిద్ధమైన "సర్‌ప్లస్ నాలాల"పై అక్రమ నిర్మాణాలు సాక్ష్యంగా ఉన్నాయి..
- గొలుసుకట్టు కాలువలు మూసేసి భూ గర్భంలో పైప్‌లైన్ మార్గాలు సబబేనా..
- ఓవైపు రాజకీయ నాయకుల సిఫార్సుల ఒత్తిళ్లు..! మరోవైపు అధికారుల చేతివాటం..!
- వాల్టా చట్టానికి తూట్లు..! కుంచించుకు పోతున్న చెరువులు,కుంటలు, నాలాలు..!

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం..! తాజాగా 20 మున్సిపాలిటీలు, 7 కార్పోరేషన్‌లు జీహెచ్‌ఎంసిలో విలీనం ప్రక్రియతో, ప్రస్తుతం 300 డివిజన్‌లుగా విస్తరించారు సంతోషం.. ఈ ప్రక్రియతో జీహెచ్‌ఎంసి పరిధిలో మరికొన్ని చెరువులు కుంటల సంఖ్య పెరుగుతోంది.. మరోవైపు పెరుగుతున్న జనాభాతో పాటు, రియల్ ఎస్టేట్ భూములకు రెక్కలు వచ్చాయి.. దీనికితోడు ప్రభుత్వ భూముల కబ్జాలకు కూడా హద్దూ అదుపు లేకుండా పోతోంది తెలిసిందే.. రాబోయే కాలంలో ఏ ప్రభుత్వాల హయాంలో ఎన్ని చెరువులు కనుమరుగు అవుతాయో కూడా చెప్పలేం..!ఓవైపు ఇప్పటికే చెరువులు, కుంటలు, కుంచించుకు పోవడం..! నిబంధనలు ఉల్లంఘించి గొలుసుకట్టు కాలువలకు అడ్డంకులతో, ఒక చెరువు నీరు మరో చెరువులోకి వెళ్ళే అనుసంధాన మార్గాలు ఎక్కడికక్కడ ఆక్రమణకు గురవుతున్నాయి.. రెండు గంటలపాటు వర్షం కురిస్తే, హైదరాబాద్ మహానగరం వణికి పోతుంది.. అందరికి తెలిసిన ఈ విషయం నగర ప్రజలను కొంత ఆందోళనకు గురిచేస్తుంది.. శివారు గ్రామాలు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్‌లుగా ఆవిర్భావించి..! ప్రస్తుతం జీహెచ్‌ఎంసిలో విలీనమై మహా నగరాభివృద్ధి దిశగా పయనిస్తుంది అనుకునేలోపే..! వరద విపత్తులు ఆలోచన, భయాందోళన కలిగిస్తుంది.. నీటిపారుదల- రెవెన్యూ శాఖల వైఫల్యంతో కబ్జాలకు గురవుతున్నాయి.. చెరువులు, సర్‌ప్లస్ నాలాలు, కట్టుకాలువల, ఆక్రమణలతో, నిబంధనలు ఉల్లంఘించి భూగర్భంలో పైప్‌లైన్ ప్రక్రియ భవిష్యత్తును మరింత ప్రమాదకరగా మారుస్తుంది.. ఈ మొత్తం వ్యవహారానికి కారణం ఏదైనా..! సంబంధిత అధికారుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంది.. ప్రస్తుతం బహుదూర్‌పల్లి, సూరారం, గాజులరామారం గ్రామాల పరిధిలోని చెరువులు, గొలుసుకట్టు కాలువల కబ్జాలలో అధికారుల నిర్లక్ష్యంపై "పెన్ పవర్" ప్రత్యేక కథనం..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 18:

వివరాలు 3లో..

# ఇది రైతు వ్యతిరేక సర్కార్



**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం నడుస్తున్నదన్నారు మాజీ మంత్రి హరీశ్ రావు. 2025, డిసెంబర్ 18వ తేదీన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కష్టాలు మొదలయ్యాయన్నారు. కేం ద్రంలోని మోడీ ప్రభుత్వం కపాస్ యాప్ పెట్టి పత్తి రైతులను ముంచిందని.. ఇప్పుడు రాష్ట్రంలో రేవంత్ సర్కారు కూడా మ్యాపులు, యాప్స్ పేరిట రైతుల ఉసురు పోసుకుంటున్నదన్నా రు. కేసీఆర్ హయాంలో యూరియాకు కొరత ఉండేది కాదని.. కాంగ్రెస్ వచ్చాక కష్టాలు మొదలయ్యాయని అన్నారు. రుణమాఫీ చేస్తానని సీఎం దుర్గమ్మ మీద, ఎసయ్య మీద

వివరాలు 2లో..

# కేసీఆర్ క్రియాశీలక రాజకీయాల్లో లేరు..

## ఆయనతో ప్రయోజనం లేదని గజ్వేల్ ప్రజలకు అర్థమైంది

- పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు వచ్చాయన్న ముఖ్యమంత్రి
- కేటీఆర్ నాయకత్వంలో బీఆర్‌ఎస్ ఒక్క ఎన్నికను కూడా గెలవలేదని విమర్శ
- 2029 ఎన్నికల్లోనూ ఇవే పునరావృతమవుతాయని వ్యాఖ్య



**హైదరాబాద్ పెన్ పవర్:**మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ క్రియాశీలక రాజకీయాల్లో లేరని, అందుకే ఆయనతో ఎలాంటి ప్రయోజనం లేదని గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు ఇచ్చారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అదుతేమైన ఫలితాలు సాధించిందని ఆయన అన్నారు. 12 వేలకు పైగా గ్రామపంచాయతీల్లో 7,500కు పైగా కాంగ్రెస్ విజయం సాధించిందని తెలిపారు.కేటీఆర్ నాయకత్వంలో

వివరాలు 2లో..

# ప్రధాని మోదీకి ఒమన్ అత్యున్నత పురస్కారం...

## 29వ అంతర్జాతీయ గౌరవం



- 'ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను ప్రదానం చేసిన సుల్తాన్
- రెండు రోజుల క్రితం ఇథియోపియా నుంచి కూడా అత్యున్నత గౌరవం
- భారత్-ఒమన్ మధ్య కీలక సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం
- ఇరు దేశాల 70 ఏళ్ల దౌత్య సంబంధాలకు గుర్తుగా ఈ పర్యటన

వివరాలు 2లో..

## బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం..

# భారత్‌కు పెనుముప్పు:

## షేక్ హసీనా కుమారుడు సాజిబ్

- ఉగ్రవాద శిబిరాలు పుట్టుకు వస్తున్నాయన్న సాజిబ్ వాజేద్
- బంగ్లాలో ఉగ్రచర్యలు భారత్ వంటి దేశాలకు ముప్పేనని వ్యాఖ్య
- లష్కరే తోయిబా కమాండర్లు బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్న సాజిబ్

వివరాలు 2లో..




# నేరస్తులకు ఉమ్మడి ఉచ్చు:

## ఏకమైన హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసులు



- నేర నియంత్రణపై మూడు కమిషనరేట్ల కీలక సమన్వయ సమావేశం
- 'జీరో డిలే' విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయం
- పాత నేరస్తులు, రౌడీ షీటర్లపై ఉమ్మడి నిఘాకు ఆదేశాలు

వివరాలు 2లో..



## ఉపాధి హామీ చట్టం రద్దు..

# కొత్త బిల్లుకు లోక్‌సభ ఆమోదం

- మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త బిల్లు
- 'వీబీ జీ రామ్ జీ' బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- విపక్షాల తీవ్ర నిరసనల మధ్య మూజువాణి ఓటుతో ఆమోదం

**హైదరాబాద్ పెన్ పవర్:**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

వివరాలు 2లో..

# 'ఆపరేషన్ సిందూర్' మన సత్తా చాటింది...

## వేగంగా, కచ్చితత్వంతో దాడులు చేయగలం

- ఉగ్రశిబిరాల ధ్వంసంలో వాయుసేన వేగం, కచ్చితత్వం అద్భుతమని ప్రశంస
- పాక్ దాడుల యత్నం వేళ ప్రజలు ప్రశాంతంగా ఉన్నారన్న రాజ్ నాథ్
- ఆధునిక యుద్ధాల్లో వైమానిక శక్తిదే నిర్ణయాత్మక పాత్ర అని స్పష్టీకరణ

**హైదరాబాద్ పెన్ పవర్:**'ఆపరేషన్ సిందూర్' సమయంలో.. వేగంగా, అత్యంత ప్రభావవంతంగా స్వల్పకాలిక సైనిక చర్యలు చేపట్టగల సత్తాను భారత్ స్పష్టంగా నిరూపిం చుకుందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. భారత వైమానిక దళం సాంకేతికంగా, కార్యాచరణ పరంగా అత్యంత పటిష్ఠమైన శక్తిగా అవతరిం చిందని ఆయన



వివరాలు 2లో..

# రష్యా సైన్యంలో 202 మంది భారతీయులు... 26 మంది మృతి

- ఇప్పటివరకు 119 మందిని సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చినట్లు వెల్లడి
- మరో 50 మంది విడుదల కోసం రష్యాతో చర్చలు జరుపుతున్నట్లు ప్రకటన
- మరణించిన వారిలో 10 మంది మృతదేహాలను స్వదేశానికి తరలింపు
- మృతుల గుర్తింపు కోసం 18 కుటుంబాల డీఎన్ఏ శాంపిళ్లు రష్యాకు పంపినట్టు వెల్లడి

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# ఈ స్నేహం ఇలా సాగిపోనీ

ఆంధ్రప్రదేశ్ లో బీజేపీకి టీడీపీతో కలసి వెళ్లడం అనివార్యం. వచ్చే ఎన్నికల్లోనూ కలసి వెళ్లడానికే ఎక్కువ మొగ్గు చూపుతుంది. బయట ప్రచారం జరుగుతున్నట్లుగా కూటమిలో విభేదాలు అన్నది అవాస్తవం అని భావించాల్సి ఉంటుంది. ఇటీవల నరేంద్ర మోదీ పార్టీ ఎంపీలతో భేటీ అయినప్పుడు ఏపీకి చెందిన బీజేపీ నేతలతో చేసిన వ్యాఖ్యలు ఇందుకు అద్దం పడుతున్నాయి. ఫలానా వ్యక్తితో కలిసి పనిచేయండని ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటి వరకూ ఎప్పుడూ ఎవరికీ చెప్పినట్టు విన లేదు. కానీ, తొలిసారి ఏపీలోని చంద్రబాబుతో కలిసిముందుకు సాగాలని పార్టీ నాయకులకు తేల్చి చెప్పారు. దాదాపు 25 సంవత్సరాలకు పైగానే ముఖ్యమంత్రిగా, ప్రధాన మంత్రిగా అధికారంలో ఉన్న మోడీ ఇప్పుడు ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఆదిశగా పార్టీనాయకులకు దిశానిర్దేశం చేయడం అంటే ఆనకు స్పష్టమైన నివేదికలు అంది ఉంటాయని భావిస్తున్నారు.

**మొన్నటి ఎన్నికల్లో...**

బీజేపీకి మొన్నటి ఎన్నికల్లోనే ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. అదీ బీజేపీ బలంగా ఉండే ఉత్తరాదిలో బీజేపీ తక్కువ స్థానాలను తెచ్చుకోవడం వల్లనే ప్రతిపక్ష ఇండి కూటమి బలంగా ఆవిర్భవించింది. ఇప్పటికే పదిహేనేళ్లు పాలన గడవడంతో సహజంగా ప్రజల్లో ఉండే అసంతృప్తి తమకు ఇబ్బందికరమవుతుందని భావించిన మోదీ కూటమి పార్టీలను మరింత బలోపేతం చేసే పనిలో పడినట్లు కనిపిస్తుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సార్లు ఏపీకి వచ్చారంటే అందులో భాగంగానే చూడాలి. జగన్ తమతో నేరుగా కలవరు. చంద్రబాబు నేరుగా పొత్తు పెట్టుకుంటారు కాబట్టి ఖచ్చితంగా టీడీపీ, బీజేపీ, జనసేనలు వచ్చే ఎన్నికల్లోనూ కలసి పనిచేస్తాయి.

**దక్షిణాదిన మరింత బలపడాలంటే?**

ఉత్తరాదిలో బలహీనపడినా దక్షిణాదిలో మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్ గఢ్ లలో బీజేపీ బలంగా ఉంది. మూడు చోట్ల అధికారంలో ఉంది. ఇక తెలంగాణలో కొంత బలం పుంజుకుంటే గతం కంటే ఎక్కువ స్థానాలను సాధించవచ్చు. అందుకే తెలంగాణ బీజేపీ నేతలకు క్లాస్ పీకినట్లు వార్తలొచ్చాయి. ఇక కేరళలోనూ తిరువనంతపురం కార్పొరేషన్ ను కైవసం చేసుకోవడం శుభపరిణామం. అలాగే తమిళనాడు ఎన్నికల్లోనూ వచ్చే ఏడాది సత్తా చూపించాలని చూస్తున్నారు. కర్ణాటకలో ఎటూ తమకు బలమైన ఓటు బ్యాంకు ఉంది. అందుకే చంద్రబాబు చేయిని వదిలిపెట్టేందుకు మోదీ సుముఖంగా లేరు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అంతా ట్రాష్ గానే చూడాలి. కూటమితో కలసి నడవటం ఇటు చంద్రబాబుకు, అటు మోదీకి కూడా అవసరమే. 2029 ఎన్నికల్లో కూటమి కలసి పోటీ చేసి మెజారిటీ స్థానాలను సాధించాలన్న లక్ష్యంతోనే మోదీ ఇటువంటి వ్యాఖ్యలు చేసి ఉంటారని అనుకోవాలి.

## ప్రధాని మోదీకి ఒమన్ అత్యున్నత పురస్కారం... 29వ అంతర్జాతీయ గౌరవం

- మొదటి పేజి తరువాయి

పర్యటనలో ఉన్న ఆయనకు ఆ దేశ అత్యున్నత పురస్కారమైన 'ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను సుల్తాన్ హైథమ్ బిన్ తారిక్ గురువారం ప్రదానం చేశారు. గతంలో క్వీన్ ఎలిజబెత్, నెల్సన్ మండేలా వంటి ప్రపంచ ప్రఖ్యాత నేతలకు మాత్రమే ఈ పురస్కారం దక్కింది. రెండు రోజుల క్రితమే ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న మోదీకి ఇది 29వ అంతర్జాతీయ గౌరవం కావడం విశేషం.

అంతకుముందు, ప్రధాని మోదీ, ఒమన్ సుల్తాన్ హైథమ్ మధ్య మస్కట్‌లోని అల్ బరకా ప్యాలెస్‌లో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఇరు దేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (%జజ్ఞూూ%) కుదరడాన్ని ఇరువురు నేతలు ఒక కీలక మైలురాయిగా అభివర్ణించారు. రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పాల్గొన్నారు. భారత్, ఒమన్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోదీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటనతో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడుతుందని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. తన పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ 'మైత్రీ పర్వ్' కార్యక్రమంలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. అలాగే, ఇండియా-ఒమన్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొని, ఒమన్ వ్యాపారవేత్తలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

# ముట్టడి.. కట్టడి!

- మొదటి పేజి తరువాయి

పలువురు నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీకి సిద్ధమయ్యారు. వారు సమీపంలోనే ఉన్న బీజేపీ కార్యాలయానికి వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ శ్రేణులు గాంధీ భవన్ ఎదుట బైఠాయించారు. నగరం నడిబొడ్డున ఉన్న నాంపల్లి ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్ద సంఖ్యలో పోలీసులను మోహరించారు. కాంగ్రెస్ నాయకులు గాంధీ భవన్ ప్రాంగణం నుంచి బయటకు రాకుండా పోలీసులు గేట్లు మూసివేశారు. వారు కేంద్ర ప్రభుత్వానికి, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో గాంధీ భవన్ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నిరసనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు, ట్రాఫిక్‌ను పునరుద్ధరించేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, నేషనల్ హెరాల్డ్ విషయంలో కేంద్ర ప్రభుత్వం గాంధీ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకోవడం మానివేయాలని అన్నారు. తన తప్పును బీజేపీ అంగీకరించి సోనియా గాంధీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నాయకుడిని లక్ష్యంగా చేసుకుని, కాంగ్రెస్ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నిరసనలు చేపట్టింది. వరంగల్, నల్గొండ, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్ నగర్ సహా వివిధ ప్రాంతాల్లో నిరసన ర్యాలీలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులను పెద్ద ఎత్తున మోహరించారు. కరీంనగర్‌లో బండి సంజయ్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించగా, బీజేపీ కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు నిలువరించారు.

## కేసీఆర్ క్రియాశీలక రాజకీయాల్లో లేరు..

- మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ ఒక్క ఎన్నికను కూడా గెలవలేదని ఆయన విమర్శించారు. హరీశ్ రావు నాయకత్వం మార్చాలని చూస్తున్నారని, అందుకే కేటీఆర్ ఇప్పుడు కాంగ్రెస్ గురించి ఆలోచించడం లేదని అన్నారు. స్పీకర్ నిర?యాలు నచ్చకపోతే కోర్టులు ఉన్నాయని, అక్కడికి వెళ్లవచ్చని సూచించారు. క ృషా?, గోదావరి జలాలపై అసెంబ్లీలో మూడు రోజులు చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని రేవంత్ రెడ్డి అన్నారు.

జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అదుతేమైన ఫలితాలు సాధించిందని అన్నారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావ ృతమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. 12,702 పంచాయతీలకు 7,527 చోట్ల కాంగ్రెస్, 808 చోట్ల కాంగ్రెస్ రెబల్స్ గెలుపొందారని వెల్లడించారు. 66 శాతం ఫలితాలు కాంగ్రెస్, రెబల్స్ సాధించారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఈ ఎన్నికల్లో ఒక కూటమిగా పోటీ చేస్తే, బీఆర్ఎస్ పార్టీకి 3,511, బీజేపీకి 710 స్థానాలు వచ్చాయని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన

ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించినట్లుగా అర్థమైందని అన్నారు. 94 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పంచాయతీ ఎన్నికలు జరిగితే 87 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఆధిక్యం సాధించిందని అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే పెద్దల సూచనను తాము పాటిస్తామని, ప్రతిపక్షాలకు మాత్రం ఇంకా అహంకారం తగ్గలేదని విమర్శించారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర?యాలు, అందిస్తున్న సంక్షేమ పథకాలు ఈ విజయానికి కారణమని అన్నారు.

## 'ఆపరేషన్ సిందూర్' మన సత్తా చాటింది...

- మొదటి పేజి తరువాయి

కొనియాడారు. ఢిల్లీలో జరిగిన ఎయిర్ ఫోర్స్ కమాండర్ల సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడంలో వాయుసేన చూపిన ధైర్యం, వేగం, కచ్చితత్వాన్ని రాజ్ నాథ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. దాడుల అనంతరం పాకిస్థాన్ బాధ్యతారాహిత్యంగా స్పందించిన తీరును కూడా ఐఏఎఫ్ సమర్థవంతంగా ఎదుర్కొందని తెలిపారు. పాక్ దాడులకు ప్రయత్నించినప్పుడు కూడా భారత ప్రజలు ప్రశాంతంగా తమ పనుల్లో నిమగ్నమవడం మన సైనిక సన్నద్ధతపై వారికున్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-హమాస్ వంటి ఇటీవలి అంతర్జాతీయ ఘర్షణలను ప్రస్తావిస్తూ, ఆధునిక యుద్ధాల్లో వాయుసేనదే నిర్ణయాత్మక పాత్ర అని రాజ్ నాథ్ సింగ్ అభిప్రాయపడ్డారు. వేగం, కచ్చితత్వంతో ప్రత్యర్థికి స్పష్టమైన వ్యూహాత్మక సందేశం ఇవ్వడానికి వైమానిక శక్తి ఒక కీలక సాధనంగా మారిందని వివరించారు. 21వ శతాబ్దపు యుద్ధాలు సాంకేతికత, ఆలోచనలపై ఆధారపడి ఉంటాయని, సైబర్ వార్‌ఫేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మానవరహిత వ్యవస్థల ప్రాధాన్యం పెరుగుతోందని తెలిపారు. జాతీయ ఆస్తుల పరిరక్షణకు ప్రధాని మోదీ ప్రకటించిన 'సుదర్శన చక్ర' కీలకమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశీయంగా జెట్ ఇంజన్ల అభివృద్ధిని జాతీయ మిషన్‌గా ప్రకటించామని గుర్తుచేశారు. 'ఆపరేషన్ సిందూర్' త్రివిధ దళాల మధ్య సమన్వయానికి ఒక అద్భుతమైన ఉదాహరణ అని రాజ్ నాథ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, వాయుసేన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఇది రైతు వ్యతిరేక సర్కార్

- మొదటి పేజి తరువాయి

ప్రమాణం చేసి ఇవ్వలేదని గుర్తు చేశారు. పంట కొనుగోలులో సర్కారు విఫలమైందన్నారు హరీశ్ రావు. రైతులకు ఇవ్వాల్సిన యాసంగి, వానాకాలం బోనస్ రూ. 1,800 కోట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారాయన. పంట వేసినోళ్లకే రైతు బంధు ఇస్తామని వ్యవసాయ మంత్రి తుమ్మల లీకులు ఇస్తున్నారని.. యాసంగిలో రైతులందరికీ రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారాయన. రేవంత్ సర్కారు వచ్చాక బస్ చార్జీలు రెండింతలు పెరిగాయన్న హరీశ్ రావు.. రుణమాఫీ కాని రైతులకు వెంటనే డబ్బులు చేయాలని డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా ఘనపురం ఆయకట్టు కింద రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. సింగూరు మరమ్మతుల పేరిట రైతులను గందరగోళం లోకి నెట్టారని అన్నారు. సింగూరు ప్రాజెక్టుపై మెదక్, నిజామాబాద్ జిల్లా రైతాంగానికి హక్కుందన్నారు. సింగూరు నుంచి మూడు విడుతల్లో నీళ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే హరీశ్ రావు.

## నేరస్తులకు ఉమ్మడి ఉచ్చు: ఏకమైన హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసులు

- మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ మహానగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో భాగంగా మూడు కమిషనరేట్ల పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. పోలీస్ స్టేషన్ల పరిధులు, సరిహద్దులతో సంబంధం లేకుండా నేరం జరిగిన వెంటనే స్పందించేలా 'జీరో డిలే' విధానాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలని స్పష్టం చేశారు. నేరస్తులు ఒకచోట నేరం చేసి మరో కమిషనరేట్ పరిధిలోకి పారిపోతున్న ఘటనలను అరికట్టేందుకు ఈ చర్యలు చేపట్టారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, రాచకొండ సీపీ సుధీర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. పరిధుల పేరుతో పోలీసులు కాలయాపన చేయడం వల్ల నేరస్తులు తప్పించుకునే అవకాశం దొరుకుతోందన్నారు. నేరం ఎక్కడ జరిగినా, ఏ కమిషనరేట్ పరిధి అనేది చూడకుండా సమీపంలోని పోలీసులు వెంటనే స్పందించాలని ఆదేశించారు. పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై మూడు కమిషనరేట్ల పోలీసులు సంయుక్తంగా నిఘా పెట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఇంటెలిజెన్స్ సమాచారాన్ని పరస్పరం పంచుకుంటూ వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని

సూచించారు. శాంతిభద్రతలతో పాటు నగరంలోని ట్రాఫిక్ నిర్వహణపైనా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మూడు కమిషనరేట్ల పరిధిలో భారీ వాహనాల 'నో ఎంట్రీ' సమయాలను ఒకేలా అమలు చేయాలని, ముఖ్యంగా రద్దీ సమయాల్లో ఈ వాహనాలను నగరం వెలుపలే నిలువరించాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సుల వల్ల తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పలువురు జాయింట్ సీపీలు, డీసీపీలు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం.. భారత్‌కు పెనుముప్పు: షేక్ హసీనా కుమారుడు సాజిబ్

బంగ్లాదేశ్‌లో ఉగ్రవాద శిక్షణ శిబిరాలు వెలుస్తున్నాయని, అల్‌ఖైదాకు చెందిన వ్యక్తులు అక్కడ చురుగ్గా పనిచేస్తున్నారని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజిబ్ వాజేద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బంగ్లాలో ఇలాంటి ఉగ్రచర్యలు భారత్‌కు పెనుముప్పు అని ఆయన హెచ్చరించారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం భారత్‌కు అత్యంత ప్రమాదకరం అని అన్నారు. ప్రజాస్వామ్యాలను అణగదొ క్కేలా ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. ఇస్లామిక్ పార్టీలకు అధికారం కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఈ మార్పు భారత్‌పై ప్రత్యక్ష ప్రభావం చూపనుందని తెలిపారు. లష్కరే తోయిబా కమాండర్లు బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడుతున్నారని వెల్లడించారు. ఇవన్నీ భారత్‌కు ముప్పేనని, ఇది వాస్తవమని వ్యాఖ్యానించారు. జమాతే ఇస్లామీ వంటి ఇతర ఇస్లామిక్ పార్టీలకు తాత్కాలిక ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని ఆరోపించారు. అలాంటి శక్తుల ప్రభావంతో బంగ్లాదేశ్‌లో అస్థిరత నెలకొందని అన్నారు. దేశంలోని సగం మంది ఓటర్లను తాత్కాలిక ప్రభుత్వం రద్దు చేస్తోందని ఆరోపించారు. గతంలో ఇస్లామిక్ సంస్థలపై అవామీ లీగ్ పాలనలో విధించిన ఆంక్షలను యూనస్ ప్రభుత్వం సడలించిందని ఆయన అన్నారు. భారత్‌కు వ్యతిరేకంగా ఉన్న పాక్ వంటి దేశాలతో బంగ్లాదేశ్ తాత్కాలిక సర్కారు అంటకాగుతోందని విమర్శించారు. అవామీలీగ్ అధికారంలో ఉన్నప్పుడు భారత తూర్పు సరిహద్దులను ఉగ్రవాదుల నుంచి సురక్షితంగా ఉంచామని గుర్తు చేశారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యం తిరిగి రావాలని, ఎన్నికలు స్వేచ్ఛగా జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రధాని మోదీకి ఒమన్ అత్యున్నత పురస్కారం... 29వ అంతర్జాతీయ గౌరవం

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని చేర్చుకున్నారు. ఒమన్ పర్యటనలో ఉన్న ఆయనకు ఆ దేశ అత్యున్నత పురస్కారమైన 'ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను సుల్తాన్ హైథమ్ బిన్ తారిక్ గురువారం ప్రదానం చేశారు. గతంలో క్వీన్ ఎలిజబెత్, నెల్సన్ మండేలా వంటి ప్రపంచ ప్రఖ్యాత నేతలకు మాత్రమే ఈ పురస్కారం దక్కింది. రెండు రోజుల క్రితమే ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న మోదీకి ఇది 29వ అంతర్జాతీయ గౌరవం కావడం విశేషం. అంతకుముందు, ప్రధాని మోదీ, ఒమన్ సుల్తాన్ హైథమ్ మధ్య మస్కట్‌లోని అల్ బరకా ప్యాలెస్‌లో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఇరు దేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (%జజ్ఞూూ%) కుదరడాన్ని ఇరువురు నేతలు ఒక కీలక మైలురాయిగా అభివర్ణించారు. రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పాల్గొన్నారు. భారత్, ఒమన్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోదీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటనతో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడుతుందని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. తన పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ 'మైత్రీ పర్వ్' కార్యక్రమంలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. అలాగే, ఇండియా-ఒమన్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొని, ఒమన్ వ్యాపారవేత్తలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

## రష్యా సైన్యంలో 202 మంది భారతీయులు... 26 మంది మృతి

రష్యా సైన్యంలో 2022 నుంచి ఇప్పటివరకు 202 మంది భారతీయులు చేరారని, వారిలో 26 మంది మరణించగా, మరో ఏడుగురు గల్లంతయ్యారని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇవాళ రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే, కాంగ్రెస్ ఎంపీ రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలా అడిగిన ప్రశ్నకు కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఈ వివరాలు తెలిపారు.

భారత్ చేపట్టిన దౌత్యపరమైన చర్యల ఫలితంగా ఇప్పటివరకు 119 మందిని రష్యా సైన్యం నుంచి విడిపించి వెనక్కి తీసుకొచ్చినట్లు మంత్రి వివరించారు. మరో 50 మంది భారతీయులు ఇంకా విడుదల కోసం ఎదురుచూస్తున్నారని, వారి భద్రత, సంక్షేమం, వీలైనంత త్వరగా స్వదేశానికి రప్పించేందుకు రష్యా అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని ఆయన తెలిపారు.

యుద్ధంలో మరణించిన 26 మందిలో 10 మంది మృతదేహాలను భారత్‌కు తరలించినట్లు ప్రభుత్వం ధృవీకరించింది. మరో ఇద్దరి అంత్యక్రియలు భారత రాయబార కార్యాలయం సహాయంతో రష్యాలోనే స్థానికంగా పూర్తి చేసినట్లు పేర్కొంది. మరణించిన లేదా గల్లంతైన వారిలో కొందరిని గుర్తించేందుకు, 18 మంది భారతీయుల కుటుంబ సభ్యుల డీఎన్ఏ నమూనాలను రష్యా అధికారులతో పంచుకున్నట్లు మంత్రి తెలిపారు. రష్యాలోని భారత రాయబార కార్యాలయం, సైన్యం నుంచి విడుదలైన వారికి ప్రయాణ పత్రాలు, విమాన టిక్కెట్లు, ఇతర లాజిస్టికల్ మద్దతు అందిస్తోందని ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని ఇరు దేశాల నేతలు, మంత్రులు, ఉన్నతాధికారుల మధ్య జరిగిన పలు సమావేశాల్లో ప్రస్తావించినట్లు చెప్పింది. మిగిలిన భారతీయులందరినీ సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చే వరకు తమ ప్రయత్నాలు కొనసాగుతాయని పార్లమెంటుకు హామీ ఇచ్చింది.

## ఉపాధి హామీ చట్టం రద్దు.. కొత్త బిల్లుకు లోక్‌సభ ఆమోదం

- మొదటి పేజి తరువాయి

'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్' (వీబీ జీ రామ్ జీ) పేరుతో రూపొందించిన ఈ బిల్లుపై గురువారం సభలో తీవ్ర గందరగోళం నెలకొంది.

ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పలువురు ఎంపీలు స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లారు. కొందరు ప్రతిపక్ష సభ్యులు బిల్లు ప్రతులను చించి సభలో విసిరేశారు. విపక్షాల ఆందోళనలు,

నినాదాల నడుమనే స్పీకర్ ఓటింగ్ నిర్వహించగా.. మూజువాణి ఓటుతో బిల్లు నెగ్గినట్లు ప్రకటించారు. ప్రతిపక్షాల నిరసనలతో సభలో తీవ్ర గందరగోళ పరిస్థితులు ఏర్పడటంతో, స్పీకర్ లోక్‌సభను రేపటికి వాయిదా వేశారు. ఈ కొత్త చట్టం ద్వారా గ్రామీణ ఉపాధి వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

సూరారం, పంతులు చెరువు, పెద్ద బంధం, చిన్న బంధం లేక్ నుండి పెద్దచెరువుకు వెళ్ళే వెళ్ళే గొలుసుకట్టు కాలువ..






# చెరువుల అనుసంధానానికి కీలకం..!

## గొలుసుకట్టు కాలువలు..! సర్‌ప్లస్ నాలాలే..!

- అంతరించి పోతున్న గొలుసుకట్టు కాలువలు..! సర్‌ప్లస్ నాలాలు..!
- ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్న ఈ అంశపై..! అప్రమత్తం కాకపోతే అంతే సంగతులు..!
- తప్పుడు 'ఎన్‌వోసి'ల జారీతో, కుంచించుకు పోతున్న చెరువులు, నాలాలు..
- కట్టుకాలువలు-సర్‌ప్లస్ నాలాల స్వభావం వేరైనా..! రెండూ సహజ నీటి ప్రవాహాలే..

- బహుదూర్‌పల్లి బాబాఖాన్ లేక్‌ఐడి నెం.2856 చెరువు నుండి..
- గాజులరామారం పరికి చెరువు లేక్‌ఐడి నెం.4801 వరకు నాలాలకు అంతరాయం..
- ఇరిగేషన్ "నార్త్ ట్యాంక్ డివిజన్" పరిధిలో వాల్టా చట్టాలకు తిలోదకాలు..!
- నీటిపారుదల శాఖ నిర్లక్ష్యంతో.. భవిష్యత్తు వరద విపత్తులకు మార్గాలు..!
- చెరువు నీటిని "తూముల"ద్వారా కింది చెరువుకు లేదా వ్యవసాయానికి పంపడం..
- చెరువులో ఎక్కువైన "అలుగు నీటిని" సర్‌ప్లస్ నాలాలతో బయటకు పంపించడం..
- దాదాపుగా ఈ రెండింటి ఉద్దేశం ఒకటేనని చెప్పటానికి కారణాలు లేకపోలేదు..!
- అయితే ఈ రెండు నీటి ప్రవాహాల మార్గాలు ఆక్రమణకు గురవుతున్నాయి..
- సహజసిద్ధమైన "సర్‌ప్లస్ నాలాల"పై అక్రమ నిర్మాణాలు సాక్ష్యంగా ఉన్నాయి..
- గొలుసుకట్టు కాలువలు మూసేసి భూ గర్భంలో పైప్‌లైన్ మార్గాలు సబబేనా..
- ఓవైపు రాజకీయ నాయకుల సిఫార్సుల ఒత్తిళ్లు..! మరోవైపు అధికారుల చేతివాటం..!
- వాల్టా చట్టానికి తూట్లు..! కుంచించుకు పోతున్న చెరువులు,కుంటలు, నాలాలు..!



సూరారం లింగం చెరువు నుండి, పెద్దచెరువులోకి గొలుసుకట్టు కాలువ.. 16-03-2019 నాటి ఫైల్‌ఫోటో..



సూరారం లింగం చెరువు..

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం..! తాజాగా 20 మున్సిపాలిటీలు, 7 కార్పోరేషన్‌లు జీహెచ్‌ఎంసిలో విలీనం ప్రక్రియతో, ప్రస్తుతం 300 డివిజన్‌లుగా విస్తరించారు సంతోషం.. ఈ ప్రక్రియతో జీహెచ్‌ఎంసి పరిధిలో మరికొన్ని చెరువులు కుంటల సంఖ్య పెరుగుతోంది.. మరోవైపు పెరుగుతున్న జనాభాతో పాటు, రియల్ ఎస్టేట్ భూములకు రెక్కలు వచ్చాయి.. దీనికితోడు ప్రభుత్వ భూముల కబ్జాలకు కూడా హద్దూ అదుపు లేకుండా పోతోంది తెలిసిందే.. రాబోయే కాలంలో ఏ ప్రభుత్వాల హయాంలో ఎన్ని చెరువులు కనుమరుగు అవుతాయో కూడా చెప్పలేం..!ఓవైపు ఇప్పటికే చెరువులు, కుంటలు, కుంచించుకు పోవడం..! నిబంధనలు ఉల్లంఘించి గొలుసుకట్టు కాలువలకు అడ్డంకులతో, ఒక చెరువు నీరు మరో చెరువులోకి వెళ్ళే అనుసంధాన మార్గాలు ఎక్కడికక్కడ ఆక్రమణకు గురవుతున్నాయి.. రెండు గంటలపాటు వర్షం కురిస్తే, హైదరాబాద్ మహానగరం వణికి పోతుంది.. అందరికి తెలిసిన ఈ విషయం నగర ప్రజలను కొంత ఆందోళనకు గురిచేస్తుంది.. శివారు గ్రామాలు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్‌లుగా ఆవిర్భావించి..! ప్రస్తుతం జీహెచ్‌ఎంసిలో విలీనమై మహా నగరాభివృద్ధి దిశగా పయనిస్తుంది అనుకునేలోపే..! వరద విపత్తులు ఆలోచన, భయాందోళన కలిగిస్తుంది.. నీటిపారుదల- రెవెన్యూ శాఖల వైఫల్యంతో కబ్జాలకు గురవుతున్నాయి.. చెరువులు, సర్‌ప్లస్ నాలాలు, కట్టుకాలువల, ఆక్రమణలతో, నిబంధనలు ఉల్లంఘించి భూగర్భంలో పైప్‌లైన్ ప్రక్రియ భవిష్యత్తును మరింత ప్రమాదకరగా మారుస్తుంది.. ఈ మొత్తం వ్యవహారానికి కారణం ఏదైనా..! సంబంధిత అధికారుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంది.. ప్రస్తుతం బహుదూర్‌పల్లి, సూరారం, గాజులరామారం గ్రామాల పరిధిలోని చెరువులు, గొలుసుకట్టు కాలువల కబ్జాలలో అధికారుల నిర్లక్ష్యంపై "పెన్ పవర్" ప్రత్యేక కథనం..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 18:

-4లో

By PEN POWER



# జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ తప్ప మరొకరైతే గెలిచేవాళ్లు కాదు

- అభ్యర్థిని ఎంపిక చేసిన సమయంలో రేవంత్ రెడ్డి పలువురి అభిప్రాయం తీసుకున్నారని వెల్లడి
- తనను అడిగితే, నవీన్ యాదవ్ అయితేనే గెలుస్తాడని చెప్పానన్న ప్రకాశ్ గౌడ్
- శ్రీశైలం యాదవ్ సినిమా వాళ్లతో ఎంతో స్నేహంగా ఉండేవారన్న ఎమ్మెల్యే

**హైదరాబాద్ పెన్ పవర్:**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ అభ్యర్థిగా ఉండటం వల్లే గెలిచారని, ఆయన కాకుండా వేరే ఎవరైనా పోటీ చేసి ఉంటే ఓడిపోయేవారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒక కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, నవీన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం అభ్యర్థిని ఎంపిక చేసే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలువురి అభిప్రాయాలు తీసుకున్నారని చెప్పారు. తనను కూడా రేవంత్ రెడ్డి అడిగితే, "జూబ్లీహిల్స్‌లో ఎవరూ గెలవరు.... నవీన్ యాదవ్ అయితేనే గెలుస్తాడు" అని తాను చెప్పానని అన్నారు. ముఖ్యమంత్రి మరికొందరి అభిప్రాయాలు తీసుకుంటే అందరూ అదే చెప్పారని అన్నారు. వాస్తవం చెప్పాలంటే జూబ్లీహిల్స్ ఉప

ఎన్నికల బరిలో నవీన్ యాదవ్ ఉండటం వల్లే గెలిచాడని అన్నారు.జూబ్లీహిల్స్ ప్రజలు కూడా సహకరించారని ప్రకాశ్ గౌడ్ అన్నారు. శ్రీశైలం యాదవ్ కూడా సినిమా వాళ్లతో ఎంతో స్నేహంగా ఉంటారని, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునేవారని అన్నారు. వారంతా నవీన్ యాదవ్‌కు అండగా నిలబడ్డారని ప్రకాశ్ గౌడ్ తెలిపారు.

# 2 గంటలకు బాంబు పేలుతుంది నాంపల్లి సీబీఐ కోర్టుకు బాంబు బెదిరింపు

- గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు మెసేజ్
- జడ్జిలు, కోర్టు సిబ్బంది, న్యాయవాదులను బయటకు పంపించి తనిఖీలు చేపట్టిన పోలీసులు
- బెదిరింపుకు పాల్పడిన వ్యక్తులను గుర్తించేందుకు సైబర్ పోలీసుల యత్నం

హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్ నగరంలోని నాంపల్లి సీబీఐ కోర్టుకు బాంబు బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. మధ్యాహ్నం రెండు గంటలకు కోర్టు ప్రాంగణంలో బాంబు పేలుతుందని ఆ సందేశంలో పేర్కొన్నారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది, న్యాయవాదులను కోర్టు నుంచి బయటకు పంపించి, బాంబు నిర్వీర్య దళాలతో తనిఖీలు చేపట్టారు.

-4 లో




# కడియం శ్రీహరి చరిత్రహీనుడు.. రాజీనామా చేయాలి

- తాను బీఆర్ఎస్ సభ్యత్వాన్ని రద్దు చేసుకోలేదన్న కడియం
- బీఆర్ఎస్‌లోనే ఉన్నానని చెప్పుకోవడం సిగ్గుచేటన్న రాజయ్య
- ప్రతి వీధిలో శ్రీహరి దిష్టిబొమ్మలు వేలాడదీస్తామని హెచ్చరిక


**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్టీ ఫిరాయింపు ఆరోపణలపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన నోటీసులకు కడియం చరిత్రహీనుడిలా వివరణ ఇచ్చారని మండిపడ్డారు. ఈరోజు వరంగల్‌లో మీడియాతో మాట్లాడిన రాజయ్య... కడియం శ్రీహరి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు."అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్తున్నానని చెప్పి, ఇప్పుడు బీఆర్ఎస్‌లోనే ఉన్నానని చెప్పడం సిగ్గుచేటు. ఏమాత్రం నైతిక విలువలున్నా కడియం శ్రీహరి వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి. బీఆర్ఎస్ పార్టీకి చేసిన ద్రోహానికి ముందుగా క్షమాపణ చెప్పాలి" అని రాజయ్య డిమాండ్ చేశారు. రాజీనామా చేయని పక్షంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ప్రతి వీధిలో ఆయన దిష్టిబొమ్మలు వేలాడదీస్తామని హెచ్చరించారు. ఈ విషయంలో స్పీకర్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు.



మరోవైపు, స్పీకర్ నోటీసులపై కడియం శ్రీహరి బుధవారం లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే. తాను కాంగ్రెస్‌లో చేరలేదని, బీఆర్ఎస్ సభ్యత్వాన్ని కూడా రద్దు చేసుకోలేదని తన వివరణలో స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోలేదని,

-4 లో


# చెరువుల అనుసంధానానికి కీలకం..!



సూరారం విలేజ్ వెళ్ళే దారిలో ఆరు పైప్‌లైన్‌లతో పెద్దచెరువుకు నాలాపై బ్రిడ్జ్.. ఫైల్‌ఫోటో 2019..



బ్రిడ్జ్ కింది నుంచి పెద్దచెరువులో కలిసిన గొలుసుకట్టు కాలువ.. ఫైల్‌ఫోటో..



బహుదూర్‌పల్లి బాబాఖాన్ లేక్‌ఐడి నెం.2856 చెరువు నాలా ద్వారా లింగం చెరువులోకి నీరు.. ఫైల్‌ఫోటో..

## లింగం చెరువు లేక్‌ఐడి నెం.2819కు “తూము” లేదట..!

చెరువులు, గొలుసుకట్టు కాలువలు, అలుగు నీటి సర్‌ప్లస్ నాలాలు, సహజంగా తెరిచి ఉండాల్సినప్పటికీ, వాటిని ఆక్రమించి నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు.. ఈ వ్యవహారంలో అధికారులు%-%ఆక్రమణదారుల మధ్య ఒప్పందం కుదుర్చుకుని కుమ్మక్కు అవుతున్నట్టు స్థానికుల ఆరోపణ స్పష్టతను ఇస్తుంది.. సూరారం లింగం చెరువు లేక్‌ఐడి నెం.2819 చెరువుకు రెండు ‘అలుగులు’ ఉన్నట్టు స్థానికులు చెబుతున్నప్పటికీ, ఒక అలుగు మాత్రమే(బతుకమ్మ ఘాట్ వద్ద) ఉంది.. ఏదో రకంగా సర్‌ప్లస్ నీరు బయటుకు తీయొచ్చు సరే..! మరోవైపు చెరువుకు రెండు తూములు ఉండేవని సూరారం గ్రామస్తులే చెబుతున్నమాట.. కానీ ఒక్క తూముకూడా లేకపోవడం ఒకవంతైతే..! ఈ చెరువుకు అసలు తూములే లేవని, “ఇరిగేషన్ నార్త్ ట్యాంక్ డివిజన్ సికింద్రాబాద్” అధికారులు సహచట్టానికి సమాధానం ఇవ్వడం గమనార్హం.. తూము ముందట స్థలంలో, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎలాంటి పర్మిషన్ కూడా తీసుకోకుండా, భారీ నిర్మాణం చేపట్టారు.. నేటికి సజీవ సాక్ష్యంగా ఉంది.. స్థానికులు ఆతూము వద్ద చేపలు పట్టేవాళ్ళమని చెబుతుంటే..! మల్లారెడ్డికి సహకరించే ధోరణితో ఇరిగేషన్ అధికారులు “లింగం చెరువుకు” అసలు తూము లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది..

**వాల్టా చట్టాలను ఉల్లంఘించి, చెరువులు, కుంటలు, గొలుసుకట్టు కాలువలు, అలుగు నీరు ప్రవాహపు సర్‌ప్లస్ నాలాల సహజ సిద్ధమైన నాలా ప్రవాహాలను, నిబంధనలకు వ్యతిరేకంగా అడ్డుకోవడమే.. చెరువులకు అనుసంధానమైన ఓపెన్ నాలాలను భూగర్భంలో పైప్‌లైన్లుగా మార్చడం పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని, వాల్టా చట్టం ఉల్లంఘనగా స్థానికులు ఆరోపిస్తున్నారు.. లింగం చెరువుకు తూములేదని చెప్పిన “నార్త్ ట్యాంక్ డివిజన్” ఇరిగేషన్ అధికారులు, భూగర్భంలో పైప్‌లైన్ ద్వారా ఈ కట్టుకాలువలు, నాలా నీటి ప్రవాహంపై ఏ సమాధానం చెబుతారో చూడాలి..సూరారం లింగం చెరువు నుండి పెద్దచెరువుకు వెళ్ళే గొలుసుకట్టు కాలువ విస్తీర్ణం 9 మీటర్లు (30 ఫీట్లు) ఉండగా..! ఇరువైపులా 2 మీటర్ల బఫర్ జోన్ ఉందని ఇరిగేషన్ నార్త్ ట్యాంక్ డివిజన్, అధికారులు చెబుతున్నారు.**

- 3 పేజి తరువాయి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని “దుండిగల్ గండిమైసమ్మ-కుత్బుల్లాపూర్” మండలాల నడుమ చెరువులు, కుంటలు, గొలుసుకట్టు కాలువల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది.. మేడ్చల్ జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు..! “నార్త్ ట్యాంక్ డివిజన్” బుద్ధ భవన్ సికింద్రాబాద్ ఇరిగేషన్ అధికారుల పనితీరు, ప్రజలకు ప్రమాదాలు తలపెట్టే విధంగా మారాయి.. భవిష్యత్తు వరద విపత్తులకు దారితీసే విధంగా ఉన్నాయి.. ప్రశ్నిస్తే సమాధానం ఉండదు.. ఫిర్యాదు చేస్తే జవాబుదారీ తనం కనిపించదు.. ఇకపోతే అధికారుల విధుల్లో పారదర్శకత మచ్చుకు కూడా ఉండదు.. ఈ రెండు ఇరిగేషన్ విభాగాలు, పలుకుబడి ఉన్నోళ్ళ సిఫార్సులు, ముడుపులకే ప్రాధాన్యత ఇస్తున్నారు.. నిబంధనలు ఉల్లంఘించి, వాల్టా చట్టాలను కాలరాస్తున్నారు.. సుమారు 9-10 చెరువులు, కుంటలకు, సర్‌ప్లస్ నీటి ప్రవాహాలు, గొలుసుకట్టు కాలువల అనుసంధాన ప్రక్రియకు అడ్డంకులు ఏర్పడుతున్నాయి.. ఈ రెండు సహజసిద్ధమైన నీటి ప్రవాహాలను భూ గర్భంలో పైప్‌లైన్ ద్వారా పంపించడం..! పూర్వం నుండి ఉన్న నాలాలు, వారి నిర్మాణాలకు అనుకూలంగా, దారి మళ్ళించి, కుంచించుకు పోవడం.. పట్టాభూముల నెపంతో నాలా బఫర్ జోన్‌ల ఆక్రమణ, వ్యవహారం అంతా అధికారుల కనుసన్నల్లోనే అంటూ సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..



బాబాఖాన్ చెరువు నాలాపై ప్రైమార్క్ హైరైజ్ టవర్ “ఎ-బ్లాక్”తో కబ్జా..

## రెండు మండలాల్లో- 10 చెరువులు ప్రశ్నార్థకం..!

నియోజకవర్గం వ్యాప్తంగా చెరువుల పరిస్థితి మొత్తం ఇదే సమస్య అయినప్పటికీ.. ప్రస్తుతం గుర్తింపు పొందిన 10 చెరువులపై “పెన్ పవర్” స్పెషల్ స్టోరీ..! దుండిగల్ గండిమైసమ్మ మండలం బహదూర్‌పల్లి గ్రామ పరిధిలో మూడు చెరువులు..! కుత్బుల్లాపూర్ మండల పరిధిలో సూరారం, గాజులరామారం, గ్రామాల పరిధిలోని 6 చెరువులకు అనుసంధానంగా ఉన్న గొలుసుకట్టు కాలువలు, సర్‌ప్లస్ నీరు ప్రవాహాలకు ఏర్పడిన ఆటంకాలతో..! చెరువుల “ఇన్‌ఫ్లో-అవుట్‌ఫ్లో”కు మార్గాలు దాదాపుగా మూసుకు పోయి, మురికి కూపంగా మారాయి.. దుర్గంధంతో ముక్కపుటాలు పగిలేలా వస్తున్న దుర్వాసనలకు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

## బహుదూర్‌పల్లి “టు” సూరారం లింగం చెరువుకు..

బహుదూర్‌పల్లి విలేజ్, సందయ్య కుంట లేక్‌ఐడి నెం.2854 అలుగు నీరు, బాబాఖాన్ లేక్‌ఐడి నెం.2856 చెరువులో కలుస్తుంది.. అక్కడి నుండి, సూరారం లింగం చెరువు లేక్‌ఐడి నెం.2819లోకి ఈ రెండు చెరువుల సర్‌ప్లస్ నాలా, కట్టుకాలువల నీరు నేరుగా చేరాలి.. మరో వైపు నుండి బహుదూర్‌పల్లి ఫీర్జాది కుంట లేక్‌ఐడి నెం.2855 కట్టుకాలువ నీరు, నేరెళ్ళ కుంట లేక్‌ఐడి నెం.2800/ఇ/05 చెరువులో కలిసి అక్కడి నుండి అలుగు (సర్‌ప్లస్) నీరు, సూరారం లింగం చెరువులో కలుస్తుంది.. నిజానికి మధ్యలో “శంకరమ్మకుంట”మీదుగా రావాలి.. సంబంధిత కుంటను (భౌతికంగా కనుమరుగైంది) అందుకే ప్రస్తావించలేదు.. ఎక్కడికక్కడ ఈ సర్‌ప్లస్ నీటి మార్గాలు, (ఇన్‌ఫ్లో-అవుట్‌ఫ్లో” కట్టుకాలువలు మూసివేతకు గురయ్యాయి.. బాబాఖాన్ చెరువు కట్టుకాలువపై ప్రైమార్క్-1 హైరైజ్ టవర్ “ఎ-బ్లాక్” నిర్మాణం వివాదం నేటికీ కొనసాగుతున్న విషయం తెలిసిందే..!



బాబాఖాన్ లేక్‌ఐడి నెం.2856 చెరువు నుండి వచ్చే కట్టుకాలువను నర్సాపూర్ హైవే సర్వీస్ రోడ్డులోకి డైవర్షన్ పనులు.. ఫైల్‌ఫోటో..

## ఆక్రమణకు గురైన గొలుసుకట్టు కాలువ..

సూరారం గ్రామ పరిధిలోని, లింగం చెరువు, పంతులు చెరువు, పెద్ద బంధం కుంట, చిన్న బంధం కుంట, ఈ నాలుగు చెరువుల “ సర్‌ప్లస్ నాలా నీరుతో పాటు..! కట్టుకాలువల నీరుతో, కట్ట మైసమ్మ తల్లి ఆలయం వెనుక భాగంలో గొలుసుకట్టు కాలువగా మారి ప్రవహించే నీటిని, మాజీ మంత్రి మల్లారెడ్డి ఆసుపత్రి, మెడికల్ కళాశాల భవనాల మీదుగా భూగర్భంలో పైప్‌లైన్ ద్వారా పెద్దచెరువుకు మళ్ళించారు.. గతంలోనే 4 చెరువుల గొలుసుకట్టు కాలువ నీటి ప్రవాహం తట్టుకునే విధంగా..! సూరారం విలేజ్‌కి వెళ్ళేదారిలో, ఆరు భారీ సిమెంట్ పైప్‌లతో నాలపై బ్రిడ్జి నిర్మించారు..! కాలక్రమేణ, ఆరు పైపులు అలాగే ఉన్నప్పటికీ.. నీటి ప్రవాహం ఒక పైప్‌కే పరిమితమైంది.. 2019లో బ్రిడ్జ్ సమీపంలో, నీరు విశాలంగా ప్రవహించిన చోట ఇప్పుడు కుంచించుకు పోయింది..

## లింగం చెరువు-పెద్దచెరువు-పరికి చెరువు

సూరారం గ్రామ సమీపంలో పెద్దచెరువు లేక్‌ఐడి నెం.172 ఉన్నప్పటికీ, అది గాజులరామారం గ్రామ పరిధిలోకి వస్తుంది..! ఈ పెద్దచెరువులోకి పై చెరువుల నుంచి వచ్చే గొలుసుకట్టు కాలువల, సర్‌ప్లస్ నాలాల నీటికి అడ్డంకులు దండిగానే ఉన్నాయి.. బహుదూర్‌పల్లి సందయ్య కుంట, బాబాఖాన్ చెరువు, ఫీర్జాదికుంట, నేరెళ్ళ కుంటల కట్టుకాలువల నీరు లింగం చెరువులోకి చేరాలి.. ఇక్కడి నుండి సర్‌ప్లస్ నాలా నీటి మార్గంతో పాటు.. సూరారం గ్రామ పరిధిలోని “పంతులు చెరువు లేక్‌ఐడి నెం.2873” చెరువు నుంచి “పెద్ద బంధం లేక్‌ఐడి నెం. 2845” చెరువులోకి వచ్చిన నీరు, ఇక్కడి నుండి “చిన్న బంధం లేక్‌ఐడి నెం.2844 చెరువులో సర్‌ప్లస్ నీరు ప్రవహిస్తూ..! లింగం చెరువు నుండి పెద్దచెరువుకు వెళ్ళే కట్టుకాలువలో కలిసి..! గొలుసుకట్టు కాలువగా గాజులరామారం లేక్‌ఐడి నెం.172లో కలుస్తుంది.. పెద్దచెరువు నుండి “వోక్షిత ఎంక్లేవ్”లో మీదుగా భూగర్భంలో ప్రవహించి..! మహాదేవపురం పరికి చెరువు లేక్‌ఐడి నెం.4801 లోకి ఈ సర్‌ప్లస్ నాలా, కట్టుకాలువ నీరు చేరుతుంది..

### 2 గంటలకు బాంబు పేలుతుంది:

# నాంపల్లి సీబీఐ కోర్టుకు బాంబు బెదిరింపు

- 3 పేజి తరువాయి

కోర్టు లోపల, పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చిన ఈ బెదిరింపు సందేశంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కోర్టు ప్రాంగణంలో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. బెదిరింపులకు పాల్పడిన వారిని గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

## కడియం శ్రీహరి చరిత్రహీనుడు.. రాజీనామా చేయాలి

-3 పేజి తరువాయి

కేవలం తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కడియం వివరణపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# నేషనల్ హెరాల్డ్ కేసుపై కాంగ్రెస్ నిరసన

**ఉద్రిక్తతల నడుమ ర్యాలీ, బైఠాయింపు**

**పలువురు నాయకుల అరెస్ట్**

**కరీంనగర్: పెన్ పవర్:**నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో బీజేపీ ప్రభుత్వం రాజకీయ కక్షతో ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ ద్వారా తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు పాల్పడిందని ఆరోపిస్తూ కరీంనగర్ నగరంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ నిరసనకు దిగారు. ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం నిరసన ర్యాలీ, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని కోర్టు చౌరస్తా వద్ద ఉన్న డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా బయలుదేరి చైతన్యపురి కాలనీలోని బీజేపీ ఎంపీ క్యాంపు కార్యాలయం వరకు శాంతియుతంగా వెళ్లి నిరసన తెలపాలని ప్రయత్నించగా, పోలీసులు ముందుగానే అడ్డగించి ర్యాలీని నిలిపివేశారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి పీటీసీకి తరలించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ.. దేశంలో ప్రతిపక్షాలపై నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుశ పాలన సాగిస్తోందని మండిపడ్డారు. ఈడీ, ఎన్నికల కమిషన్ వంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేయాలని ప్రయత్నిస్తున్నా, ఇకనైనా ఈ ఆటలు సాగవని హెచ్చరించారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక భారత స్వాతంత్ర్య ఉద్యమానికి చెందిన చారిత్రక వారసత్వమని, మోతిలాల్ నెహ్రూ, జవహర్లాల్ నెహ్రూ లాంటి మహానేతలు ప్రజల్లో స్వాతంత్ర్య చైతన్యం తీసుకువచ్చేందుకు ఈ పత్రికను ప్రారంభించారని గుర్తు చేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు రూపాయి రూపాయి కూడబెట్టుకుని పత్రికను కాపాడారని తెలిపారు. అలాంటి పత్రికపై మనీ లాండరింగ్ ఆరోపణలు చేసి సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను గంటల తరబడి విచారణ చేయడం దుర్మార్గమని అన్నారు. చివరకు కోర్టు ఈడీ కేసులను తప్పుబట్టడంతో బీజేపీ నేతలు నోరు మెదపలేకపోతున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా బీజేపీ కార్యాలయాల ముట్టడి కార్యక్రమంలో భాగంగానే కరీంనగర్‌లో నిరసన చేపట్టామని, శాంతియుతంగా వెళ్తుంటే అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని అన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నేషనల్ హెరాల్డ్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకపోయినా కక్షతో ఈడీ ద్వారా వేధింపులకు గురి చేశారని ఆరోపించారు. కోర్టు తీర్పుతో ఇందులో ఎలాంటి అక్రమాలు లేవని తేలిన నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్య ఉద్యమానికి అద్దం పట్టిన పత్రికను రాజకీయ కక్ష సాధింపుకు ఉపయోగించుకోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.

ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు శాంతియుత నిరసనకు వెళ్లిన తమను అక్రమంగా అరెస్టు చేయడం దురదృష్టకరమన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిరాజు హుస్సేన్, బానోతు శ్రావణ్ నాయక్, అరుణ్ కుమార్, మల్లికార్జున రాజేందర్, ఆకారపు భాస్కర్ రెడ్డి, కర్ర రాజశేఖర్, కల్వల రామచందర్, లింగంపల్లి బాబు, బోనాల శ్రీనివాస్, అబ్దుల్ రహమాన్, మూల రవీందర్ రెడ్డి, చర్ల పద్మ, అహమ్మద్ అలీ, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఇమ్రాన్, వీర దేవేందర్, కామ్రెడ్డి రాంరెడ్డి, సలీముద్దీన్, ఎస్.ఏ. మోసిన్, పడిశెట్టి భూమయ్య, కాశెట్టి శ్రీనివాస్, కోటగిరి భూమా గౌడ్, పొన్నం మధు, మునిగంటి అనిల్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, కోడూరి రవీందర్ గౌడ్, గంట కళ్యాణి, హసీనా, మీసా రమాదేవి, స్వప్న శ్రీ, బషీరుద్దీన్, కుర్ర పోచయ్య, రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సరిల్ల రతన్ రాజు, సాయిని తిరుపతి, జీడి రమేష్, తోట అంజయ్య, మంద మహేష్, శిల్పా, సుదర్శన్, కొండ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ జెండాను గుండెలకు హత్తుకున్న ప్రజలు.



**వనపర్తి. పెన్ పవర్:** సకాలములో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేకపోవడం ప్రభుత్వ అసమర్థత అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు ఆలస్యం చేయడం వల్ల గ్రామ పంచాయతీలు నిర్వీర్యం అయినాయని ప్రభుత్వ పనితీరు బాగుంటే ప్రజలు బ్రహ్మరథం పడతారని కానీ ప్రజలు ప్రభుత్వం పట్ల తీవ్ర అసహనం,అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఓటు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని నిరంజన్ రెడ్డి విమర్శించారు.
పార్టీపరంగా జరిగిన ఎన్నికలు కాకున్నా గులాబీ జెండా,కె.సి.ఆర్ బొమ్మ,స్థానిక నాయకులు కనిపిస్తే చాలు ప్రజలు గుండెలకు హత్తుకున్నారని దీన్ని బట్టి ప్రభుత్వంపై ప్రజలలో ఉన్న అసంతృప్తి ప్రస్ఫుటం అయిందని స్పష్టం చేశారు. బి.ఆర్.ఎస్ అభ్యర్థులకు ప్రజలు ఇచ్చిన మద్దతు చూస్తుంటే ఈ ప్రభుత్వం పతనం అంచులో ఉందని అర్థమౌతుందని అందుకే బి.ఆర్.ఎస్ విజయ దుందుభి మోగించింది అని అన్నారు. అధికార పార్టీ ఎన్ని అరాచకాలకు, దౌర్జన్యాలకు,ప్రలోభాలకు, మాయమాటలకు పాల్పడిన ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని బి.ఆర్.ఎస్ ఎక్కడుంది పార్టీని బొంద పెట్టినం అన్నవాళ్ళకు ఈ విజయం చెంపపెట్టులాంటుందని ఘాటుగా విమర్శించారు. ఈ విజయం రేవంత్ అహంకారానికి గుణపాఠం అని ఇంతటి విజయాన్ని ఇచ్చిన ప్రజలకు కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు,ధన్యవాదాలు అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.

## ఎలక్ట్రిగో నుంచి ఈబస్ లీజింగ్ సేవలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎలక్ట్రిగో సంస్థ ప్రైవేట్ బస్సు ఆపరేటర్ల కోసం ఎలక్ట్రిక్ బస్సు లీజింగ్ సేవలను ప్రారంభించింది. ఇందులో భాగంగా గ్రీన్ ఎనర్జీ మొబిలిటీ సొల్యూషన్స్ సంస్థతో 50 ఈ%-%బస్సుల పంపిణీ కోసం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా మొదటి విడతగా పది ఎలక్ట్రిక్ బస్సులను హైదరాబాద్ లో అందజేసింది. గ్రీన్ ఎనర్జీ మొబిలిటీ సొల్యూషన్స్ సంస్థ ఈ%-%బస్సులు, ట్రక్కుల కోసం జియల్ మొబిలిటీ అనే ప్లాట్ ఫామ్ ను కూడా ప్రారంభించింది. బస్సుల చార్జింగ్ మౌలిక సదుపాయాలు, నిర్వహణ బాధ్యతలను కూడా చూసుకుంటుంది. 2027 నాటికి 200 ఈ-బస్సులు 150 ఈ-ట్రక్కులను ప్రవేశపెట్టాలన్నది ఈ సంస్థల లక్ష్యం.

## భూసేకరణ ఇబ్బందులతో నిలిచిన ప్రాజెక్టులు

**హైదరాబాద్ పెన్ పవర్:** డిసెంబర్ 17 ప్రాజెక్టులను ప్రతిపాదించాలి%ొ% భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేయాలి%ొ% ఆ తర్వాత టెండర్లు ఖరారు చేయాలి%ొ% కానీ కాంగ్రెస్ పాలనలో ప్రాజెక్టులకు భూములు లేకుండానే, టెండర్లు ఖరారు చేయడం ఆనవాయితీగా మారింది. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో చేస్తున్న హడావుడి మాత్రం అంచనాలకు మించిపోతున్నది. ఇప్పటివరకు ప్రతిపాదించిన ప్రాజెక్టులు కాగితాలు దాటకముందే, అనుమతులు, డిజైన్లు ఖరారు చేసి, టెండర్లు ఆహ్వానించి కాంట్రాక్టర్లకు పనులన్నీ కట్టబెట్టడం వరకు చకచకా సాగిపోతున్నాయి. ఆ తర్వాత భూసేకరణలో బాధితులు చెప్పే అభ్యంతరాలతో ప్రాజెక్టులు ప్రతిపాదనలకే పరిమితమవుతున్నాయి.

**కోర్టులను ఆశ్రయించి, వందలాది కేసులు..**

హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న ఈ రెండు కీలక ప్రాజెక్టుల విషయంలో వందలాది మంది కోర్టులను ఆశ్రయించి, ప్రాజెక్టులకు భూములు ఇచ్చే అంశంలో వెనుకడుగు వేస్తున్నారు. ప్రభుత్వ ఒత్తిడితో మాత్రం హెచ్ఎండీఏ టెండర్లను ఆహ్వానించడం, వాటిని ఖరారు చేసి కంపెనీలకు కట్టబెట్టడం సర్వసాధారణంగా మారింది. ప్రాజెక్టులకు అవసరమైన భూములు లేకుండానే ప్రాజెక్టులకు టెండర్లను పిలిచి జనాలను మభ్యపెడుతుందే తప్ప.. ప్రతిపాదనల్లో ఎలాంటి పురోగతి ఉండటం లేదని రావిర్యాల గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్-1 విషయంలోనే తేటతెల్లమైంది. ఈ ప్రాజెక్టు కోసం వందలాది ఎకరాల పంట పొలాలను లక్ష్యంగా చేసుకుని భూసేకరణ ప్రక్రియ మొదలు పెట్టింది.అదే సమయంలోనే టెండర్లు ఖరారు చేసి ఓ వివాదాస్పద కంపెనీకి పనులు కూడా అప్పగించింది. కానీ ఇప్పటికీ ఈ ప్రాజెక్టుపై హైకోర్టులో వాదనలను బాధితులు వినిపిస్తూనే ఉన్నారు. ఇక ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు అంశంలో ఏకంగా 1000 మంది ప్రాజెక్టుకు వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించి, వారి ఆస్తులకు రక్షణ పొందుతున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం మరోసారి టెండర్లు ఖరారు చేసి, ఓ కంపెనీకి కట్టబెట్టే పనిలో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలో ఫైనాన్షియల్, టెక్నికల్ బిడ్డింగ్‌లను కొలిక్కి తీసుకు రానున్నారు. ఇలా ప్రాజెక్టుల విషయంలో టెండర్లతో బాధితులను ఆందోళనకు గురి చేస్తోంది. కోకాపేట నుంచి పరిగి వరకు నిర్మించే గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలోనూ హెచ్ఎండీఏకు రైతుల నుంచి తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్లతో ఒరిగేదేమీ లేదని చెబుతున్నా%ొ% అభ్యంతరాలను స్వీకరిస్తున్నామని చెప్పి%ొ% టెండర్లు ఆహ్వానించే పనిలో అధికారులు ఉన్నారు.

**భూములు ఇచ్చేది లేదని చెబుతున్నా..**


కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే శామీర్‌పేట-జేబీఎస్, ఎగ్జిట్ నంబర్..13 నుంచి ఫ్యూచర్ సిటీ వరకు, కోకాపేట నుంచి పరిగి మండలం చిట్యాల వరకు గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్లను వేల కోట్ల రూపాయల అంచనాతో నిర్మించేందుకు ప్రతిపాదించింది. అవసరమైన భూముల సేకరణ జరగకుండానే, హెచ్ఎండీఏ మాత్రం టెండర్లు ఖరారు చేసే పనిలో ఉంది. ప్రధాన ప్రాజెక్టుల విషయంలో వందలాది మంది జనాలు కోర్టులను ఆశ్రయిస్తున్నారు. ప్రాజెక్టులోని లోపాలు, విధానపరమైన ఇబ్బందులు, వ్యక్తిగత నష్టపరిహారం విషయంలో భూములు ఇచ్చేది లేదని చెబుతున్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు పెంపు పైన జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష




**సిద్దిపేట: పెన్ పవర్:** జిల్లాలోని ఉద్యాన వన శాఖ, ఆయిల్ ఫ్రైడ్, మైక్రో ఇరిగేషన్ కంపెనీ అధికారులతో ఆయిల్ ఫామ్ సాగు పెంపు పైన జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష నిర్వహించారుజిల్లాలో ఇప్పటివరకు 13576 ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ జరిగినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో ఈ సంవత్సరం 6500 ఎకరాల లక్ష్యానికి గాను 2998 ఎకరాల శాంక్షన్ 1536 ఎకరాలు మాత్రమే ప్లాంటేషన్ పూర్తి చేశారని ఆశించిన స్థాయిలో ఆయిల్ ఫామ్ సాగు లేదని అసహనం వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ పూర్తి అయినందున రైతులు రబీ సీజన్ కి సన్నద్ధం అయ్యేలోపు జిల్లాలోని ప్రతి ఒక్క రైతుని కలిసి ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి ప్రతి ఒక్క అధికారి పని చెయ్యాలని ఆదేశించారు.ఈ వారం మొత్తం స్పెషల్ డ్రైవ్ గా తీసుకుని ఒక ప్రణాళిక ప్రకారం ప్రతి గ్రామంలో రైతులతో సమావేశాలు నిర్వహించి మీకు ఇచ్చిన టార్గెట్ తప్పనిసరిగా చేరుకోవాలని ప్రతి రోజు పని తీరును పర్యవేక్షణ చెయ్యాలని డిఎచ్ఓ సువర్ణ నీ ఆదేశించారు. గ్రామాల్లో సమావేశాలలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగు చేస్తూ ఆదాయం పొందుతున్న రైతులతో వారికి ప్రోత్సాహం సక్సెస్ స్టోరీలు మరియు ఆయా జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాలను చూసేందుకు చర్యలు తీసుకోవాలి. అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇచ్చిన రైతులు త్వరగా ఫిట్టింగ్ ప్లాంటింగ్ చెయ్యాలని తెలిపారు. అలాగే డ్రిప్ డిడి సైతం కట్టించి డ్రిప్ పెట్టించాలని తెలిపారు.ఆయిల్ ఫామ్ సాగు లాభదాయకం అని రెండు సంవత్సరాల వరకు అంతర పంటలు వేసుకోవచ్చు అని మూడవ సంవత్సరం నుండి ఆయిల్ ఫామ్ గెలలు వస్తాయని నాలుగో సంవత్సరం నుండి పంట వస్తుందని రైతులకు ఒక నమ్మకం కలిగించేలా ప్రతి ఒక్క అధికారి పని చెయ్యాలని ఆదేశించారు.ఆయిల్ ఫామ్ కర్మాగారం మన జిల్లాలోని ఉన్నందున ఎక్కువ మొత్తంలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ చేయించాలని విధుల్లో నిర్లక్ష్య భవిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

# మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేని అదనపు ఫ్లోర్ ల నిర్మాణాలు




**హైదరాబాద్ పెన్ పవర్:**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేని అదనపు ఫ్లోర్ ల నిర్మాణాలు, సెల్లార్ లు, పార్కింగ్ స్థలాల్లో అక్రమ నిర్మాణాల వలన అపార్ట్మెంట్ ల లోని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నారని, కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్య వైఖరి పై లింగం పెల్లి అపార్ట్మెంట్స్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. లింగం పెల్లి రెసిడెన్షియల్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు యన్. విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన వినియోగదారుల చైతన్య సదస్సు లో వినియోగదారుల మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి, కంస్యూమర్స్ కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీం రెడ్డి లు ముఖ్య అతిధులుగా హాజరైనారు. లింగం పెల్లి లోని పలు అపార్ట్మెంట్ లతో పాటు, బి.యస్.హబిటెంట్ అపార్ట్మెంట్ లో అనుమతి లేని ఆరవ ఫ్లోర్ వల్ల వాటర్ ట్యాంక్ కు బీటలు ఏర్పడి కూలిపోయే పరిస్థితి, లిఫ్ట్ సరిగా పనిచేయక పోవడం, అక్రమ నిర్మాణాల వల్ల ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ సంవత్సరాల కొలది పెండింగ్లో ఉంచడం, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేని క్రమంలో త్రాగునీటి చార్జీలు ఎక్కువగా చెల్లించడం జరుగుతున్నదని అపార్ట్మెంట్ వినియోగదారులు నేటి సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. అపార్ట్మెంట్ లో అనుమతి లేని నిర్మాణం పై గత రెండు సంవత్సరాల క్రితం తేది 21-10-2023 నుండి ఇప్పటి వరకు శేర్ లింగంపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా కూడా అక్రమ నిర్మాణాలను తొలగించడం లేదని, వినియోగదారులు సదస్సు లో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వినియోగదారుల నుండి ఫిర్యాదులను సేకరించిన మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ, అపార్ట్మెంట్ ల చట్టం 1987, భవన నిర్మాణ నిబంధనలు 2012 ల ప్రకారం అనుమతులు పొందిన విధంగా నిర్మాణాలు జరగాలని, లేనట్లయితే అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు లు అందిన (15) రోజుల్లో అక్రమ నిర్మాణాలను కార్పొరేషన్ అధికారులు కూల్చి వేయాల్సి ఉంటుందని తెలిపారు. అయితే రెండు సంవత్సరాలుగా వినియోగదారుల సమస్యలను పట్టించుకోని కార్పొరేషన్ అధికారులపై లోకాయుక్త లో ఫిర్యాదు చేస్తున్నట్లు సాంబరాజు చక్రపాణి తెలిపారు. అపార్ట్మెంట్ ల చట్టం ప్రకారం ప్రతీ అపార్ట్మెంట్ లో "అపార్ట్మెంట్ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్" తప్పనిసరి గా ఏర్పడాలని సి.సి.ఐ.రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీం రెడ్డి తెలిపారు. అపార్ట్మెంట్ అసోసియేషన్ ఏర్పాటు జరిగితేనే బిల్డర్ నుండి హక్కుల బదలాయింపు ఆస్కారం ఏర్పడుతుందని అన్నారు. లింగం పెల్లి లో అపార్ట్మెంట్
అక్రమ నిర్మాణాలు విపరీతంగా పెరిగిపోవడం పై న్యాయపరమైన చర్యలకు వినియోగదారుల రక్షణ చట్టాల ప్రకారం చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం అపార్ట్మెంట్ చట్టాలకు సంబంధించిన అవగాహన పోస్టర్ ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో వివిధ ఫ్లాట్ ఓనర్స్ కార్యవర్గ సభ్యులు యస్. రాము, బి. నవీన్ కూమర్, యం.ఉదయ్ కుమార్, డి.క్రిష్ణ మోహన్, యన్. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. వినియోగదారుల మండలి రాష్ట్ర కమిటీ సభ్యులు న్యాయ వాది సాజీదా ఖాన్, ఫరా సుల్తానాలు సదస్సులో పాల్గొన్నారు.

# ఉబిలో కూరుకుపోయిన తెలంగాణ విద్యుత్ సంస్థలు



**హైదరాబాద్ పెన్ పవర్:** విద్యుత్.. చాలా కీలకమైన రంగంగా ఉంది. మనిషి మనుగడకు, వ్యవస్థల మనుగడకు విద్యుత్ చాలా కీలకమైనది. విద్యుత్ ఓ ప్రాథమిక అవసరంగా మారిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.దీనికి తగ్గట్లుగానే.. డిమాండ్ కూడా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోంది. పవర్ జనరేషన్, పవర్ డిస్ట్రిబ్యూషన్ సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. 11 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం.. విద్యుదుత్పత్తి, విద్యుత్ సరఫరాపై సమర్థవంతంగా పనిచేస్తోంది. దేశంలో విద్యుదుత్పత్తిలో 74% బొగ్గు రంగం ద్వారా (థర్మల్ పవర్) జరుగుతోంది.మరెంత డిమాండ్ పెరిగినా.. తగ్గట్లుగా బొగ్గు అందజేసేందుకు మా మంత్రిత్వ శాఖ సిద్ధంగా ఉంది. తెలంగాణలో, ఏపీలో.. పారిశ్రామిక, గృహ, వ్యవసాయ అవసరాలకు విద్యుత్ కొరత ఉన్న విషయం మనకు తెలుసు. 11 ఏళ్లుగా మోదీ గారి నాయకత్వంలో ఈ సమస్యల్లేకుండా కేంద్రం అన్ని రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తోందని అన్నారు.
వన్ నేషన్, వన్ గ్రిడ్ పేరుతో.. దేశంలో ఎక్కడ విద్యుదుత్పత్తి జరిగినా.. ఇతర రాష్ట్రాలకు దీన్ని సరఫరా చేసే విధంగా పనిచేస్తున్నాం. ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్ మెంట్ స్కీమ్ ను కేంద్రం ప్రవేశపెట్టింది. తెలంగాణలోనూ విద్యుత్ సరఫరాకు అవసరమైన సహాయాన్ని కేంద్రం అందిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో 5,15,000 ఇండ్లకు ప్రధానమంత్రి సౌభాగ్యయోజన కింద కరెంట్ అందిస్తున్నాం. ఉజాల పథకం కింద.. గృహ వినియోగదారులకు 28 లక్షల ఎల్ ఈడీ బల్బులను కేంద్రం అందించింది. 3,14,000 ఎల్ఈడీ ట్యూబ్ లైట్లు ఇచ్చాం. నేషనల్ స్ట్రీట్ లైట్ ప్రోగ్రాం లో భాగంగా.. తెలంగాణకు కేంద్రం సంపూర్ణ సహకారం అందించింది. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో తెలంగాణలో 4000 మెగావాట్ల విద్యుదుత్పత్తికి కేంద్రం నిర్ణయం తీసుకుంది. మొదటి విడతలు 1600 మెగావాట్ల విద్యుదుత్పత్తికి రూ.11వేల కోట్ల ను కేంద్రం వెచ్చించింది. ఇవి ప్రజలకు సేవలందిస్తున్నాయి. మరో 2,400 మెగావాట్లకు పనులు జరుగుతున్నాయి. ప్రహ్లాద్ జోషి తో మాట్లాడి పీఎం కుసుమ్ కింద.. తెలంగాణకు 20 లక్షల పంప్ సెట్లను అందించాం. తెలంగాణలో మొదటిసారి 100 మెగావాట్ల ఫ్లోటింగ్ పవర్ ప్లాంట్ ఏర్పాటుచేసాం. 176 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లు కూడా త్వరలోనే పూర్తిచేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రానికి అన్నిరకాలుగా.. విద్యుత్ సంబంధిత అంశంలో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. కానీ ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో విద్యుదుత్పత్తి సంస్థలు, విద్యుత్ పంపిణీ సంస్థలు.. ఇవాళ నష్టాల ఊబిలో కూరుకుపోవడం దురదృష్టకరమని అన్నారు.వేలకోట్ల రూపాయల అప్పుల భారం ఈ విద్యుత్ సంస్థలు మోయలేక.. వాటి నడ్డి విరుగుతోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి.. విద్యుత్ సంస్థల దయనీయ పరిస్థితి గురించి.. ఆర్థిక మంత్రి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. వివిధ విద్యుత్ విభాగాలు, డిస్కంలు చెల్లించాల్సిన అప్పు.. 30వేల కోట్లకు పైగా ఉందని వారు చెప్పారు. కానీ ఇవాళ ఒక్క.. సింగరేణి సంస్థకే.. దాదాపు 47వేల కోట్ల రూపాయలు.. విద్యుత్ సంస్థలు బాకీ పడ్డాయి. రాష్ట్రంలో విద్యుత్ సంస్థలు.. ఆర్థికంగా సాధించిన అప్పుల ప్రగతి చాలా అద్భుతంగా ఉంది. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది.. ఇదే సమయంలో.. విద్యుదుత్పత్తి సంస్థల అప్పులు కూడా పెరుగుతున్నాయి. భట్టి విక్రమార్క, తెలంగాణలో లక్ష మెగావాట్ల పవర్ డిమాండ్ పెరుగుతోందన్నారు. కానీ దీనికి తగ్గట్లుగా.. విద్యుదుత్పత్తి, విద్యుత్ పంపిణీకి అవసరమైన మౌలికవసతులు రాష్ట్రంలో లేవు.
ఒకపూట వర్షం వస్తే.. తెలంగాణలో, హైదరాబాద్ తో సహా.. కరెంట్ కట్ అవడం చూస్తున్నాం. పదేళ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వం, రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎలాంటి నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం.. విద్యుత్ సంస్థలకు కనీస సహకారం కూడా అందించడం లేదు. అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. రైజింగ్ తెలంగాణ సమ్మిట్ లో అన్నారు. కానీ ఈ దిశగా రాష్ట్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ బడ్జెట్ లో రూ.21వేల కోట్లను మాత్రమే విద్యుత్ రంగానికి కేటాయించారు. ఇందులోనూ.. మెజారిటీ ఉచితపథకాలకు కేటాయించారు. త బకాయిల సంగతేంటో.. తెలియడం లేదు. నిధుల లేమి కారణంగా.. వివిధ విద్యుత్ ప్రాజెక్టులు ముందుకు పడటం లేదు. ఉద్యోగస్థుల జీతభత్యాల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. ఇటీవల.. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. 2030 నాటికి 20వేల మెగావాట్లు, 2035 నాటికి 40వేల మెగావాట్ల రెన్యూవబుల్ ఎనర్జీని ఉత్పత్తి చేస్తామన్నారు. కానీ ఈ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని అన్నారు.హైదరాబాద్ గ్లోబల్ హబ్ గా మారాలని అందరం కోరుకుంటున్నాం. ఈ ప్రయత్నంలో విద్యుత్ ఓ కీలకమైన అంశం. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కనీస చర్యలు కూడా ఈ దిశగా తీసుకోవడం లేదు.తెలంగాణ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీల రేటింగ్స్ కూడా చాలా తక్కువగా ఉన్నాయి. మరో డిస్కం సంస్థను ఏర్పాటుచేస్తాం. దీని ద్వారా.. ఉచిత పథకాలకు విద్యుత్ ఇస్తాం అని రాష్ట్రప్రభుత్వం చెబుతోంది. పారిశ్రామిక, గృహ అవసరాలకు, వాణిజ్య అవసరాలకు.. ఈ డిస్కం ద్వారా విద్యుత్ అందిస్తామంటోంది. దీని పేరుతో మరిన్ని అప్పులు తీసుకోవడమే తప్ప.. ఇందులో చిత్తశుద్ధి లేదు. జెన్కోకు ఉన్న 26వేల కోట్ల బకాయిలను, మరో 9వేల కోట్ల రూపాయల ప్రతిపాదిత రుణాలను.. కొత్త డిస్కంకు బదిలి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. పవర్ జనరేషన్ విషయంలో ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించడంలేదు. కార్యాచరణ లేదు. రూ.47వేల కోట్ల బకాయిలు సింగరేణికి చెల్లించని కారణంగా.. సింగరేణి సంస్థ.. డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ (%ణవీఖీ%)కు నిధులు సమకూర్చలేకపోతోందని అన్నారు.
మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో.. స్వచ్ఛమైన తాగునీటిని అందించడం, ఉపాధి, వ్యవసాయ అవకాశాలను మెరుగుపరిచేందుకు డీఎంఎఫ్ ద్వారా వీలుంటుంది.
దీంతో సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు విఘాతం కలుగుతోంది.కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి.. పగలు, రాత్రి శ్రమిస్తే.. వారు కష్టార్జితాన్ని ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని.. తిరిగి చెల్లించడం లేదు.
దీనిపై సీఎం వెంటనే స్పందించి.. కార్మికుల డబ్బును వారికే తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రామగుండంలో 4వేల మెగావాట్ల విద్యుదుత్పత్తికి కేంద్రం పనిచేస్తోంది. ఇప్పటికే 1600 మెగావాట్ల పనులు పూర్తయి.. ప్రజలకు సేవలందిస్తోంది. కానీ మిగిలిన 2400 మెగావాట్ల విద్యుత్ కోసం %చీూజ% సిద్ధంగా ఉన్నా.. రాష్ట్ర ప్రభుత్వం %ూూ% (పవర్ పర్చేస్ అగ్రిమెంట్) చేసుకోవడం లేదు. రామగుండం, మక్తల్, పాల్వంచల్లో మూడు పవర్ ప్లాంట్లు పెడతామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. %చీూజ% మేం విద్యుదుత్పత్తి చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం పడదు. కేవలం పవర్ పర్చేస్ అగ్రిమెంట్ చేసుకుంటే చాలు. కానీ.. ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇలా ఆలోచిస్తోందో అర్థం కావడం లేదని అన్నారు.
పార్టీ ఫిరాయింపుల అంశంలో స్పీకర్ నిర్ణయంపై కిషన్ రెడ్డి మాట్లాడుతూ టీవీల ముందు, ప్రజల ముందు కొందరు ఎమ్మెల్యేలు పార్టీలు మారినట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ కు అనుకూలంగా ప్రచారం చేశారు. ఇన్ని ఆధారాలున్నా.. వారు పార్టీ మారలేదని స్పీకర్ చెప్పడం విచారకరమని అన్నారు.
నాడు బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ పార్టీలు.. ఏ విధంగా నిబంధనలను నీరుగారుస్తున్నాయో కనబడుతోంది. నాడు కాంగ్రెస్ గుర్తుపై గెలిచిన వారికి బీఆర్ఎస్ మంత్రి పదవులు ఇచ్చింది. ఇవాళ కాంగ్రెస్ కూడా అదే దారిలో నడుస్తోంది. ఈ రెండు పార్టీలు చట్టాన్ని అపహాస్యం చేస్తున్నాయి. రాహుల్ గాంధీ.. రాజ్యాంగాన్ని చేతులో పట్టుకుని తిరగడం కాదు.. తెలంగాణలో.. ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానం చేస్తున్నారో చూసి చర్యలు తీసుకోవాలి. రాజ్యాంగాన్ని తెలంగాణలో అమలు చేసి చూపించాల్సిన బాధ్యత వుంది.

# గాలిపల్లి లో అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ



**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్:** అయ్యప్ప స్వామి నామస్మరణతో సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం అంగరంగ వైభవంగా , కన్నుల పండుగగా అయ్యప్ప నామస్మరణతో పడిపూజ మార్మోగింది. శ్రీ అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులతో "పడిపూజ మహోత్సవాన్ని" రాజు గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామి,నేతృత్వంలో అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. పడిపూజ కోసం గాలిపల్లి "సామ అంతవ్వ - నర్సి%శీ%హ్మారెడ్డి " ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి పూలతో వైభవంగా అలంకరించారు గాలిపల్లి పురవీధుల్లో , వివిధ పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు వాస్తు పూజ, గణపతి, సుబ్రహ్మణ్య తదితర దేవత షోడశోపచార పూజ, అయ్యప్ప స్వామి ప్రాణప్రతిష్ట, పడి పూజ, అయ్యప్పస్వామికి అభిషేకం, మంత్రపుష్పం తదితర క్రతువులతో పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పడిపూజ మహోత్సవ వేడుకలను తిలకించడానికి అశేష సంఖ్య లో భక్తులు తరలివచ్చారు పడిపూజ సందర్భంగా అయ్యప్ప స్వాములకు, భక్తుల కోసం బిక్షప్రసద%శీ% ఏర్పాటు చేశారు గురు స్వామిలు మాట్లాడుతూ"అయ్యప్ప స్వామి" ఆశీస్సుల తో గాలిపల్లి గ్రామ ప్రజలు హిందూ ధర్మా పరిరక్షణ కోసం పాటుపడే భక్తులు దొరకడం మన అదృష్టం. భక్తుల కోసం ఇంత అద్భుతంగా కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామ అయ్యప్ప స్వామి భక్తులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు అయ్యప్ప స్వామి పడిపూజ ప్రియ భక్తబంధువులారా
ఈరోజు పవిత్రమైన అయ్యప్ప స్వామి పడిపూజ సందర్భంగా పడిపూజ ను తిలకించిన భక్త మహాశయులకు ధన్యవాదాలు తెలిపారు.మన భారతీయ సంస్కృతిలో కుటుంబ వ్యవస్థకు ఉన్న విలువ అపారం సంస్కారం, సేవ, పరస్పర గౌరవం, ప్రేమ ఇవన్నీ మన కుటుంబాన్ని నిలబెట్టే వేర్లు. ఈ విలువలన్నింటినీ కాపాడుతూ మన సనాతన ధర్మం వేల ఏళ్లుగా నడిచిపోతోంది. ప్రపంచం మారినా, యుగాలు మారినా, మన కుటుంబ వ్యవస్థ మాత్రం ధర్మాధారంగా వెలుగుతూ వస్తోందన్నారు. అయ్యప్ప స్వామి భక్తి కూడా అంతే పవిత్రం అన్నారు.ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు 41 రోజుల దీక్షలోకి ప్రవేశిస్తారు. ఈ మాలధారణ అంటే కేవలం ఆచారం కాదు ఇది మనస్సును శుద్ధి చేసే సాధన,శరీరాన్ని నియంత్రించే నియమం,ఆత్మను ఉన్నత స్థితికి చేర్చే మార్గం.ఈ 41 రోజులు భక్తులు పాటించే అహింస, సత్యం, సాధన ఇవన్నీ మన సనాతన ధర్మం నేర్పిన విలువలే.ఒకరి మీద ఒకరు గౌరవం, సమానత్వం, అన్నదమ్ముల బంధం ఇవే అయ్యప్ప స్వామి భక్తి అని తెలిపారు.అయ్యప్ప స్వామి ఆశీస్సులతో సమాజం లో ఐక్యత,కుటుంబాల్లో ఆనందం, ప్రతి ఇంట్లో ఆరోగ్యం, సంపద, శాంతి ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు స్వామియే శరణం అయ్యప్ప ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథి రాజు గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామి, రఘు గురుస్వామి, గోపాల్ గురుస్వామి, గాలిపల్లి గ్రామ అయ్యప్ప దీక్ష స్వాములు. రమణారెడ్డి గురుస్వామి, ఎల్లారెడ్డి కన్నెస్వామి, అనందరెడ్డి కన్నెస్వామి, అజయ్ కన్నెస్వామి, శ్రీనివాస్ స్వామి, పర్శరాం కన్నె స్వామి, మధుకర్ స్వామి, ధనుంజయ్ స్వామి, శ్రీకాంత్ రెడ్డి స్వామి, తోపాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన అయ్యప్ప స్వాముల తో అంగరంగ వైభవంగా కొనసాగిన మహా పడిపూజ లో పాల్గొన్నారు

# మరో రెండు నెలలు తెలంగాణలో వరస ఎన్నికలు?




**హైదరాబాద్ పెన్ పవర్:** పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన ఉత్సాహంతో మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతుంది. వీలుంటే వచ్చే నెలలో ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తుంది. పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ అదే ఊపులో మున్సిపల్ ఎన్నికలకు వెళ్లాలన్న నిర్ణయంతో ఉంది. ఈ మేరకు త్వరలోనే ఎన్నికల కమిషన్ కు లేఖ రాసే అవకాశముంది. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం నుంచి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు లేఖ రాయనుంది. త్వరలో జరగనున్న మంత్రి వర్గ సమావేశంలో చర్చించి ఈ మేరకు నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

**మున్సిపల్ ఎన్నికలు...**

పంచాయతీ ఎన్నికల్లో పార్టీ గుర్తులుండవు. కానీ అదే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గుర్తులుంటాయి.

అందులో స్పష్టంగా ఎవరికి ఎన్ని స్థానాలు వచ్చాయన్నది తేలుతుంది. పట్టణ ప్రాంత ఓటర్లు తమకు పట్టం కడతారని కాంగ్రెస్ భావిస్తుంది. ప్రభుత్వం తన పట్టును పట్టణాల్లో నిలుపుకునేందుకు ఈ మేరకు త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు జరిపితే ఆశించిన ఫలితాలు దక్కుతాయని కాంగ్రెస్ భావిస్తుంది. ముందుగా పట్టణాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటలను ఉండేలా ప్లాన్ చేసుకుంటుంది.

**జడ్పీ ఎన్నికలు...**

మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి వెళితే మంచి ఫలితాలు సాధించవచ్చని నమ్ముతుంది. బీసీలు అండగా నిలుస్తారని, తద్వారా మున్సిపల్ ఎన్నికల్లో కూడా జెండా ఎగురవేయవచ్చని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తుంది. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఈ మేరకు మంత్రి వర్గ సమావేశంలో చర్చించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు లేఖ రాయాల్సి ఉంది. మున్సిపల్ ఎన్నికల తర్వాత జడ్పీ ఎన్నికలు నిర్వహించాలన్నది ఎన్నికల కమిషన్ అభిప్రాయం కావడంతో ఆ మేరకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అంతా సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. మొత్తం మీద ఇక మరో మూడు నాలుగు నెలలు తెలంగాణలో ఎన్నికల వేడి కొనసాగే అవకాశముంది.

# బిజెపి పార్టీ ఆఫీసును ముట్టడిచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు




**వనపర్తి: పెన్ పవర్:** నేషనల్ హెరాల్డ్ పత్రిక పేరుమీద అక్రమంగా సోనియా గాంధీ రాహుల్ గాంధీ మీద పెట్టిన కేసులు ఢిల్లీ హైకోర్టు కొట్టేసిన సందర్భంగా.ఏఐసీసీ మరియు టీపీసీసీ పిలుపుమేరకు ప్రతి జిల్లా కేంద్రంలో ఉన్న బిజెపి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి అధ్యక్షతన ధర్నా చేపట్టడం జరిగింది.

ఈ కార్యక్రమం వనపర్తి జిల్లా ముగ్గురు అగ్ర నాయకులు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి పాల్గొని వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తా నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల అభిమానులు వేలాదిక తరలివచ్చి ర్యాలీ లాగా కొత్తకోట రోడ్డు లో ఉన్న బిజెపి ఆఫీస్ దగ్గరికి తరలి రావడం జరిగిందిలి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఏర్పాటైన పత్రిక నేషనల్ ఫెరాల్డ్ పత్రిక అని స్వాతంత్రం తర్వాత ఇప్పుడు ఆ పత్రిక పేరు యంగ్ ఇండియా పెట్టారు ఏ లాంటి అవకతవకలు జరగకున్న గాంధీ కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని ప్రజలంతా గమనిస్తున్నారని దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తారని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తారని బిజెపి ని మూడుసార్లు గెలిపిస్తే అమిత్ షా ఇతర బిజెపి నాయకులు మాత్రం మహాత్మా గాంధీ జవహర్లాల్ నెహ్రూ రాహుల్ గాంధీ ని టార్గెట్ చేస్తూ కుట్రలు చేస్తున్నారు దేశంలో వందేమాతరం గీతాన్ని తొలగించాలని చూస్తున్నారు మహాత్మా గాంధీ ఉన్న నోట్లను రద్దు చేయాలని చూస్తున్నారు ఇలాంటి కుట్రలు ఇప్పుడు దేశానికి అవసరమా 11 సంవత్సరాల అయ్యింది బిజెపి అధికారం చేపట్టి ముందు వాళ్ళు ఇచ్చిన హామీలను అమలు చేస్తే బాగుంటుందని బిజెపి నాయకులకు ఎమ్మెల్యే మెగా రెడ్డి పేర్కొన్నారు చిన్నారెడ్డిమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బలిదానాలు జరుగుతుంటే తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని వారి కుటుంబాన్ని ,ప్రతిష్టపాలు చేస్తే తెలంగాణ ప్రజలు ఎవరు సహించరు అని అన్నారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ పత్రిక అదే విధంగా ఇప్పుడున్న యంగ్ ఇండియా పత్రిక అనేది నెహ్రూ సొంత ఆస్తి నుండి వారి సొంత నిధులిలి సమకూర్చుకుని పెట్టిన పత్రిక అని ఎంతో సుసంపన్నమైన నెహ్రూ కుటుంబం ఈరోజు రాహుల్ గాంధీ సోనియా గాంధీ గాని సొంతంగా ఇల్లు కూడా లేదు అని అదేవిధంగా దేశం కోసం ఇందిరాగాంధీ దేశం కోసం ప్రాణత్యాగం చేశారుఅని అదేవిధంగా రాజీవ్ గాంధీ ని ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని అంత బాధలో కూడా దేశాన్ని బాగు చేయాలననే ఉద్దేశంతోనే సోనియా గాంధీ రాజకీయాలకు వచ్చారని అదేవిధంగా ప్రధానమంత్రిగా అవకాశాలు నా రాహుల్ గాంధీ దేశభాగ కోసం ఆర్థిక ని పునుడు మన్మోహన్ సింగ్ ని ప్రధానీ చేశారని చేశారు అదేవిధంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ గారి కుటుంబ ఆస్తి నేషనల్ హైరాల పత్రిక అని వారి ఆస్తులు ఎవ్వరికైనా దానం చేసుకోవడానికి వారికి హక్కు ఉందని మీరు ఇలాగే ప్రవర్తిస్తే మీ పుచ్చులు పగిలిపోతాయని ఈ దేశంలో ప్రతి ఒక్క యువకుడు కూడా సోనియా గాంధీ రాహుల్ గాంధీ కి అండగా ఉన్నారనిలి అదేవిధంగా యువకులు అందరినీ ఎగతాటిపైకి తీసుకువచ్చే దేశ బహు కోసం కష్టపడుతున్న నేత రాహుల్ గాంధీ నీ వారికి అండగా దేశం .ఉంటుందని ఈరోజు బిజెపి పార్టీ జై శ్రీ రామ్ అంటుందని కానీ ఆనాడు మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ.ఆధ్వర్యంలో రఘుపతి రాఘవ రాజారామ్ అని రామ జన్మభూమి రావాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుందని .తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ సర్పంచులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ మత్స్యకార వికలాంగుల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ ఐ ఎన్ టి యు సి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యువకులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ప్రశ్నించే గొంతుకలను కేంద్రం అణచి వేస్తోంది



**జగిత్యాల, పెన్ పవర్:** :నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో దశాబ్ద కాలంగా బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరిత రాజకీయాలతో ఈడీ దాడులతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీని వేధిస్తోందని,డిల్లీ హై కోర్టు తీర్పు బీజేపీ ప్రభుత్వానికి చెంప పెట్టు అని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గాజంగి నందయ్య అధ్యక్షతనకాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుకేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ధర్నా చేపట్టారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కేంద్ర ప్రభుత్వ కుట్ర పూరిత రాజకీయాలతో వేధించిన బీజేపీకి వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండిజిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు , మహిళా కాంగ్రెస్ నాయకులు , మైనార్టీ కాంగ్రెస్ నాయకులు , యువజన కాంగ్రెస్ ,ఎన్ఎస్యూఐ సేవాదల్ , ఎన్ఆర్ఐ సెల్, కార్మిక శాఖ విభాగం నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్థానిక తహసీల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, రోడ్డు పై బైఠాయించి, నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగామాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...నేషనల్ హెరాల్డ్ పత్రికనుచట్టబద్ధంగా యంగ్ ఇండియా లింటెడ్ అప్పగిస్తే, అవినీతి జరిగిందంటూ దశాబ్ద కాలానికి పైగా సోనియా, గాంధీ, రాహుల్ గాంధీని ఈడీ కేసులతో వేధించిందన్నారు.డిల్లీ హై కోర్టు తీర్పుతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నిజాయితీ మరోసారి రుజువు అయిందని, కేంద్ర అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంఏవిధమైన ఆధారాలు లేకుండా దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగం చేసిన కుటుంబాలు వేదిస్తున్నారని ఆరోపించారు.డిల్లీ హై కోర్టు లో చార్జ్ షీట్ దాఖలు చేయడం బీజేపీ కుట్ర పూరిత రాజకీయాలకు నిదర్శనం అన్నారు.రెండు దశాబ్దాలుగా గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు.మహాత్మ గాంధీ పేరు మీదుగా కొనసాగుతున్న ఉపాధి హామీ పథకానికి పేరు మార్చే కుట్ర చేస్తు, బీజేపీ కుట్రపూరిత రాజకీయాలు చేస్తోందన్నారు.డిల్లీ హైకోర్టు తీర్పుతో బీజేపీ ఇకనైనా కళ్ళు తెరవాలని హితవు పలికారు.నేషనల్ హెరాల్డ్ కేసు లో కాంగ్రెసు నాయకులను బీజేపీ వేధింపులనుప్రజలు గమనిస్తున్నారని,ఉపాధి హామీ పథకానికి మహాత్మ గాంధీ పేరు తొలగించే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని,ఉపాధి హామీ పథకంలో ప్రజలకు ఉపయోగపడేవిధంగా మార్పులు చేయాలని డిమాండ్ చేశారు.ఆనంతరండీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య మాట్లాడుతూ భారతీయుల స్వేచ్ఛ సమానత్వం కోసం జవహర్లాల్ నెహ్రూ నేషనల్ హెరాల్డ్ పత్రిక స్థాపించారు.అవినీతి ఆరోపణలతో, పదేళ్లుగా బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులను వేధిస్తోందని ఆరోపించారు.బీజేపీ కుల,మత రాజకీయాలు చేస్తూ..ప్రజలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటోందన్నారు.రాహుల్ గాంధీ నీ దేశ ప్రధాన మంత్రిని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ం

# జిల్లా కేంద్రాలలో ఈ నెల 24 న నిరాహార దీక్షలు

## రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వెల్లడి.

**జగిత్యాల, పెన్ పవర్:** జిల్లా కేంద్రాలలో ఈ నెల 24 న నిరాహార దీక్షలు చేపట్టాలని రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు జగిత్యాల జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వెల్లడించింది. గురువారం పెన్షనర్స్ భవన్ లో జిల్లా అధ్యక్షులు ఏ.నరేందర్ రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నరేందర్ రావు, కార్యదర్శి ఎన్నం రాంరెడ్డి లు మాట్లాడుతూ 2024 మార్చి నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిలు ఇవ్వనందున చాలామంది మానసిక ఒత్తిడికి లోనై అసులుబాశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించిన, స్పందించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో ఈ నెల 24 న నిరాహార దీక్షలు చేపట్టాలని రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇందు కోసం గురువారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నిరాహార దీక్షకు రిటైర్డ్ బకాయిలు రాని ఉద్యోగులతో పాటు సర్వీస్ ఉద్యోగులు, పెన్షనర్స్ ఎక్కువ సంఖ్యలో హాజరై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ నిరాహార దీక్షకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అయిల్నేని నరేందర్ రావు,ఎన్నం రాంరెడ్డి, కోశాధికారి మామిడాల లక్ష్మినారాయణ, కమిటీ సభ్యులు జి.దుబ్బయ్య, బి.రాజేశం, ఎ.చంద్రమౌళి, ఎం.శంకరయ్య, యకె. సదానందచారి, టి.గంగరాజం, కొండపలుకుల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సాహి ఎక్స్పోర్ట్ కంపెనీ కార్మికుల ధర్నా

**నాచారం పెన్ పవర్:** సాహి ఎక్స్పోర్ట్ కంపెనీ కార్మికుల ధర్నా 11వ రోజుకు చేరింది. హైదరాబాద్ నాచారంలో సాయి ఎక్స్పోర్ట్ కంపెనీ కార్మిక మహిళలు తమకు 16 వేల జీతం చెల్లించాలని డిమాండ్ చేస్తూ గత 11 రోజులుగా రోడ్డుపైన ధర్నా చేస్తున్నారు. 15 సంవత్సరాలుగా కంపెనీ కోసం నిరంతరం పనిచేస్తున్న మాకు జీతాలు పెంచకుండా నానా ఇబ్బందులు పెడుతున్నారని ఇబ్బందులను భరించలేక రోడ్డుపైన ధర్నా చేస్తున్నామని మహిళా కార్మికులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. సాహి కంపెనీ యాజమాన్యం మహిళా కార్మికులకు వేతనాలు పెంచకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు ధర్నాలో భాగంగా మహిళ కార్మికురాలు ఎండ తీవ్రం కావడంతో మహిళ కళ్ళు తిరిగి పడిపోవడంతో 108 లో ఆసుపత్రికి తరలించారు.

## ఐ బొమ్మ రవిని కస్టడీలోకి తీసుకున్న పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:** సినిమా పైరసీ కేసులో అరెస్టయిన ఐ బొమ్మ రవిని పోలీసులు మరో కేసులో కస్టడీలో తీసుకున్నారు. మూడోసారి కస్టడీలోకి తీసుకుని సైబర్ క్రైమ్ పోలీసులు విచారిస్తున్నారు. కేసుల్లో 12 రోజుల పాటు కస్టడీకి నాంపల్లి కోర్టు అనుమతించింది. ఒక్కో కేసులో 4రోజులు కస్టడీకి ఇచ్చింది. సైబర్ క్రైమ్ పోలీసులు, రవిని ఇప్పటికే 8రోజులపాటు రెండు సార్లు కస్టడీలో తీసుకుని విచారించారు. రవి పై మొత్తం ఐదు కేసులు నమోదు చేసారు. పైరసీ లింకులు, బెట్టింగ్ యాప్స్ నుంచి పొందిన డబ్బులు, ఆర్థిక లావాదేవీలపై ప్రశ్నించారు.

## మన పార్టీ కాకున్నా పనులు చేస్తా

**ఖమ్మం: పెన్ పవర్:** ఖమ్మం పట్టణంలో 14వ డివిజన్ లో 2 కోట్ల 25 లక్షల నిధులతో సీసీ రోడ్ల కి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్, కార్పొరేటర్లు తదితరులు పాల్గోన్నారు.

తుమ్మల మాట్లాడుతూ ముఖ్యమంత్రి మన జిల్లాకి ఆడిగినవి అన్ని ఇస్తున్నారు. ఎన్నికల టైం లో కబ్జా చేసే వాళ్ళని, గొడవలు చేసే వాళ్ళని గంజాయి బ్యాచ్ లని ఖమ్మం కి దూరం చేయమని అన్నారు. ఖమ్మం లో గంజాయి కూడా లేకుండా చేస్తా నని అన్నారు.

కబ్జాలు కూడా లేకుండా చేస్తా. అంతకు ముందు ఒక్కొక్కరి పై100 కేసులు పెట్టారు. అవన్నీ లేకుండా చేస్తా. పెద్ద పెద్ద స్కూల్స్ కాలేజ్ చుట్టు పక్కల గంజాయి అమ్ముతున్నారు. అమ్మే విషయం తెలిసిన వారు చెప్పాలి. చెప్పకుండా అన్నీ చేయాలి అంటే కష్టం అని అన్నారు.ప్రజలకి ఉపయోగపడే ఏదైనా చేస్తా. నన్ను అడిగే వాళ్లే లేరు. చేసే పనులు కూడా చూసే వాళ్ళు లేరు. ఇచ్చిన డబ్బులు సక్రమముగా ఖర్చు చెయాలి. ఖమ్మం పట్టణంలో 5 లక్షల మంది కి పైగా ప్రజలు నివసిస్తున్నారు. నాయకులు వెంట పడి పనులు చేపించు కొకపోతే మీ మొహాలు చూడరు ప్రజలు. ప్రజల మనసులు గెలవాలి. మన పార్టీ కాక పోయిన కావాల్సి పని చేస్తాం. కాంగ్రెస్ ని గెలిపిస్తే మాకు పథకాలు వస్తాయి అని ఆశగా ప్రజలు చూస్తున్నారు. అందరి ఆశలను నెరవేర్చాలని అన్నారు.

## డిసెంబర్ 21న జాతీయ లోక్ అదాలత్



**సిద్దిపేట: పెన్ పవర్:** చిన్న చిన్న కంపౌండబల్ కేసులలో కోర్ట్ చుట్టూ తిరుగుతున్న ప్రజలకి ఇదొక మంచి అవకాశం. రాజీ పడ దగిన కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ దగిన కేసులలోని నిందితులు , ఫిర్యాదీదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ ను లేదా న్యాయస్థానాన్ని నేరుగా సంప్రదించి రాజి పడవచ్చు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి. పోలీస్ అధికారులు ప్రతి పోలీస్ స్టేషన్ లో రాజీ పడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పిస్తున్నారు

## గాంధీ భవన్ దగ్గర హై టెన్షన్



**హైదరాబాద్ పెన్ పవర్:** గురువారం నాడు గాంధీ భవన్ దగ్గర ఉద్రిక్తత నెలకొంది. వందలాది మంది కార్యకర్తలతో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ బీజేపీ కార్యాలయానికి బయలుదేరారు. పోలీసులు అడ్డుకోవడం తో గాంధీ భవన్ గేటు వద్ద బైఠాయించారు. ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకింది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ జిందాబాద్..కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ కార్యకర్తల నినాదాలు చేసారు.టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్, సోనియా గాంధీ పై బీజేపీ అక్రమ కేసు లు పెడుతుంది. ఢిల్లీ కోర్టు లో ఈడీ వేసిన చార్జెషీట్ ని కొట్టివేసింది. స్వతంత్రం నుండి ఉన్న పేపర్ నేషనల్ హెరల్డ్. దేశ కోసం ఆస్తుకు త్యాగం చేసిన కుటుంబం గాంధి కుటుంబం. అలాంటి కుటుంబం పై కావాలనే బీజేపీ వేధింపులకు గురి చేస్తుంది. ఇదే అంశాన్ని మేము ప్రజలోకి తీసుకెళ్తాము. శాంతియుతంగా మా నిరసన, ర్యాలీ ఉంటుందని అన్నారు.పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ ఎప్పటికైనా సత్యమే గెలుస్తుంది. నేషనల్ హెరల్డ్ పేపర్ కేసు విషయం లో అదే జరిగింది. రేపు కూడా అదే జరుగుతుంది. బీజేపీ పెడుతున్న అక్రమ కేసు లా గురించి ప్రజలకు వాస్తవాలు చెప్తాము. గాంధి కుటుంబం పై బీజేపీ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుంది. గాంధీ పేరు ని సైతం తొలిగిస్తుంది. న్యాయం గెలివడానికి సమయం పట్టొచ్చు.. కానీ చివరికి గెలిచేది న్యాయమే.. నేషనల్ హెలర్డ్ పేపర్ గురించి బీజేపీ కి ఏమి తెలియదు. మా మార్గమే అహింస మార్గం.. అలాగే శాంతుయుతంగా నిరసన చేసి ప్రజలకు వాస్తవాలు తెలిచేస్తామని అన్నారు.

# బిజెపి కార్యాలయం ముందు ధర్నాకు కాంగ్రెస్ నాయుకుల యత్నం

## గాంధీభవన్ గేట్లు మూసేసిన పోలీసులు

**హైదరాబాద్ డిసెంబర్ 18: పెన్ పవర్:** నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, అగ్రనేత రాహుల్ గాంధీను ఇడి కేసులతో వేధిస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు నిరసన చేపట్టారు. ఎఐసిసి పిలుపు మేరకు టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. గాంధీభవన్ నుంచి బిజెపి కార్యాలయం వరకు నిరసన ర్యాలీ జరిగింది. బిజెపి కార్యాలయం ముందు కాంగ్రెస్ నాయుకులు ధర్నా తల పెట్టారు. వివిధ జిల్లాల నుంచి గాంధీభవన్ కు భారీగా కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చారు. గాంధీభవన్ వద్ద భారీగా పోలీసు బలగాలు మోహరించారు. నిరసన పాల్గొంటున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. గాంధీభవన్ గేట్లు పోలీసులు మూసేయడంతో గాంధీభవన్ గేట్లు దాటేందుకు కాంగ్రెస్ శ్రేణులు యత్నించారు.

## ఆర్ఎంపి వైద్యుడి ఆత్మహత్య
## ఎస్సై వేధింపులే కారణమని బంధువుల ఆరోపణ

**అల్వాల్: పెన్ పవర్:** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. అల్వాల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఓ ఎస్సై వేధింపులకు తాళలేక ఆర్.ఎం.పి వైద్యుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది...ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది... గత నెలలో మురహరి గౌడ్ అనే ఆర్.ఎం.పి వద్దకు ఆరోగ్య పరిస్థితి సరిగా లేని రోగి వచ్చాడు. అల్వాల్ లో గౌరవి అనే పేరుతో క్లినిక్ నడుపుతున్న ఆర్ఎంపి మురహరి గౌడ్ వద్దకు సదరు రోగి చికిత్స తీసుకున్నాడు. మెరుగైన వైద్యం కోసం మురహరి అతన్ని మరొక ఆసుపత్రికి పంపడంతో అక్కడ చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మృతి చెందాడు. ఆర్.ఎం.పి వైద్యుడు నిర్లక్ష్యం వల్లనే సదరు వ్యక్తి మృతి చెందాడని ఆరోపిస్తూ బంధువులు ఆందోళనకు దిగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు విచారణ జరుగుతున్న క్రమంలో ఆర్ఎంపి వైద్యుడు మురహరికి సరైన ధ్రువపత్రాలు లేవని ఇదే ఆసరాగా చేసుకున్న అల్వాల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రాఘవేందర్ రెడ్డి తనకు పది లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు బంధువులు ఆరోపించారు. తనకు డబ్బులు ఇస్తే కేసు నమోదు చేయాలని హామీ ఇవ్వడంతో ఐదు లక్షలకు బేరం కుదిరినట్లు బంధువులు చెప్పారు. అనంతరం లక్షా 50 వేల రూపాయలు ఎస్ఐ రాఘవేందర్ రెడ్డికి అందజేసినట్లు కుటుంబ సభ్యులకు ఆర్.ఎం.పి డాక్టర్ మురహరి గౌడ్ చెప్పినట్లు తెలిపారు. మిగిలిన డబ్బుల కోసం ఎస్సై వేధింపులు ఎక్కువ కావడంతో మెదక్ జిల్లాలోని ఆయన స్వగ్రామంలో ఆర్ఎంపి మురహరి విషం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై డబ్బుల కోసం వేధింపులకు గురి చేయడం మూలంగానే మురహరి ఆత్మహత్య చేసుకున్నాడని బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని బంధువులు డిమాండ్ చేశారు.

## వికారాబాద్లో కాంగ్రెస్ పార్టీ నేతల ర్యాలీ
## అక్రమ కేసులతో బీజేపీ భయపెట్టే ప్రయత్నం: కాంగ్రెస్ నేతల ఆరోపణ

**వికారాబాద్: పెన్ పవర్:** వికారాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి కాంగ్రెస్ పార్టీని భయపెట్టే ప్రయత్నం చేస్తోందని ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వెనకడుగు వేయదని వారు స్పష్టం చేశారు.ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాజకీయ ప్రత్యర్థులపై అక్రమ కేసులు నమోదు చేయడం ద్వారా ప్రజల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయని, దీనికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు . ఈ ర్యాలీలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతూనే, అన్యాయాలకు ఎదురొడ్డి నిలబడతామని కాంగ్రెస్ నేతలు ఈ సందర్భంగా వెల్లడించారు.

# ఎల్లమ్మ బండలో ఎమ్మెల్యే మాధవరం పర్యటన

**రంగారెడ్డి: పెన్ పవర్:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండాలో 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కూల్చిన ఇండ్లను కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ మాధవరం కృష్ణారావు సందర్శించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మబండ అనేది ప్రభుత్వ భూమి అని ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి కూడా తెలుసని ఎన్నోసార్లు కూడా ప్రస్తావించారని అన్నారు. కానీ ఓ ఎమ్మెల్యే అయి ఉండి ప్రజలకు న్యాయం చేయాల్సింది పోయి దగ్గరుండి ఇండ్లను కూల్చివేయడం ఏమిటి అని ప్రశ్నించారు. 100 ఫీట్ల రోడ్డుకు తాము వ్యతిరేకం కాదని దానిని ప్రజాభిప్రాయ మద్దతుతో వారికి నష్టపరిహారం అందజేసి పనులు ప్రారంభించాలని అన్నారు. రోడ్డు మధ్యలో సెంటర్ పాయింట్ ని తీసుకొని ఈ పనులు చేయాలని ఇష్టం వచ్చినట్లు చేస్తే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఇలాంటి దుశ్చర్యలో వెనక్కి తగ్గకపోతే టిఆర్ఎస్ పార్టీ తరఫున ఉద్యమిస్తామని అదేవిధంగా పేదల జోలికి వస్తే తాము సహించబోయేది లేదని హెచ్చరించారు. నిరుపేదలకు ఎప్పుడు అండగా ఉంటామని వారి బాగోగుల కోసం తాము పాటు పడతామని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు.

# చందనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ అగ్నిప్రమాదం

**రంగారెడ్డి: పెన్ పవర్:** లింగంపల్లి రైల్వే స్టేషన్ పక్కన ఉన్న 52 అంతస్తుల భారీ భవనం కన్స్ట్రక్షన్ సైట్ లో అగ్ని ప్రమాదం జరిగింది. .భారీ భవనం పక్కన కన్స్ట్రక్షన్ వర్కర్స్ కోసం ఏర్పాటు చేసిన షెడ్ లలో పేలిన సిలిండర్ ఒక్కసారిగా పెలింది. కన్స్ట్రక్షన్ సైట్ కూలీలు నివసిస్తున్న సైట్లో అకస్మాత్తుగా ఘటన జరిగింది. సంఘటన స్థలానికి చేరుకున్న మూడు ఫైర్ ఇంజన్ లు, సిబ్బంది మంటలు అరిపివేసారు.ఆ సమయంలో కూలీలందరూ పనులకు వెళ్లడంతో పెను ప్రమాదం తప్పింది. ఘటనలో మూడు సిలిండర్లు పేలినట్లు సమాచారం.

# తూముకుంట పేరు మార్చవద్దు



**తూముకుంట: పెన్ పవర్:** మేడ్చల్ జిల్లాలోని తూముకుంట జిహెచ్ఎంసి కార్యాలయాని కి నూతన నామకరణాన్ని గ్రామస్తులంతా వ్యతిరేకిస్తూ ఏదైతే పాత పేరుతో జిహెచ్ఎంసి కార్యాలయం తమ కార్యకలాపాలను కొనసాగించాలని గ్రామస్తులంతా డిప్యూటీ కమిషనర్ జ్యోతి కీ వినతి పత్రం అందజేశారు. పార్టీలకు అతీతంగా గ్రామస్తులందరు ఈ గ్రామానికి ఇదే నామకరణంతో తమ సేవలను అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, శ్రీశైలం యాదవ్, దినేష్, ప్రశాంత్ సాయి గౌడ్. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చార్మినార్ జోన్ లో శంషాబాద్ మున్సిపాలిటీ విలీనం చేయొద్దు

**రాజేంద్రనగర్: పెన్ పవర్:** ప్రభుత్వం చార్మినార్ జోన్ లో శంషాబాద్ మున్సిపాలిటీ విలీనం చేయొద్దంటూ బిజెపి నాయకులు డిమాండ్ చేసారు. బీజేవైఎం రాష్ట్రనాయకుడు బైతి శ్రీధర్ యాదవ్, మాజీ జిల్లా అధ్యక్షుడు నంద కిషోర్ మాట్లాడుతూ జనాభా ప్రతిపాదికన ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతాన్ని విడదీసి పాలిస్తున్నారన్నారు. చార్మినార్ ప్రాంతంలో 15 వేల మంది ఓటర్లకే ఒక కార్పొరేటర్ ను నిర్ణయిస్తే, ఇక్కడ మాత్రం 30000 పైనే కార్పొరేటర్కు జనాభా ప్రతిపాదించిన పాటించడం ఏ వరకు సమంజసమని అంటున్నారు . శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పేరుకే కానీ దానివల్ల శంషాబాద్ కు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీకి ఎయిర్ పోర్ట్ నుంచి ఒక రూపాయి టాక్స్ కూడా రాదు. శంషాబాద్ ను ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతం. శంషాబాద్ ను ప్రత్యేక జోనుగా ఏర్పాటు చేయాలని అన్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసు.. కేవలం రాజకీయ కక్ష సాధింపు

**- ఎమ్మెల్యే సత్యనారాయణ రావు**





**జయశంకర్ భూపాలపల్లి,: పెన్ పవర్:** నేషనల్ హెరాల్డ్ కేసు.. కేవలం రాజకీయ కక్ష సాధింపు తప్ప మరొకటి కాదని.., సీబీఐ, ఈడి లను ఉపయోగించి కాంగ్రెస్ నాయకులను, ముఖ్యంగా గాంధీ కుటుంబాన్ని వేధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎద్దేవా చేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి మంజూరునగర్ లోని బీజేపీ కార్యాలయం ముందు డిసిసి అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అంతకుముందు సింగరేణి ఏరియా ఆసుపత్రి సెంటర్ నుండి బీజేపీ కార్యాలయం వరకు ర్యాలీ తీశారు. కొంతసేపు బీజేపీ ఆఫీస్ ముందు బైఠాయించి నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ ఫిర్యాదును కోర్టు కొట్టేసిందని, కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు, ట్రాన్సాక్షన్లు లేవని కోర్టు స్పష్టం చేసిందని తెలిపారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలపై కక్ష సాధింపు రాజకీయాలే లక్ష్యంగా ఈడీ కేసు నమోదు చేసిందని, బీజేపీ ప్రభుత్వమే ఈడీ, సీబీఐ వంటి సంస్థలను రాజకీయ ఆయుధాలుగా వాడుతోందని ఆరోపించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ప్రాపర్టీ ట్రాన్స్ఫర్ గానీ, అక్రమ ఆస్తుల గానీ లేవని, కోర్టు ఈడీకి చివాట్లు పెట్టి ఇలాంటి కేసులు పెట్టొద్దని హెచ్చరించిందన్నారు. స్వతంత్ర సంస్థలను పార్టీ ప్రయోజనాల కోసం వాడొద్దని స్పష్టమైన సందేశం ఇచ్చిందని, కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులతో ప్రజల్లో అపనమ్మకం సృష్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈడీ చర్యల వెనుక బీజేపీ రాజకీయ దురాలోచన బయటపడిందని, ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో 2005లో ఉపాధి హామీ పథకం ప్రారంభం అయిందని, ఇప్పుడు పథకం పేరు మార్చి విక్సిత్ భారత్ %-% జీ రామ్ జీగా నామకరణం చేశారన్నారు. మహాత్మా గాంధీ పేరు తొలగించడం ఆర్ఎస్ఎస్, బీజేపీ ఆలోచనకు నిదర్శనమని, పథకాన్ని బలపర్చకుండా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పేదలు, దళితులు, మైనారిటీల సంక్షేమాన్ని పట్టించుకోని వైఖరి కేంద్రానిదని మండిపడ్డారు. కాంగ్రెస్ తీసుకొచ్చిన పథకాల మూలసూత్రాలను బీజేపీ చెరిపేస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆరోపణలు గుప్పించారు.

# ఈ పండ్లను తింటే మీకు అసలు క్యాన్సర్ రాదు..





**క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి..**

**హైదరాబ్నాద్ డిసెంబర్ 18 పెన్ పవర్:**
ప్రస్తుతం భారతీయులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సవాళ్లల్లో క్యాన్సర్ కూడా ఒకటి. రోజురోజుకీ ఈ వ్యాధి బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందనే చెప్పవచ్చు. జీవన విధానంలో మార్పులు, ధూమపానం, జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం, రేడియేషన్ కు ఎక్కువగా గురవ్వడం, రసాయనాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం, జన్యుపరమైన కారణాల వల్ల చాలా మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అలాగే ఈ వ్యాధికి సరైన మందు లేదనే విషయం మనందరికీ తెలిసిందే. కనుక వ్యాధి బారిన పడి బాధపడడానికి బదులుగా ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా మన ఆహారంలో మార్పులు చేసుకోవడం మరింత అవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**మామిడి, నేరేడు..**

క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కొన్ని రకాల పండ్లు మనకు ఎంతగానో దోహదపడతాయని వారు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ కణాల
పెరుగుదల తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తక్కువగా ఉంటాయని వారు తెలియజేస్తున్నారు. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించే పండ్ల గురించి వివరాలను అందిస్తున్నారు. మామిడి పండ్లల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల అసాధారణ కణాల పెరుగుదల వేగం తగ్గుతుంది. అలాగే నేరేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో మనకు సహాయపడతాయి. వీటిలో యాంటీ ప్రొలిఫెరేటివ్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి హానికారక కణాల వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి.

**ఉసిరి, మారేడు..**

ఉసిరికాయలను తీసుకోవడం వల్ల కూడా మనం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. ఉసిరిలో ప్రీక్లినికల్ నమూనాలు ఉంటాయని వీటి సారం క్యాన్సర్ పై ఆశాజనక ప్రభావాలను చూపించదని నిపుణులు చెబుతున్నారు. అలాగే కోకుమ్ అనే పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఈ పండ్లల్లో ఫైటోకెమికల్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అదేవిధంగా మారేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో ఎంతో దోహదపడతాయని చెబుతున్నారు. ఇవి క్యాన్సర్ నిరోధక సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని వీటిలో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు కణాలను రక్షించడంలో సహాయపడతాయని తెలియజేస్తున్నారు.

**పనస, వాక్కాయలు..**

అలాగే ఆహారంలో భాగంగా పనస పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఇవి కణాల ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి క్యాన్సర్ ను నిరోధించడంలో ఎంతో దోహదపడతాయి. క్యాన్సర్ ను ఎదుర్కోవడంలో వాక్కాయ పండ్లు కూడా మనకు ఎంతో ఉపయోగపడతాయి. వీటిలో ఉండే రక్షణ సమ్మేళనాలు క్యాన్సర్ మార్పులను నివారించడంలో తోడ్పడతాయి. ఇక మంకీ జాక్ ఫ్రూట్ పండ్లు కూడా క్యాన్సర్ అభివృద్ధిని తగ్గిస్తాయి. ఈ పండ్లు మనలో చాలా మందికి తెలియవు. వీటిలో ఉండే ఫైటోకెమికల్స్ క్యాన్సర్ వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి. ఈ విధంగా ఈ పండ్లను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్ వ్యాప్తి తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తగ్గుతాయి.

# మీకు హైబీపీ, డయాబెటిస్ రెండూ ఉన్నాయా..?

### అయితే ఈ 3 రకాల ఆకులను తినండి..!

**హైదరాబాద్ డిసెంబర్ 18 పెన్ పవర్:** హైబీపీ, డయాబెటిస్ అనేవి ప్రస్తుతం చాలా మందికి బద్ధ శత్రువులుగా మారాయి. ఇవి రెండు మాత్రం ఒకదానికొకటి మిత్రులుగా ఉంటాయి. ఒక సమస్య ఉన్నవారికి మరొకటి సైతం కచ్చితంగా కొంత ఆలస్యంగానైనా వస్తోంది. దీంతో ఇవి రెండూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. బీపీ, షుగర్ రెండూ ఉన్నాయంటే అలాంటి వారు తమ ఆరోగ్యం పట్ల మిక్కిలి శ్రద్ధ వహించాల్సి వస్తోంది. ఈ రెండింటికి సంబంధించిన మందులను రోజూ క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. అలాగే డాక్టర్లు సూచించినట్లుగా ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకోవాలి. రోజూ వ్యాయామం చేయాలి. అలా అన్ని జాగ్రత్తలను పాటిస్తుంటేనే ఈ రెండింటినీ నియంత్రించేందుకు వీలవుతుంది. అయితే ఈ రెండు సమస్యలకు కామన్‌గా పనిచేసే ఆకులు కొన్ని ఉన్నాయి. వీటిని రోజూ తీసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

తులసి..

తులసి మొక్క అందరి ఇళ్లలోనూ ఉంటుంది. ఆయుర్వేద ప్రకారం ఇందులో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. తులసి ఆకులను రోజూ తీసుకుంటే అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. తులసి ఆకులను రోజూ ఉదయం పరగడుపునే నాలుగైదు నమిలి తింటుండాలి. లేదా 1 టీస్పూన్ తులసి ఆకుల రసాన్ని ఉదయం పరగడుపున తాగుతుండాలి. దీని వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయి. ముఖ్యంగా బీపీ, షుగర్ రెండింటికీ తులసి ఆకులు ఔషధంగా పనిచేస్తాయి. కనుక ఈ రెండు సమస్యలు ఉన్నవారు తులసి ఆకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. షుగర్ లెవల్స్‌ను తగ్గించడంతోపాటు బీపీని నియంత్రణలో ఉంచడంలో తులసి ఆకులు బాగా పనిచేస్తాయి. కనుక వీటిని రోజూ తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. తులసి ఆకులను తినడం వల్ల పలు ఇతర వ్యాధులను సైతం నయం చేసుకోవచ్చు. కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు సైతం తగ్గుతాయి.

**కరివేపాకులు..**

ఇక బీపీ, షుగర్ రెండింటికీ పనిచేయడంలో కరివేపాకులు కూడా ఎంతో మేలు చేస్తాయి. కరివేపాకులను మనం నిత్యం కూరల్లో వేస్తుంటాం. కానీ కరివేపాకులు డయాబెటిస్‌ను తగ్గించడంతోపాటు బీపీని నియంత్రణలో ఉంచగలవు. రోజూ 10 కరివేపాకులను ఉదయం పరగడుపునే నేరుగా అలాగే తింటుండాలి. లేదా వాటి రసాన్ని తీసి అయినా తాగవచ్చు. కరివేపాకుల పొడిని నీరు లేదా మజ్జిగలో కలిపి తాగుతున్నా కూడా ఫలితం ఉంటుంది. కరివేపాకులను రోజూ తినడం వల్ల బీపీ తగ్గుతుంది. షుగర్ లెవల్స్ ను నియంత్రణలో ఉంచవచ్చు. అలాగే ఈ ఆకులతో ఇంకా అనేక ఇతర లాభాలు కూడా కలుగుతాయి. వీటిని తినడం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మలబద్ధకం తగ్గుతుంది. అజీర్తి నుంచి బయట పడవచ్చు. గ్యాస్ ఉండదు. శరీరానికి ఐరన్ లభిస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఇలా కరివేపాకులతో ఇతర లాభాలను కూడా పొందవచ్చు.

**వేపాకులు..**

డయాబెటిస్, బీపీని నియంత్రించడంలో వేపాకులు కూడా అద్భుతంగానే పనిచేస్తాయి. ఉదయం పరగడుపునే 1 టీస్పూన్ వేపాకుల రసాన్ని తాగాలి. లేదా వేపాకులను 3, 4 తీసుకుని కడిగి నేరుగా కూడా తినవచ్చు. వేపాకులను నీటిలో వేసి మరిగించి కూడా తాగవచ్చు. వేపాకులను తినడం వల్ల రక్తం శుద్ధి అవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. రక్తసరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. వేపాకులను తింటుంటే షుగర్ లెవల్స్‌ను సైతం తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ ఉన్నవారికి ఈ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకులను తింటే షుగర్ లెవల్స్ తగ్గడంతోపాటు షుగర్ కారణంగా వచ్చే ఇతర వ్యాధులను సైతం తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా చర్మ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. చర్మంపై ఉండే గాయాలు, పుండ్లు మానుతాయి. ఇక వేపాకులను తినడం వల్ల పలు ఇతర లాభాలు కూడా కలుగుతాయి. వీటిని తింటుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా గ్యాస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఆయా ఆకులను రోజూ తింటుంటే బీపీ, షుగర్ లు రెండింటికీ కామన్‌గా పనిచేస్తాయి. దీంతో ఎంతో ఉపయోగం ఉంటుంది.

# పంచాయితీ విన్నర్ కాంగ్రెస్

**హైదరాబాద్, డిసెంబర్ 18, పెన్ పవర్:** తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజేతగా నిలిచింది. 12వేలకుపైగా పంచాయతీల్లో సర్పంచ్ పదవులు, వార్డు సభ్యుల పదవుల కోసం ఎన్నికలు జరిగాయి. అనేక సవాళ్ల మధ్య కాంగ్రెస్ పార్టీ భారీ విజయాలు సాధించింది. 55 శాతం వరకూ పంచాయతీల్లో అంటే దాదాపుగా 7వేలకుపైగా పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు విజయం సాధించారు. మరో ఆరేడు వందల పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ రెబల్స్ గెలిచారు. వారంతా కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ అనుకోవచ్చు. బీఆర్ఎస్ పార్టీ..కాంగ్రెస్ సాధించిన పంచాయతీల్లో సగం సాధించింది. బీజేపీ మరీ తీసికట్టుగా ఏమీ లేదు. పర్వాలేదనుకునే స్థాయిలోనే పంచాయతీలను సాధించింది. అంతిమంగా కాంగ్రెస్ పార్టీ విన్నర్ గా నిలిచింది.జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో వచ్చిన విజయంతో ధైర్యం తెచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలను వెంటనే నిర్వహించేసింది. బీసీ రిజర్వేషన్ల అంశం పెద్దగా ఎన్నికల్లో టాపిక్ కాకుండా ఎన్నికలు జరిపించేసింది. నిజానికి స్థానిక ఎన్నికలు బీసీ రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే నిర్వహిస్తామని గతంలో వాగ్దానాలు చేశారు. అలాంటి అవకాశం లేదని తేలడంతో కోర్టుకు ఇచ్చిన మాట ప్రకారం పంచాయతీ ఎన్నికలు నిర్వహించారు. భారీగా అధికార వ్యతిరేకత ఉందని జరిగిన ప్రచారం మాత్రమే కాదు.. యూరియా సమస్య సహా చాలా అంశాలు కాంగ్రెస్ కు ఇబ్బందికరంగా మారాయి. పొరపాటున గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎక్కువ పంచాయతీలు సాధిస్తే అది భవిష్యత్ లో చాలా ఇబ్బందికరం అయ్యేది . కానీ కాంగ్రెస్ ఆ గండాన్ని గట్టెక్కింది.భారత రాష్ట్ర సమితి క్యాడర్ చేతులు ఎత్తేయకపోవడం ఆ పార్టీ పెద్దల్ని సంతృప్తి పరిచిందని అనుకోవాలి. అధికారంలో లేకపోతే పనులు చేయించుకోలేమన్న కారణం చెప్పి బలమైన గ్రామ స్థాయి నేతలంతా పార్టీ మారిపోయి ఉంటే బీఆర్ఎస్ పార్టీ పరువు పోయేది. కానీ మెజార్టీ నేతలు పార్టీ మారలేదు. గ్రామాల్లో రెండు వర్గాలు బలంగా ఉండటం దీనికి కారణం. ఇలాంటి పరిస్థితితో బీఆర్ఎస్ మద్దతుదారులు గట్టిగా పోరాడారు. బలమైన నేతలు ఉన్న చోట.. బీఆర్ఎస్ నేతలు తమ సర్పంచ్ అభ్యర్థులకు ఆర్థికంగా కూడా సాయం అందించారు. ఇది కలసి వచ్చింది. ఎలా చూసినా.. భారత రాష్ట్ర సమితి జావ కారిపోలేదు. గట్టిగానే పోరాడి నిలబడింది. ఇది రాబోయే రోజుల్లో పోరాటానికి సరిపోతుంది.గ్రామ స్థాయిలో ఎప్పుడూ బలంగా లేని బీజేపీ ఈ సారి కొన్ని జిల్లాల్లో మంచి ఫలితాలు చూపించింది. బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి ఉన్న నిర్మల్ జిల్లాలో ఇతర పార్టీల కన్నా ఎక్కువ సీట్లు సాధించింది. అలాగే ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ వంటి చోట్ల ఏకపక్షంగా కాకపోయినా కొన్ని మంచి ఫలితాలు సాధించారు. ఐదారు వందల పంచాయతీల్లో బీజేపీ మద్దతుదారులు అయిన సర్పంచ్‌ల విజయం సాధించారంటే చిన్న విషయం కాదు. కానీ బీజేపీ ఇచ్చుకున్న హైప్‌కు.. ఆ తర్వాత వచ్చిన ఫలితాలకు మాత్రం



పొంతన లేదు.మొత్తంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయిలోనూ విజేతగా నిలిచింది. రెండేళ్ల పాలన తర్వాత జరిగిన ఈ ఎన్నికలు ఆ పార్టీ నాయకత్వానికి మోరల్ సపోర్టుగా ఉంటాయి. రేవంత్ రెడ్డి స్థానానికి మరింత బలం చేకూర్చాయి.

**విజయం వెనుక వ్యూహం- సీఎం ఇమేజ్, సమన్వయం**

పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘన విజయానికి కేవలం ప్రభుత్వ పాలన మాత్రమే కారణం కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత ఇమేజ్ కూడా దోహదపడిందని గాంధీ భవన్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సీఎం నాయకత్వానికి తోడు, మంత్రులు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య ఉన్న పటిష్టమైన సమన్వయమే ఈ మంచి ఫలితాలను సాధించి పెట్టిందని పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ముఖ్యమంత్రి పరిపాలన విధానానికి పల్లె ప్రాంతాల ప్రజలు పట్టం కట్టిన విషయం ఈ ఫలితాల ద్వారా స్పష్టమవుతోందని నాయకులు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామీణ ప్రాంతాల్లో అధికారాన్ని కెలుచుకోవడానికి ప్రధానంగా సంక్షేమ పథకాలే బాసటగా నిలిచాయని అభిప్రాయం బలంగా పార్టీలో వ్యక్తమవుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, పేద ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చే పథకాలను అమలు చేయడం ప్రజలను కాంగ్రెస్ వైపు మొగ్గు చూపించింది. ముఖ్యంగా పేదలకు సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు వంటి ప్రతిష్టాత్మక పథకాలు, వీటితోపాటు రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా, సన్న ధాన్యానికి ఐదు వందల రూపాయల బోనస్ వంటి వ్యవసాయ అనుకూల విధానాలు అలాగే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి పథకాలు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా ఓటర్లను ప్రభావితం చేశాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఈ పథకాల ద్వారా ప్రజల్లో విశ్వాసం పెరిగి, పంచాయతీల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ ఖాతాలో చేరాయని అంటున్నారు.ఒకట్రెండు జిల్లాల్లో మినహా రాష్ట్రంలోని అన్ని గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ ఆధిక్యం సాధించడం ద్వారా కాంగ్రెస్ తన పట్టును బలంగా రుజువు చేసుకుంది. ఈ విజయం పల్లె ప్రాంతాల్లో కాంగ్రెస్ గట్టిగా పాగా వేయగలిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీపై విమర్శలు చేసింది. ఆ రెండు పార్టీలు కలిసినప్పటికీ 30 శాతం సీట్లు దక్కలేదని ఇది ప్రతిపక్షాలపై ప్రజలకు విశ్వాసం లేదని చెప్పడానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు విశ్లేషిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన స్వతంత్ర అభ్యర్థులపై కాంగ్రెస్ తన విశ్లేషణ వినిపిస్తోంది. స్వతంత్రంగా గెలిచిన వారిలో 90 శాతం మంది కాంగ్రెస్ పార్టీ వాళ్లేనని అంటోంది. రెండు వేలకుపైగా గ్రామాల్లో రెబెల్స్ పోటీ చేశారని,గ్రామీణ ప్రాంతాల్లో వారికి ఉన్న ప్రజాదరణకు ఇదే నిదర్శనమని అంటున్నారు. ప్రస్తుతం గెలిచిన ఈ స్వతంత్రుల్లో ఎక్కువ మంది కాంగ్రెస్ గూటికి వస్తారని చెబుతోంది. వారి రాకతో 75 శాతానికిపైగా పంచాయతీలు తమ పార్టీవే అవుతాయని అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగామను ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు చేస్తున్న కృషి, అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా మంత్రివర్గం పని చేస్తుండటం కూడా ఈ విజయానికి కారణాలని టీపీసీసీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

# కమలంలో లీక వీరులు ఎవరు...

**హైదరాబాద్, డిసెంబర్ 18 పెన్ పవర్:** "మోదీతో విందులో జరిగిన చర్చల్ని బయటపెట్టిన వారెవరు?. మోదీ బయటకు చెప్పవద్దనిచెప్పారు?. బయటకు చెప్పిన వారిపై చర్యలు తీసుకుంటాం"..అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియా చిట్ చాట్ లో ఆవేశపడ్డారు. ఆయన అలా అన్నారు కానీ ఆ సమావేశంలో మోదీ ఎం చెప్పారో ఆయన కూడా ఈ మీడియా చిట్ చాట్ లో చెప్పారు. ఒడిషాలో బలమైన నేతలు లేరు కానీ పార్టీ అధికారంలోకి వచ్చింది. తెలంగాణలో అలా కలసి కట్టుగా ప్రయత్నించాలని చెప్పారు. కానీ తెలంగాణ నేతలు ఏం చేస్తున్నారు?. చివరికి మోదీతో సమావేశం వివరాలు లీక్ అయ్యాయని అంతర్గత రాజకీయాలు చేసుకుంటున్నారు. తెలంగాణలో అలా కలసి కట్టుగా ప్రయత్నించాలని చెప్పారు. కానీ తెలంగాణ నేతలు ఏం చేస్తున్నారు?. చివరికి మోదీతో సమావేశం వివరాలు లీక్ అయ్యాయని అంతర్గత రాజకీయాలు చేసుకుంటున్నారు.తెలంగాణ బీజేపీ రాను రాను కుంచించించుకుపోతోంది. దానికి పంచాయతీ ఎన్నికల ఫలితాలే నిదర్శనంగా కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ తో లోపాయికారీ ఒప్పందాలు చేసుకున్న చోట ఆ పార్టీకి మంచి ఫలితాలు వస్తున్నాయి. కానీ తమ పార్టీ ప్రజా ప్రతినిధులు ఉన్న చోట కూడా భారీ విజయాలు దక్కించుకోలేకపోతోంది. ఎనిమిది మంది ఎంపీలు ఉన్నారు. వారంతా మంచి మెజార్టీలతో గెలిచారు. కానీ పంచాయతీ ఎన్నికలను పట్టించుకోవడం లేదు. ఈటల రాజేందర్ మల్కాజిగిరి కన్నా హుజూరాబాద్ పైనే ఎక్కువ దృష్టి పెడుతున్నారు. ఇతర ఎంపీలూ అంతే.ఎవరికి పదవి ఇస్తే ఎవరు అసంతృప్తికి గురవుతారోనన్న ఉద్దేశంతో అందర్నీసమానంగా ఉంచుతూ.. ప్రధాన పదవులకు పెద్దగా పోటీ పడని రామచంద్రరావును అధ్యక్షుడిగా నియమించారు. కానీ ఈ నియామకాన్ని బీజేపీ నేతలు వేరేగా తీసుకున్నారు. అసలు పని చేయడం మానేసారు. కొంత మంది అడ్వాంటేజ్ గా తీసుకున్నారు. తెలంగాణ బీజేపీలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్ తో పాటు డీకే అరుణ, రఘునందన్ రావు లాంటి వాళ్లు ఉన్నారు. అందరూ ఎప్పుడూ ఒక్క మాట మీద లేరు. ఎవరి రాజకీయాలు వారు చేస్తున్నారు. వీరిలో ఎవరికైనా అధ్యక్ష పదవి వచ్చి ఉంటే పరిస్థితి ఇంకా



ఘోరంగా ఉండేది. ఇప్పుడు రామచంద్రరావు చెప్పిన మాట వినరు. పార్టీ తరపున పోరాటం చేయరు. దీంతో హైకమాండ్ రామచంద్రరావు నియామకంలో చేసిన ప్రయోగం రివర్స్ అయినట్లయింది.బండి సంజయ్ నాయకత్వం ఉన్నప్పుడు ఆ పార్టీ పరిస్థితి మెరుగ్గానే ఉండేది. కానీ ఆయన ఎదుగుదల చాలా మందికి నచ్చలేదు. అందుకే నియంత్రించారు. చివరికి ఇప్పుడు అటూ ఇటూ కాకుండా అయిపోయింది. అటు ఈటలను ప్రోత్సహిస్తే బండి సంజయ్ ఒప్పుకోరు. బండి సంజయ్ ను ప్రోత్సహిస్తే ఈటల, కిషన్ రెడ్డి అంగీకరించరు. పార్టీ నేతల మధ్య ఏ మాత్రం సరిపడని ఈ రాజకీయాన్ని మోదీ ఎంతో కాలం సహించే అవకాశం లేదు. పార్టీ పరిస్థితి మెరుగుపడకపోతే ఆయన కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

**విషయాలను బయటపెట్టింది ఎవరనేది మిస్టరీ..**

మోదీతో తెలంగాణ ఎంపీల భేటీకి సంబంధించిన వివరాలు బయటకు రావడంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సీరియస్ అయ్యారు. భేటీ వివరాలను లీకు చేసినోళ్లు మెంటల్‌గాళ్లు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశ వివరాలను బయటకు చెప్పొద్దని స్వయంగా మోదీ ఆదేశించినా పట్టించుకోకపోవడం విచారకరం అంటూ మీడియాతో చిట్‌చాట్‌లో అన్నారు. లీకులు ఇచ్చిన ఎంపీలెవరో మీడియా ప్రతినిధులు చెప్తే.. వారిపై చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఐతే ఇక్కడే కొత్త చర్చ జరుగుతోంది. మోదీతో మీటింగ్ వివరాలు బయటపెట్టిన వాళ్లను మెంటల్‌గాళ్లు అంటూ కిషన్ రెడ్డి సంభోదించారంటే.. విషయం ఎంత సీరియస్సో.. జాతీయ నాయకత్వం ఎలాంటి తీరుతో ఉందో అర్థం అవుతుందనే చర్చ..

సొంత పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది.ఇదంతా ఎలా ఉన్నా.. మోదీ సమావేశ విషయాలను బయటపెట్టింది ఎవరనేది మిస్టరీగా మారింది. ప్రధానితో సమావేశం అయిన వారిలో.. తెలంగాణతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ ఎంపీలు కూడా ఉన్నారు. ఇందులో సమావేశ వివరాలను బయటపెట్టాల్సిన అవసరం ఎవరికి ఉందన్న దానిపై ఆరా తీస్తున్నారని తెలుస్తోంది. కర్ణాటక, కేరళ ఎంపీలకు.. తెలుగు రాష్ట్రాల్లో మీడియా ప్రతినిధులతో పెద్దగా పరిచయం ఉండే అవకాశం లేదు. దీంతో తెలుగు రాష్ట్రాల ఎంపీలే.. ఈ విషయాలను బయటపెట్టి ఉంటారనే డిస్కషన్ నడుస్తోంది. దీంతో లీకు వీరుడు ఎవరనేది తెలుసుకునే ప్రయత్నంలో బీజేపీ నేతలు ఉన్నారట. మరి అది ఎవరో తెలిస్తే.. అసలు విషయం తేలితే.. ఎలాంటి చర్యలు ఉంటాయనేది హాట్‌టాపిక్‌గా మారింది.

## తిరుమలలో రాజకీయ నేతల ఫ్లెక్సీలు చర్యలకు ఉపక్రమించిన టీటీడీ

**తిరుమల: పెన్ పవర్:** తమిళనాడుకు చెందిన కొందరు వ్యక్తులు శ్రీవారి ఆలయ పరిసరాల్లో రాజకీయ నాయకుల ఫోటోలతో ఉన్న ఫ్లెక్సీ బ్యానర్ ను టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా ప్రదర్శించినట్లు మా దృష్టికి వచ్చింది. ఆ బ్యానర్ ను ప్రదర్శించడమే కాకుండా రీల్స్ తీసి సోషియల్ మీడియాలో పోస్ట్ చేసినట్లు తెలిసింది. సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టీటీడీ తెలియజేస్తోంది.

## హెల్మెట్స్ లేకుండా బైక్ నడిపిన వారికి చలానాలు

**పల్నాడు: పెన్ పవర్:** పల్నాడు జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. అనిల్కుమార్ తన సిబ్బందితో కలిసి బుధవారం రాత్రి చిలకలురిపేట రూరల్ రామచంద్రాపురం గ్రామ పరిధిలోని ఫ్లైఓవర్ క్రింద ట్రాఫిక్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా మోటార్సైకిళ్లు నడిపిన 20 మందికి చలానాలు విధించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించి అవగాహన కల్పిస్తూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలని ఎస్ఐ అనిల్కుమార్ సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే మోటార్ వాహన చట్టం ప్రకారం జరిమానా విధించబడుతుందని ఆయన అన్నారు.

## మైలార్ దేవ్ పల్లి లో రెచ్చి పోయిన రౌడీ షీటర్

**అర్ధరాత్రి వట్టే పల్లి మహమూదా హెూటల్ వద్ద హంగామా**

**రంగారెడ్డి: పెన్ పవర్:** మైలార్ దేవ్ పల్లి లో రౌడీ షీటర్ సయ్యద్ సోహెల్ రెచ్చిపోయాడు. బుధవారం అర్ధరాత్రి వట్టే పల్లి మహమూదా హెూటల్ వద్ద హంగామా చేసాడు. జమీల్ అనే వ్యక్తి పై కత్తి తో విచక్షనారహితంగా దాడి చేసాడు. దాంతో స్థానికులు ఒక్కసారిగా భయబ్రాంతులకు గురైయారు. దాడిలో గాయపడ్డ జమీల్ ను హుటాహుటిన ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అతడి పిరిస్థితి విషమంగా వుంది. మైలార్ దేవ్ పల్లి పోలీసులు . కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రౌడీ షీటర్ సయ్యద్ సోహెల్ కు జమీల్ కు మద్య పాతకక్షలు వున్నట్లు సమాచారం.

## సూక్మా జిల్లాలో ఎదురు కాల్పులు



**ములుగు: పెన్ పవర్:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా గొల్లపల్లి అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం నుండి ఎదురు కాల్పులు జరుగుతున్నా యి,భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోలు మృతి చెందినట్లు తెలిసింది, మృతులు మహిళ ఉన్నట్టు సమాచారం.ఘటనా స్థలం నుంచి భారీగా మందు గుండు సామాగ్రి, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఇరుపక్షాల మధ్య ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి, ఈ సంఘటన సంబంధించిన మరింత సమాచారం తెలియవలసి ఉంది.

## లారీలు ఢీకొన్న ఘటనలో వ్యక్తి స్పాట్ డెడ్

**హైదరాబాద్ పెన్ పవర్:** విసన్నపేటలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ముందుగా వెళుతున్న స్కూటీని ఒక లారీ ఢీకొంది.అదే లారీని వెనకనుండి మరో లారీ ఢీకొంది, ఆ వెనుకున్న స్కూల్ బస్ ముందరున్న లారీలను ఢీ- కొనడంతో విద్యార్థులకు తృటిలో ప్రాణాపాయం తప్పింది. మృతి చెందిన వ్యక్తి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మహాదేవ గురుదేవ్ (26)గా గుర్తించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

## హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం పర్యటన




**హుస్నాబాద్: పెన్ పవర్:** మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం నాడు హుస్నాబాద్ పట్టణంలో స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి బైక్ నడుపుతూ మున్సిపాలిటీ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలిచారు. ముందుగా అంబేద్కర్ భవన్ ను పరిశీలించారు.. అక్కడ జరుగుతున్న సీసీ రోడ్లు డ్రైనేజీ పనులను పర్యవేక్షించి ఇప్పటికే పట్టణంలో శంకుస్థాపన చేసుకున్న రోడ్లు ,డ్రైనేజీ లు ,కమ్యూనిటీ హాల్ లు, జంక్షన్ ల అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగిందిఅభివృద్ధి పనులపై మున్సిపల్ కమిషనర్,ఇతర అధికారులకు పలు సూచనలు చేసారు.పెండింగ్ పనులు వేగవంతం చేయాలని సూచించి .. ఇంకా పట్టణంలో ఎక్కడెక్కడ రోడ్లు ,డ్రైనేజీ పనులు అవసరమున్నాయో ఆరా తీసారు. స్థానిక ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకుని ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు,జంక్షన్ ల సుందరీకరణ పనుల పై ఆరా తీసారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ నీ రాష్ట్రంలో ఆదర్శంగా ఉండేలా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని మంత్రి అన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

## మూడో డిస్కం రెడీ

**హైదరాబాద్, డిసెంబర్ 18 పెన్ పవర్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరచడానికి, పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి మూడో డిస్కం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే ఉన్న రెండు డిస్కంలపై భారాన్ని తగ్గించి, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే దీని లక్ష్యం. ఈ కొత్త డిస్కం ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని సంస్కరించడంలో సహాయపడుతుంది. త్వరలోనే ఇది ఏర్పాటు కానుందని సమాచారం.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర అభివృద్ధికి అనేక సంస్కరణలు, నిర్ణయాలు తీసుకుంటున్న రేవంత్ సర్కార్.. ప్రజల సంక్షేమం కోసం కూడా పలు పథకాలు ప్రారంభించింది. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి పథకాలు అమలు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో తాజాగా రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మూడో డిస్కం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మూడో డిస్కం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం తెలంగాణలో రెండు విద్యుత్ పంపిణీ సంస్థలు ఉన్నాయి. వీటికి తోడుగా.. మూడో డిస్కం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రంలోని విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని అంటున్నారు.ప్రస్తుతం తెలంగాణలో ఉన్న ఈ 2 డిస్కంల పరిధి చాలా ఎక్కువగా ఉండటమే కాక.. విద్యుత్ డిమాండ్ కూడా భారీగా పెరగడం వల్ల ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మార్గదర్శకాలు విడుదల చేసింది. ప్రస్తుతం టీఎస్ఎస్‌పీడీసీఎల్ టీఎస్ఎన్‌పీడీసీఎల్ ద్వారా విద్యుత్ పంపిణీ జరుగుతోంది. త్వరలోనే వీటి సరసన మరో డిస్కం చేరనుంది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. పేదల ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తుతో పాటు.. వ్యవసాయం, ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలకు ఉచిత విద్యుత్ సరఫరా వంటి పథకాలను ప్రవేశపెట్టింది. వీటి వల్ల.. ప్రస్తుతం ఉన్న టీఎస్ఎస్‌పీడీసీఎల్, టీఎస్ఎన్‌పీడీసీఎల్ డిస్కంలపై ఆర్థిక భారం పెరిగింది.దీన్ని తగ్గించడంతోపాటు.. ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని సంస్కరించడం కోసం మూడో డిస్కం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో ఉన్న సదరన్, నార్తర్న్ డిస్కంస్‌తో పాటు త్వరలోనే ఏర్పాటు చేయబోతున్న ఈ కొత్త డిస్కం పనిచేయనుంది. మూడో డిస్కం ఏర్పాటు వల్ల విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఆర్థిక సమస్యలు తగ్గడమే కాక.. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అవకాశం లభిస్తుందని అంటున్నారు.

## పరిషత్ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్




**హైదరాబాద్, డిసెంబర్ 18 పెన్ పవర్:** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల పోరు ముగిసింది. మూడు విడతల్లో ఎన్నికల ప్రక్రియ జరిగింది. చివరి విడత పోలింగ్ బుధవారం పూర్తయింది. అయితే, పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. మూడు విడతల్లోనూ కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులుగా పోటీ చేసిన సర్పంచ్ లు అత్యధిక స్థానాల్లో విజయం సాధించారు. అయితే, ఇదే ఊపులో జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికలనుసైతం నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తికావడంతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. మండల పరిషత్ (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ (జడ్పీటీసీ) ఎన్నికలను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వ భావిస్తుంది. ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ప్రభుత్వానికి చెప్పిందని సమాచారం. దీంతో ఈ నెలాఖరులో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు.. తొలుత మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందట. అన్నీ అనుకూలిస్తే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కంటే ముందే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వంలోని ముఖ్యులు పేర్కొంటున్నట్లు సమాచారం.పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకొని పల్లె ప్రజలు అధికార పార్టీ వైపే ఉన్నారని నిరూపించింది. ఇదే వేడిలో మున్సిపల్ ఎన్నికలను నిర్వహించి పట్టణ ప్రాంత ప్రజలుసైతం కాంగ్రెస్ ప్రభుత్వం వైపే ఉన్నారని స్పష్టం చేయాలని కాంగ్రెస్ పెద్దల ఆలోచనగా ఉన్నట్లు తెలుస్తోంది. అన్నీ కుదిరితే జనవరిలోనే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, పార్టీ పరంగా జరిగే మున్సిపల్ ఎన్నికలకు ముందే బీసీ రిజర్వేషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న అంశంపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.వాస్తవానికి పంచాయతీ ఎన్నికల్లోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఇందుకోసం ప్రత్యేకంగా జీవో 9 జారీ చేసింది. అయితే, మొత్తం రిజర్వేషన్లు 50శాతం మించరాదని, పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక ఎన్నికలను నిర్వహించుకోవచ్చునని కోర్టులు స్పష్టం చేశాయి. దీంతో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను నిలిపివేశాయి. మరోవైపు.. పంచాయతీలకు పాలక వర్గాలు లేకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయే ప్రమాదం ఏర్పడింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పని పరిస్థితుల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లు లేకుండానే పంచాయతీ ఎన్నికలకు వెళ్లింది. అయితే, మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.మున్సిపల్, పరిషత్ ఎన్నికలు పార్టీ గుర్తుపై నిర్వహించే ఎన్నికలు కావడంతో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావాల్సి ఉంటుందని చెబుతున్నారు. ఇప్పటికే రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని కోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో బీసీలకు పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తానికి బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే తొలుత మున్సిపల్, ఆ తరువాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం జనవరి మొదటి వారంలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాల సమాచారం.

# తగ్గని బంగారం జోరు...



**ముంబై, డిసెంబర్ 18, పెన్ పవర్:**
రెండ్రూజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు మళ్లీ పుంజుకొని ఆల్ టైం రికార్డ్ స్థాయి వద్ద కొనసాగుతున్నాయి. నిన్న ఒక్కరోజే భారీగా తులం బంగారంపై రూ.650 పెరగ్గా.. ఇవాళ మళ్లీ అదే సీన్ రిపీట్ అయింది. బుధవారం నుంచి గురువారం మధ్య కూడా బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి.

దీంతో డిసెంబర్ 18 గురువారం ఉదయం ఆరు గంటలకు మార్కెల్‌తో 24 క్యారెట్ల తులం బంగారం రూ. 1,34,520 వద్ద కొనసాగుతుంది. బుధవారం ఉదయం రూ.650 పెరిగిన తర్వాత రూ. 1,34,510 గా ఉన్న తులం బంగారం ధర ఇవాళ ఉదయానికి తులంపై రూ. 10 పెరిగి ప్రస్తుతం రూ. 1,34,520 కొనసాగుతుంది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,23,310 వద్ద కొనసాగుతుంది.

ఇక బంగారం బాటలోనే వెండి కూడా నడుస్తోంది. నిన్న ఒక్క రోజే ఏకంగా కేజీ బంగారంపై రూ.11 వేలు పెరగ్గా.. బుధవారం నుంచి గురువారం మధ్యలో కాస్త స్వలంగా పెరిగి హాల్ టైం హైకి చేరుకున్నాయి. దీంతో దేశీయ మార్కెట్‌లో ప్రస్తుతం కేజీ వెండి ధర రూ.2,08,100గా కొనసాగుతుంది. కాబట్టి దేశ వ్యాప్తంగా పలు నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం

ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,670 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,23,460 వద్ద కొనసాగుతోంది.

ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,520 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,23,310 వద్ద కొనసాగుతోంది.

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,520 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,23,310 వద్ద కొనసాగుతోంది.

విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,520 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,23,310 వద్ద కొనసాగుతోంది.

చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,35,290 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,24,010 వద్ద కొనసాగుతోంది.

బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,520 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,23,310 వద్ద కొనసాగుతోంది.

ఈ బంగారం ధరలు ఇంతలా పెరగడానికి ప్రధాన కారణం డాలర్ విలువ పడిపోవడమని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే డాలర్ విలువ అనేది విలువైన బంగారం, వెండి వంటి లోహాలను ప్రభావితం చేస్తుందట. ఈ కారణంగా బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు ఏర్పడుతాయి. కాబట్టి మీరు బంగారం కొనే ముందు ధరలను తెలుసుకోండి.

# ఇక సర్కారీ మెట్రో..



**హైదరాబాద్, డిసెంబర్ 18, పెన్ పవర్:**
హైదరాబాద్‌లో మెట్రో రైలు సేవలను విస్తరించడంలో భాగంగా మొదటి దశ మెట్రోను స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డి ఎల్ అండ్ టీ కంపెనీ ప్రతినిధులతో కీలక చర్చలు జరిపారు మెట్రో రైలు ఫేజ్ 1లో తమకున్న మొత్తం వాటాను రాష్ట్ర ప్రభుత్వానికి విక్రయించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులు స్పష్టం చేశారు.హైదరాబాద్‌లో మెట్రో హెూల్ సెల్ ఇండియా హైదరాబాద్ దాదాపు 163 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరించేందుకు ఎల్ అండ్ టికి మెట్రోపై ప్రస్తుతం ఉన్న దాదాపు రూ. 13,000 కోట్ల అప్పును రాష్ట్ర ప్రభుత్వం స్వీకరించనుంది. దీంతో పాటు తమ కంపెనీ ఈక్విటీ విలువకు సుమారు రూ. రూ.2,000 కోట్లు వన్-టైం చెల్లింపులను చేపట్టాలని ఎల్ అండ్ టి కంపెనీ ప్రభుత్వానికి ప్రతిపాదించింది. ఈ చెల్లింపు పూర్తి చేసిన వెంటనే మెట్రో మొదటి దశ మొత్తం రాష్ట్ర ప్రభుత్వం అధీనంలోకి వస్తుంది. 2014లో దేశంలో మెట్రో రైలు నెట్‌వర్క్‌లో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్, ప్రస్తుతం తొమ్మిదవ స్థానానికి పడిపోయింది. ఈ నేపథ్యంలోనే గ్రేటర్ సిటీలో ట్రాఫిక్ రద్దీ, ప్రజా రవాణా అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మెట్రోను విస్తరించే ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఫేజ్ 2ఏ, 2బి విస్తరణలో భాగంగా ఎనిమిది కొత్త మెట్రో లైన్ల ప్రతిపాదనలను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. దాదాపు 163 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన మెట్రో విస్తరణ ప్రతిపాదనలన్నీ కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.ఇప్పటికే పలు మార్లు సమావేశాలు నిర్వహించిన కేంద్రం ప్రైవేటు భాగస్వామ్యంతో నడుస్తున్న ఫేజ్ 1 మెట్రోకు, ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన ఫేజ్ 2 విస్తరణకు సంయుక్త కార్యాచరణ అవసరమని సూచించింది. అందుకు వీలుగా ఒప్పందం కావాలని కేంద్రం స్పష్టం చేసింది. ఫేజ్ 2లో కూడా ఎల్ అండ్ టి భాగస్వామ్యం ఉండాల్సి ఉంటుందని కేంద్రం సూచించింది. కేంద్రం అభ్యంతరాల నేపథ్యంలో నెలకొన్న ప్రతిష్టంభనను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు.ఆర్థిక ఒప్పందాలు, చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియ పూర్తి ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ, మెట్రో ఫేజ్ 2లోనూ ఎల్ అండ్ టి భాగస్వామ్యం పంచుకుంటే బాగుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగినంత ప్రాధాన్యతనిస్తుందని సిఎం తెలిపారు. ఫేజ్ 1, ఫేజ్ 2 కారిడార్ల మధ్య సంయుక్త కార్యాచరణకు కచ్చితమైన ఒప్పందం అవసరమని ముఖ్యమంత్రి సూచించారు. ఈ ఒప్పందం కుదిరితేనే విస్తరించే రైలు కార్యకలాపాలు సజావుగా సాగుతాయని, ఆదాయ వ్యయాల భాగస్వామ్యంలో స్పష్టత ఉంటుందని సిఎం అన్నారు. రవాణా సంబంధిత వ్యాపారం నుంచి కంపెనీ తప్పుకున్నందు వల్ల కంపెనీ ఈక్విటీ భాగస్వామిగా ఉండలేదని ఎల్ అండ్ టి సీఎండీ అన్నారు. 2002 జులై 22న కుదిరిన రాయితీ ఒప్పందం ప్రకారం ప్రభుత్వం అంగీకరించిన రూ. 3,000 కోట్ల వడ్డీ లేని రుణంలో రూ.2,100 కోట్లు బకాయి ఉందని ఆయన గుర్తు చేశారు. చర్చల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్ 1 మెట్రో ప్రాజెక్టును స్వాధీనం చేసుకోవడానికి సూత్రప్రాయంగా అంగీకరించింది. ఆర్థిక ఒప్పందాలు, చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో మెట్రో రెండో దశ విస్తరణ వేగవంతమవుతుందని, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనుమతులు, ఆమోదం తొందరగా వచ్చే అవకాశముందని సిఎం రేవంత్ అభిప్రాయపడ్డారు

# మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ



**అదిలాబాద్, డిసెంబర్ 18 పెన్ పవర్:**
కేంద్రం ఆపరేషన్ కగార్ నిర్వహిస్తున్న క్రమంలో గత కొద్ది రోజులుగా ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దుల్లో పెద్ద మొత్తంలో మావోయిస్టులు లొంగుబాటులకు సిద్ధమవుతున్నారు. పలుచోట్ల ఎన్కౌంటర్లు జరగ్గా, ఇటీవల ఓ పక్కా మావోల లేఖ కలకలం రేపింది. ఈ తరుణంలోనే తాజాగా తెలంగాణలోని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 16మంది మావోయిస్టులను అరెస్టు చేసినట్టు తెలుస్తోంది. అయితే సోమవారం రాత్రి పూట సమాచారం తెలుసుకొని ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ఆధ్వర్యంలో వారిని హైదరాబాద్ డిజిపి కార్యాలయానికి వేకువ జామున తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. వీరంతా ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బస్తర్ ఏరియా నుంచి వచ్చి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ)లో ఓ ఇంట్లో 16 మంది మావోయిస్టులు ఉన్నట్లు తెలుసుకొని సోమవారం రాత్రి కూంబింగ్ నిర్వహించిన పోలీసులు 16 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. ఛతీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులపై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో మావోలు వారి స్థావరాలను మారుస్తున్నారు. పోలీస్ నిఘా విభాగం సమాచారంతో ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, స్పెషల్ పార్టీ పోలీసులు సిర్పూర్ (యు)లో సోమవారం రాత్రి 16మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ వారిలో 9 మంది మహిళలు ఉండగా 7 పురుషులు ఉన్నట్లు తెలిసింది. ఇందులో ముఖ్యంగా మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ ఉన్నట్లు సమాచారం. డిస్ట్రిక్ట్ కమాండెంట్ మెంబర్స్ స్థాయి కేడర్స్ వారు నలుగురు ఉన్నట్లు తెలుస్తోంది. పట్టుపడ్డ వారిని సోమవారం రాత్రికి రాత్రే హైదరాబాద్‌లోని డిజిపి కార్యాలయానికి తరలించినట్లు తెలిసింది. ఒకట్రెండు రోజుల్లో డిజిపి కార్యాలయంలో ఈ విషయాన్ని మీడియా ముందు ప్రకటించే అవకాశం ఉంది.

# క్షేత్ర స్థాయిపై జనసేన దృష్టి...

**ఏలూరు, డిసెంబర్ 18, పెన్ పవర్:**
జనసేన సంచలన నిర్ణయాలను తీసుకుంటోంది. గతానికి భిన్నంగా వ్యవహరిస్తోంది. క్షేత్రస్థాయి నుంచి బలపడాలని చూస్తోంది. జనసేన ఆవిర్భవించి పుష్కరకాలం అవుతోంది. 2014 ఎన్నికల నాటికి జనసేన ప్రకటన చేశారు పవన్ కళ్యాణ్. అయితే అప్పటికప్పుడు ఎన్నికల్లో పోటీ చేయడం సాహసం అని భావించిన ఆయన రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి, కేంద్రంలో బిజెపికి మద్దతు తెలిపారు. అయితే అలా ఈ పదేళ్లలో తొలుత అపజయాలు, ఆ తరువాత ఇప్పుడు ప్రభుత్వంలో కీలక భాగస్వామ్యం లభించింది. అయితే ఈ మొత్తం పరిణామ క్రమంలో ఆ పార్టీ క్షేత్రస్థాయిలో బలపడే ప్రయత్నం చేయలేదు. ఇప్పుడు ఆ ప్రయత్నంలో ఉంది జనసేన. వార్డు, గ్రామ, పంచాయితీ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనుంది. ఇప్పటివరకు ఉన్న అన్ని కమిటీలను రద్దు చేసింది.ప్రస్తుతం జనసేన కార్యదర్శిగా రామ్ తాళ్లూరి ఉన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు ఈ రాష్ట్రానికి డిప్యూటీ సీఎం గా ఉండగా మరో ఇద్దరు మంత్రులుగా ఉన్నారు. 21 మంది ఎమ్మెల్యేలతో పాటు ఇద్దరు ఎంపీలు, ఎమ్మెల్సీలు సైతం కొనసాగుతున్నారు. అయితే ఇప్పుడు ఉన్నఫలంగా ఉన్న కమిటీలను రద్దు చేసింది జనసేన. మొన్ననే ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పిన సంగతి తెలిసిందే. అందుకే ఇప్పుడు ఉన్న కమిటీలను రద్దు చేసినట్లు తెలుస్తోంది. పార్టీ ఆవిర్భావం నుంచి వెంట నడిచిన వారికి ఈ కమిటీల్లో ప్రాధాన్యం ఇవ్వనన్నారు. కొత్తవారికి సైతం చోట్టిచ్చే ఛాన్స్ కనిపిస్తోంది.జనసేన నాయకత్వం పై ఒక విమర్శ ఉండేది. క్షేత్రస్థాయిలో గ్రౌండ్ లెవెల్ నుంచి పార్టీని బలోపేతం చేసే చర్యలు చేపట్టడం లేదన్న అపవాదు ఉండేది. ఎంతవరకు పై స్థాయిలో ముందుకెళ్లడమే తప్ప కిందిస్థాయిలో పట్టించుకోవడంలేదని పవన్ కళ్యాణ్ పై ఎక్కువ మంది ఆవేదనతో ఉండేవారు. కానీ ఇప్పుడు గ్రౌండ్ లెవెల్ నుంచి పార్టీని బలోపేతం చేసే పనిలో పడ్డారు. ప్రతి వార్డుకు ఇన్చార్జి తో పాటు గ్రామ కమిటీలను సైతం ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యంగా ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీలను నియమించడం ద్వారా జనసేనకు స్పష్టమైన బలం ఉంచుకునేలా చూస్తున్నారు. గడిచిన ఎన్నికల్లో జనసేనకు ఓట్ల పరంగా మెరుగైన శాతం దక్కింది. సీట్ల పరంగా కూడా శతశాతం విజయం దక్కించుకుంది. అందుకే ఈసారి ఓట్లు పెరగాలి.. సీట్లు పెరగాలని ఆలోచన చేసి కమిటీలను ఏర్పాటు చేసినట్లు స్పష్టం అవుతోంది.



**టార్గెట్ జగన్ కంటిన్యూ....**
పవన్.. ప్రసంగాలతో రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకమైన మార్క్ క్రియేట్ చేసుకున్నారు. జనసేన ఆవిర్భావం నుంచి ఇప్పుడు డిప్యూటీ సీఎం వరకు.. ప్రసంగం ఏదైనా సరే.. ఎప్పుడైనా సరే.. సూటిగా, సుత్తిలేకుండా.. కౌంటర్‌కు ఎన్‌కౌంటర్ అన్నట్లుగా ఆయన మాటలు వినిపిస్తుంటాయ్. ఇప్పుడు కూడా అలానే వినిపిస్తున్నాయ్. ప్రత్యర్థి పార్టీకి కౌంటర్‌లు ఇవ్వడమే కాదు.. కూటమి పార్టీల ఐక్యతపై జరుగుతున్న ప్రచారానికి తన మార్క్ ఆన్సర్లు ఇస్తున్నారు పవన్. వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ మరింత ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు కనిపిస్తున్నారా అంటే.. వరుస పరిణామాలు అవును అనేలా అనిపిస్తున్నాయనే చర్చ జరుగుతోంది. పవన్ ప్రతీ ప్రసంగంలోనూ.. ఆచితూచి మాటలు, స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్.కొత్తగా ఎంపికైన పోలీసు కానిస్టేబుళ్లకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. ఐతే అక్కడ ఆయన మాట్లాడిన మాటలు.. రాజకీయంగానే కాదు.. పరిపాలనా పరంగానూ ఆసక్తి రేపుతున్నాయ్. పోలీసు వ్యవస్థను బెదిరించే ధోరణిని కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని పవన్ అన్నారు. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు ఎవరిపైనా ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు అధికారులపై జగన్ చేసిన వ్యాఖ్యలను హైలైట్ చేస్తూ.. అలాంటి ప్రకటనలను ప్రభుత్వం నిశితంగా గమనిస్తుందని పవన్ స్పష్టం చేశారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులకు ఎలాంటి సమస్య వచ్చినా కూటమి సర్కార్ అండగా ఉంటుందన్న భరోసా ఇచ్చారు. దీంతో ఇప్పుడు కొత్త చర్చ స్టార్ట్ అయింది. అంటే.. జగన్ ప్రతీ మాటను పవన్ సునిశితంగా పరిశీలిస్తున్నారా.. ఎప్పటికప్పుడు కౌంటర్ ఇస్తూ కంట్రోల్ చేసే ప్రయత్నం చేస్తున్నారా అనే చర్చ జరుగుతోంది.జగన్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇవ్వడమే కాదు.. పవన్ ప్రసంగాన్ని చూసినప్పుడు కొన్ని ఆసక్తికర అంశాలు కనిపిస్తున్నాయ్. సీఎం చంద్రబాబుతో పాటు.. మంత్రి నారా లోకేశ్‌ను కూడా ఈ మధ్య తన ప్రసంగాల్లో ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు పవన్. ప్రభుత్వానికి అన్ని జిల్లాలు ఒక్కటేనని.. ఐతే ముఖ్యమంత్రికి ఎంత ప్రేమ లేకపోతే సత్యసాయి జిల్లాకు పరిశ్రమలు తెచ్చారు.. ఎంత అభిమానం లేకపోతే ప్రకాశం జిల్లాకు %జీజీవీ% ప్రాజెక్టు ఇచ్చారంటూ చంద్రబాబు తీరును ప్రశంసించారు. అదే సమయంలో మంత్రి లోకేశ్ ప్రస్తావన తీసుకువచ్చారు. పండుగ వాతావరణంలో నిర్వహించిన వేడుకలో.. లోకేశ్ లేకపోవటం పెద్ద లోటు అంటూ చెప్పుకొచ్చారు. ఇలా ఒక రకంగా కూటమి పార్టీల మధ్య మంచి సఖ్యత ఉంది.. ఒకరికొకరం సహకరించుకుంటున్నాం అనే సంకేతాలను కూడా తన ప్రసంగాల ద్వారా పార్టీ కేడర్‌లోకి పంపుతున్నారు పవన్. మరో పదిహేనేళ్లు కూటమిదే అధికారం అనే మాట విషయంలో ఎంత స్ట్రాంగ్ ఉన్నాననేది కూడా.. తన ప్రసంగాలతో చెప్తున్నారు పవన్.అప్పుడు విపక్ష నేతగా అయినా.. ఇప్పుడు డిప్యూటీ సీఎంగా అయినా.. పవన్ మాటలో వేడి తగ్గలే.. తగ్గేదే లే అని జనసేన కార్యకర్తలు అంటున్నారు. ఇదంతా ఎలా ఉన్నా.. పవన్ కళ్యాణ్ ప్రతి మాటను లెక్కచేసి మాట్లాడుతున్న తీరు స్పష్టంగా కనిపిస్తోంది. కూటమిలోని ప్రధాన నేతల మధ్య ఎలాంటి దూరం ఏర్పడకుండా చూసుకోవాలన్న ఆలోచన ఆయన మాటల్లో ప్రతిబింబిస్తోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. అదే సమయంలో ప్రత్యర్థుల వ్యాఖ్యలపై అప్రమత్తంగా ఉండే వ్యూహం కూడా ఈ ప్రసంగంలో కనిపిస్తోందన్న చర్చ కొనసాగుతోంది.

# స్పీకర్ సరే... ప్రజాకోర్టు ఉందిగా...

**హైదరాబాద్, డిసెంబర్ 18, పెన్ పవర్:**
పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు ఒత్తిడితో స్పీకర్ ప్రసాద్ కుమార్ నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం పడింది. సుప్రీం నిర్ణయించిన గడువు డిసెంబర్ 18 ముంచుకొచ్చిన తరుణంలో ఐదుగురిపై పిటిషన్లు తిరస్కరించారు. మిగిలిన ఐదుగురిలో నలుగురివి కూడా తిరస్కరిస్తారు. ఒక్క దానం నాగేందర్ విషయాన్ని మాత్రం పెండింగ్ పెడతారు. ఆయన పార్టీ మారలేదని చెప్పి తప్పించుకునే అవకాశం లేదు. ఆయన సంగతి పక్కన పెడితే మిగతా 9 మంది ఎమ్మెల్యేలు సేఫ్ అయినట్లేనా అంటే.. చెప్పడం కష్టమే. దానికి కారణం కోల్ కతా హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు.నవంబర్‌లో కోల్ కతా హైకోర్టు బీజేపీ టికెట్‌పై ఎమ్మెల్యేగా గెలిచి తృణమూల్‌లో చేరిన ముకుల్ రాయ్ పై అనర్హతా వేటు వేసింది. మొదట స్పీకర్ వద్ద బీజేపీ అనర్హతా పిటిషన్ వేసింది. రెండేళ్ల పాటు విచారణ చేసిన స్పీకర్ .. పిటిషన్ ను తోసి పుచ్చారు. దీనిపై బీజేపీ హైకోర్టును ఆశ్రయించింది. విచారణ జరిపిన హైకోర్టు స్పీకర్ ఇచ్చిన నిర్ణయాన్ని కూడా రద్దు చేసి.. ముకుల్ రాయ్ పై అనర్హతా వేటు వేసింది. సభా వ్యవహారాల్లో స్పీకర్ నిర్ణయాన్ని హైకోర్టు కొట్టి వేయడానికి అవకాశం ఉందా లేదా అన్నదానిపై రాజ్యాంగపరమైన చర్చలు ఉన్నాయి. కానీ ఇక్కడ తీర్పు వచ్చేసింది. ఇంకా సుప్రీంకోర్టులో సవాల్ చేయలేదు. ముకుల్ రాయ్.. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ గా ఉన్నారు.బెంగాల్‌లో ఒక్క ఎమ్మెల్యే గురించి హైకోర్టు ఇలాంటి తీర్పు వచ్చింది. ఒక్కరైనా పది మంది అయినా కోల్ కతా హైకోర్టు ఇచ్చిన తీర్పు ఇక్కడ కూడా అన్వయిస్తే మాత్రం పది మందిపై అనర్హతా వేటు వేయాలి . బెంగాల్ లో ముకుల్ రాయ్ లానే.. ఇక్కడ పది మంది బీఆర్ఎస్ తరపున గెలిచి కాంగ్రెస్ లో చేరారు. వారిపై అనర్హతా పిటిషన్లను స్పీకర్ తోసి పుచ్చుతున్నారు. కానీ



వారు పార్టీ మారారన్నది మాత్రం బహిరంగసత్యం. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ పీఏసీ చైర్మన్ గా ఉన్నారు. ఇది కూడా బెంగాల్ హైకోర్టు ఇచ్చిన తీర్పుతో సరిపోలింది. అందుకే బీఆర్ఎస్ పార్టీ మరింత ఆత్మవిశ్వాసంతో న్యాయపోరాటం చేయనుంది. ఇది పిరాయింపు ఎమ్మెల్యేలకు మరింత టెన్షన్ పుట్టించే అవకాశం ఉంది.హైకోర్టులో గతంలో కొంత మంది ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు వేసిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఎప్పుడూ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద మాత్రం అలాంటి అనర్హతా వేయలేదు. అఫిడవిట్‌లో తప్పులు ఉన్నాయనో.. మరో కారణంతోనో అనర్హతా వేటు వేశారు. ఏపీలో ఓ ఎమ్మెల్యేపై అనర్హతా వేటు వేసి.. రెండో స్థానంలో ఉన్న అభ్యర్థితో ఎమ్మెల్యేగా ప్రమాణం చేయించారు. ఎక్కడైనా ఉపఎన్నిక పెడతారు కానీ ఇలా రెండో స్థానంలో ఉన్న వారితో ప్రమాణం చేయించడం అరుదు. అదే సమయంలో అనర్హతా చట్టం ప్రకారం స్పీకర్ నిర్ణయమే ఫైనల్. ఆయన చెప్పేదే తీర్పు. కోర్టులు ఈ చట్టాల్లో జోక్యం చేసుకుని తీర్పులు ఇవ్వలేదు. అందుకే ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎంత టెన్షన్ పడినా చివరి విజయం తమదే అవుతుందని గట్టి నమ్మకంతో ఉంటున్నారు. కానీ వారికి వచ్చే రెండు, మూడేళ్లు టెన్షన్ తప్పదని అనుకోవచ్చు.

# భారతి సిమెంట్స్ లీజులు రద్దు

**విజయవాడ, డిసెంబర్ 18, పెన్ పవర్:**
భారతి సిమెంట్స్ లీజులను రద్దు చేసేందుకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. అక్రమాలకు పాల్పడిన అంశాలపై వివరణ కోరింది. పదిహేనురోజుల్లో సమాధానం చెప్పాలని ఆదేశించింది.వారు ఇచ్చే సమాధానాన్ని పరిశీలించి నిర్ణయం ప్రకటిస్తారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా.. చట్టపరంగా ప్రభుత్వాధికారులు ముందుకు వెళ్తున్నారు. భారతి సిమెంట్స్ విషయంలో ల్యాప్స్ అయిపోయిన లీజులను నిబంధనలకు విరుద్ధంగా వ్యవస్థల్ని ఉపయోగించుకుని భారతి సిమెంట్స్ కు కేటాయింపు చేసుకున్నారు. కేంద్రం ఈ విషయాన్ని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించి ఏడాది అయిపోయింది.భారతి సిమెంట్స్ అసలు పేరు భారతి సిమెంట్స్ కాదు. రఘురాం సిమెంట్స్. వైఎస్ సీఎం అయ్యాక దాన్ని జగన్ కొనుగోలు చేశారు. రఘురాం సిమెంట్స్ కంపెనీకే సున్నపురాయి లీజులు ఉన్నాయి. భారతి సిమెంట్స్ గా మారిన తర్వాత ఆ లీజుల్ని కూడా కంపెనీ వాడేసుకుంటోంది.

కేంద్రం గనుల విషయంలో చాలా స్పష్టమైన పాలసీ తీసుకుంది. ఓ కంపెనీ పేరుతో లీజులు తీసుకుని మరొకరు ఆ కంపెనీని టేకోవర్ చేస్తే లీజులు చెల్లవని స్పష్టం చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దరఖాస్తులు చేసుకుని ఉన్నా సరే.. అవి ల్యాప్స్ అవుతాయని స్పష్టం చేసింది. దీంతో భారతి సిమెంట్స్ లీజులు గందరగోళంగా పడ్డాయి. 2017లో ఏపీ ప్రభుత్వం రఘురామ్ సిమెంట్స్ కు ఇచ్చిన ప్రాథమిక అనుమతిని రద్దు చేసింది.

జగన్ అధికారంలోకి వచ్చాక లీజులను మళ్లీ తన కంపెనీ పేరుతో లీజులను పునరుద్ధరించుకునేందుకు ఓ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, అడ్వకేట్ జనరల్ ను పావుగా వాడుకున్నారు. న్యాయసలహా అంటూ లీజుల్ని పునరుద్ధరించేసుకున్నారు. నిబంధనలను అనుసరించాలని హైకోర్టు స్పష్టంగా ఆదేశించింది.

అయినా న్యాయసలహా పేరుతో లీజుల్ని పునరుద్ధరించుకున్నారు. ఎన్నికలకు ముందు 2024 ఫిబ్రవరిలోనే లీజుల్ని పునరుద్ధరిస్తూ జీవోలు జారీ చేశారు. దీనిపై కేంద్రానికి ఫిర్యాదు వెళ్లింది. కేంద్రం విచారణ చేయాలని రాష్ట్రానికి లేఖ రాసింది. అసలు విషయం బయటకు వచ్చింది. భారతి సిమెంట్స్ ను.. ప్రొడక్షన్ ప్రారంభం కాక ముందు 51శాతం వాటాను రెండువేల కోట్లకు వికాట్ అనే కంపెనీకి అమ్మేశారు. కానీ యాజమాన్యం ఇంకా జగన్ కుటుంబం చేతుల్లోనే ఉంది.

## ఇక రయ్ రయ్..టోల్‌గేట్లు ఉండవ్..




**ముంబై, డిసెంబర్ 18, పెన్ పవర్:** వాహనదారులకు ఇది గుడ్ న్యూస్. ఇక మీరు వాహనంపై వెళ్లేటప్పుడు టోల్ గేట్ల దగ్గర ఆగాల్సిన అవసరం లేదు. ఇక రయ్ రయ్ అంటూ నాన్ స్టాప్‌గా దూసుకెళ్లిపోవచ్చు. ప్రస్తుతం ఉన్న ఫాస్టాగ్ సిస్టమ్ ద్వారా కూడా నగదు అవసరం లేకుండా డైరెక్ట్‌గా టోల్ ఫీజు చెల్లించే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. దీని వల్ల టోల్ గేట్ వద్ద వేచిచూసే సమయం భారీగా తగ్గింది. అయినా పండుగల రద్దీ సమయంలో వాహనదారులు ఎక్కువగా ఉంటారు. ఇలాంటి సమయంలో ఫాస్టాగ్ స్కానర్ ద్వారా పేమెంట్ ప్రక్రియ పూర్తి చేసుకుని వెళ్లాలంటే ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వస్తోంది. ఇప్పుడు దీనికి కూడా చెక్ పడింది. ఇక మీరు టోల్ గేట్ల దగ్గర ఒక్క నిమిషం కూడా ఆగాల్సిన అవసరం ఉండదు.ఫాస్టాగ్ ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ ఆధారిత మల్టీ లేన్ ఫ్రీ ఫ్లో టోల్ కలెక్షన్ సిస్టమ్ త్వరలో రాబోతుంది. ఈ సిస్టమ్ ద్వారా టోల్ గేట్ దగ్గర ఆగాల్సిన అవసరం ఉండదు. రోడ్లపై కొన్ని చోట్ల కెమెరాలతో కూడిన ప్రత్యేక స్ట్రక్చర్లు ఏర్పాటు చేస్తారు. ఈ కెమెరాలు నెంబర్ ప్లేట్లను స్కాన్ చేసి ఆటోమేటిక్‌గా టోల్ కట్ అయ్యేలా చేస్తాయి. దీని వల్ల మీరు ఒక్క నిమిషం కూడా ఎక్కడా ఆగే పని ఉండదు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 11 టోల్ ప్లాజాల్లో ఈ తరహాలో పేమెంట్స్‌ను స్వీకరిస్తున్నారు. త్వరలో దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చే అవకాశముంది.ఆటోమేటిక్ పేమెంట్స్ స్వీకరించే కాంట్రాక్ట్‌ను పలు టోల్ ప్లాజాల వద్ద జియో పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ దక్కించుకుంది. ఈ మేరకు ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. డెడికేటెడ్ షార్ట్-రేంజ్ కమ్యూనికేషన్‌తో పాటు డియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్, గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ టెక్నాలజీలతో కలిసి ఈ కొత్త టోల్ వ్యవస్థ పనిచేస్తుంది. రానున్న రోజుల్లో ఈ కొత్త టోల్ వ్యవస్థ దేశవ్యాప్తంగా అమల్లోకి రానుందని తెలుస్తోంది. దీని వల్ల వాహనదారులకు సమయం ఆదా కానుంది.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సర్వేయర్

**చిత్తూరు: పెన్ పవర్:** పుంగనూరు తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం రాత్రి ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ. 20 వేలు లంచం తీసుకుంటూండగా ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా విలేజ్ సర్వేయర్ శ్రీరాములు పట్టుబడ్డాడు. మంగళం పంచాయతీలో 8గుంటల భూమి సర్వే కొరకు దరఖాస్తు చేసుకున్న ఉమాశంకర్, 15 రోజుల క్రితం మంగళం సచివాలంలో సర్వే కొరకు దరఖాస్తు చేసుకున్నారు. సర్వే సర్టిఫికెట్ ఇచ్చేందుకు రూ.50 వేలు ఒప్పందం కుదుర్చుకుని రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డాడు...

## సీతాగొందిలో ఉద్రిక్తత పోలీసులపై రాళ్ల దాడి

**అదిలాబాద్: పెన్ పవర్:** ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలో జరిగిన పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. సీతాగొంది గ్రామ పంచాయతీ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో బుధవారం సాయంత్రం గ్రామస్థులు, పోలీసుల మధ్య ఘర్షణ నెలకొంది.
ఓట్ల లెక్కింపులో వివాదం తలెత్తడంతో ఆందోళనకు దిగిన గ్రామస్థులను చెదరగొట్టేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. ఈ క్రమంలో గ్రామస్థులు పోలీసు వాహనాలపై రాళ్లు రువ్వడంతో రెండు పోలీసు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఘటనలో ఎస్ఐ పురుషోత్తం తలకు గాయాలయ్యాయి.
అలాగే గ్రామస్థులను చెదరగొట్టే ప్రయత్నంలో ఓ వ్యక్తి మురికి కాలువలో పడటంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని పోలీసులు తెలిపారు.గురువారం ఉదయం కుడా గ్రామంలో పోలీసులు భారీగా మోహరించారు.

## కేటీఆర్‌కు కవితపై ప్రేమ ఎంత ఉందా..లేదా?




**హైదరాబాద్, డిసెంబర్ 18, పెన్ పవర్:** భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా కవితను టార్గెట్ చేసుకుని తమ పార్టీకి ఎంత నష్టం చేయాలో అంత నష్టం చేస్తోంది. కొత్తగా కేటీఆర్ కు కవితపై ప్రేమ ఉందా లేదా అన్న డిబేట్ ను ప్రారభించింది. అంత అవసరం ఏముందో కానీ.. జాగృతి సోషల్ మీడియా గట్టిగానే కౌంటర్ ఇస్తూ.. విషయాన్ని పెద్దది చేస్తున్నారు.కవిత ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తనను బీజేపీ జైల్లో పెడితే కేటీఆర్ కూడా పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ ఆరోపణలకు బీఆర్ఎస్ సోషల్మీడియా ఉలిక్కిపడి స్పందించింది. కవితను అరెస్టు చేయడానికి వచ్చినప్పుడు కేటీఆర్ అడ్డం పడ్డారని అప్పటి వీడియోలు చూపిస్తున్నారు. కానీ జాగృతి సోషల్ మీడియా మాత్రం అదంతా డ్రామానేనని.. కవితను త్వరగా జైలుకుపంపాలని ఈడీకి చెప్పారని.. జైలుకు తీసుకెళ్లేందుకు కారులో ఎక్కించుకున్న తరవాత హరీష్ రావు,కేటీఆర్ నవ్వుకున్నారని వీడియోలు పెట్టారు. కేటీఆర్ఎప్పుడూ కవితపై ప్రేమాభిమానాలు చూపించలేదని అంటున్నారు.జాగృతి కార్యకర్తలు కొత్త కొత్త విషయాలు బయట పెడుతూండటంతో.. కేటీఆర్ మొదటి నుంచి కవితపై అంత సానుకూలంగా లేరన్నప్రచారం ప్రారంభమవుతోంది. కేటీఆర్ తన సోదరిపై ఎంతో ఆప్యాయంగా ఉంటారని నమ్మించేందుకు బీఆర్ఎస్ సోషల్ మీడియా తంటాలు పడుతోంది. కానీ ఇలాంటి చర్చ పెట్టి కేటీఆర్ పై కొత్త అనుమానాలు రేకెత్తించడంలో మాత్రం.. బీఆర్ఎస్ సోషల్ మీడియా సక్సెస్ అయింది. ఇదంతా ఆ పార్టీకి అవసరం లేని వివాదాలు తెచ్చి పెట్టడానికి తప్ప దేనికీ ఉపయోగపడవు.

# గన్నవరంలో వంశీకి కలిసొచ్చేనా



**విజయవాడ, డిసెంబర్ 18, పెన్ పవర్:** గన్నవరం రాజకీయాలు మళ్లీ గరం గరంగా మారనున్నాయి. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తిరిగి గన్నవరం పాలిటిక్స్ లో యాక్టివ్ అయ్యారు. దాదాపు రెండేళ్ల పాటు గన్నవరం రాజకీయాలకు దూరంగా ఉన్న వల్లభనేని వంశీ తాజాగా ఇప్పుడు తిరిగి తన పట్టును నిలుపుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. వల్లభనేని వంశీ తిరిగి యాక్టివ్ కావడంతో అక్కడ వైసీపీ కార్యక్రమాలు కూడా ఊపందుకున్నాయి. గన్నవరం నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వల్లభనేని వంశీ గత ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తర్వాత కొన్ని నెలల పాటు జైల్లో ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వల్లభనేని వంశీ రూపు రేఖలు కూడా జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత మారిపోయాయి.ఇప్పటికీ అదే రకంగా వల్లభనేని వంశీ మెయిన్ టెయిన్ చేస్తున్నారు. గతంలో యువకుడిగా కనిపిస్తూ, జుట్టుకు రంగు వేసుకుని కనిపించే వల్లభనేని వంశీ గత కొద్ది రోజుల నుంచి మాత్రం తెల్లజుట్టు, బక్కపలచగానే ఉన్నారు. అది కేవలం సెంటిమెంట్ తోనే వంశీ జనంలోకి వెళ్లి సింపతీని పొందాలనుకుంటున్నట్లుంది. అందుకే ఆయన తన రూపు రేఖలను మార్చుకునే ప్రయత్నం చేయడం లేదు. వల్లభనేని వంశీని గతంలో , ఇప్పుడు చూసిన వారికి పాపం.. అనిపించేలా వంశీ ఉండటం ఆయనకు కలసి వచ్చే అంశమని చెబుతున్నారు. జైల్లో 140 రోజుల పాటు ఉన్న వల్లభనేని వంశీ తెల్ల జుట్టుతో పాటు అనేక ఆరోగ్య పరమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వచ్చే ఎన్నికల వరకూ ఇదే రకంగా మెయిన్ టెయిన్ చేసి తిరిగి గెలుపొందేలా ప్లాన్ చేసుకున్నారని తెలిసింది.వల్లభనేని వంశీ ఇటీవల వరసగా అనేక వివాహ వేడుకలకు హాజరయ్యారు. అక్కడ టీడీపీ నేతలను కూడా పలుకరించడం, ఆత్మీయంగా దగ్గరకు తీసుకోవడం చర్చనీయాంశమైంది. వివాహ వేడుకలలో మాత్రమే కాకుండా అనేక కార్యక్రమాలకు కూడా ఆయన హాజరవుతున్నారు. గన్నవరం నియోజకవర్గంలో వల్లభనేని వంశీ విస్తృతంగా పర్యటిస్తున్నారు. వైసీపీ కార్యకర్తలకు ధైర్యం చెబుతున్నారు. తాను ఎక్కడకూ వెళ్లనని, ఇక్కడే ఉండి రాజకీయాలను కొనసాగిస్తానని చెబుతున్నారు. తనపై పదకొండు కేసులు నమోదయ్యాయని, ఇంతకు మించి ఏం చేస్తారన్న ధీమా వల్లభనేని వంశీలో స్పష్టంగా కనిపిస్తుంది. గన్నవరం టీడీపీలో నెలకొన్న అసంతృప్తులను సొంతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

# అనంతలో టీడీపీ వర్సెస్ బీజేపీ




**అనంతపురం, డిసెంబర్ 18 పెన్ పవర్:** అనంతపురం జిల్లాలోని రాయదుర్గంలో టీడీపీ, బీజేపీల మధ్య రాజకీయ యుద్ధం జరుగుతుంది. బీజేపీ నేత కాపు రామచంద్రారెడ్డి ముందస్తు వ్యూహంతో వెళుతున్నట్లే కనిపిస్తుంది. బీజేపీలో ఉన్నప్పటికీ ఆయన మనసంతా వైసీపీలో ఉన్నట్లే కనిపిస్తుంది. రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి బీజేపీలో చేరారు. అయితే ఆయన వ్యవహారశైలిని చూస్తుంటే బీజేపీలో ఎక్కువ రోజులు ఉండేటట్లు కనిపించడం లేదు. తన మైనింగ్ వ్యవహారాలను కాపాడుకోవడానికే బీజేపీలో చేరారని టీడీపీ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు వంటి వారు విమర్శిస్తున్నారు. ఆయన అక్రమంగా గనులను తవ్వేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఇటీవల టీడీపీ నేతలు ఆందోళనకు కూడా దిగారు. కానీ కాపు రామచంద్రారెడ్డి మాత్రం వైసీపీలో ఉన్నవారందరికీ బీజేపీ కండువాలను కప్పుతున్నారు.కాపు రామచంద్రారెడ్డి రాయదుర్గం నియోజకవర్గం నుంచి మూడు సార్లు గెలుపొందారు. 2009లో గెలిచిన కాపు 2012లో జరిగిన ఉపఎన్నికలలో గెలుపొందారు. తిరిగి 2019 లో గెలిచారు. రాయదుర్గం నుంచి గెలుస్తూ వస్తున్న కాపు రామచంద్రారెడ్డికి గత ఎన్నికల్ల వైఎస్ జగన్ టిక్కెట్ ఇవ్వలేదు. దీంతో కాపు రామచంద్రారెడ్డి బీజేపీలో చేరారు. కానీ బీజేపీలో చేరినప్పటికీ అక్కడ కూటమి నేతలకు మధ్య పొసగడం లేదు. టీడీపీ వర్సెస్ బీజేపీగా రాయదుర్గం నియోజకవర్గంలో నడుస్తుంది. వైసీపీ ఇక్కడ కొంత సైలెంట్ గా ఉన్నప్పటికీ ప్రధానంగా బీజేపీ, టీడీపీ ల మధ్య వైరం కొనసాగుతున్నట్లు కనిపిస్తుంది. కాల్వ శ్రీనివాసులు, కాపు రామచంద్రారెడ్డి లు గత కొన్ని ఎన్నికల్లో వేర్వేరు పార్టీల నుంచి పోటీ చేయడంతో కూటమి పార్టీలో ఉన్న సయోధ్య కుదరలేదు.ఇక్కడ కూటమి తరుపున ఏ కార్యక్రమం జరిగినప్పటికీ టీడీపీ, బీజేపీ లు ఎడమొఖం,పెడముఖంలానే ఉన్నాయి. ప్రభుత్వ కార్యక్రమాల్లో టీడీపీ నేతలతో పాటు బీజేపీ నేతలు పాల్గొనడం లేదు. అయితే కాపు రామచంద్రారెడ్డి కేవలం తన గనుల తవ్వకాల కోసమే తాత్కాలికంగా బీజేపీ పంచన చేరారని, ఎన్నికలకు ముందు తిరిగి వైసీపీలోకి వెళ్లడం ఖాయమని టీడీపీ నేతలు చెబుతున్నారు. అటువంటి నేతకు ఎందుకు ప్రాధాన్యత ఇస్తున్నారని కొందరు టీడీపీ నేతలు బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి కూడా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అయినా బీజేపీ నేతలు మాత్రం పట్టించుకోకపోవడంతో రాయదుర్గం నియోజకవర్గంలో టీడీపీ వర్సెస్ బీజేపీ అన్న రీతిలోనే కార్యక్రమాలు సాగుతున్నాయి. బీజేపీ నేత కాపు రామచంద్రారెడ్డి కి వ్యతిరేకంగా టీడీపీ నేతలు నిరసన ప్రదర్శనలు కూడా చేస్తుండం రాయదుర్గం నియోజకవర్గం ప్రత్యేకత.

# వాట్సాప్ లో టిక్కెట్ల బుకింగ్

**విజయవాడ, డిసెంబర్ 18,పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు శుభవార్త చెప్పింది! ఇకపై ఏపీఎస్ఆర్టీసీ బస్సు టికెట్లను వాట్సాప్ ద్వారానే సులభంగా బుక్ చేసుకోవచ్చు. 9552300009 నంబర్‌కు 'HI' అని మెసేజ్ పంపి, ప్రయాణ వివరాలు అందించి, ఆన్‌లైన్‌లో పేమెంట్ చేస్తే చాలు. టికెట్ మీ వాట్సాప్‌కే వస్తుంది. ఈ కొత్త సేవను ప్రయాణికులు ఉపయోగించుకోవాలని ఆర్టీసీ సూచిస్తోంది. ప్రయాణికులు నిమిషాల వ్యవధిలోనే బసు టికెట్లను బుక్ చేసుకోవచ్చు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు తీపికబురు చెప్పింది.. ఏపీఎస్ఆర్టీసీ బస్సుల టికెట్లను వాట్సాప్ (మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్) ద్వారా బుక్ చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటి వరకు ఆర్టీసీ యాప్, వెబ్‌సైట్, రిజర్వేషన్ కౌంటర్ల ద్వారా టికెట్లు బుక్ చేసుకుంటున్నారు.. కానీ ఇకపై వాట్సాప్ ద్వారా కూడా బుక్ చేసుకోవచ్చు. ప్రయాణికులు వాట్సాప్ ద్వారా చాలా సులభంగా ఈ టికెట్లను బుక్ చేసుకునే అవకాశం కల్పించారు. ఈ మేరకు ఏపీఎస్ఆర్టీసీ ట్వీట్ చేసింది.. ప్రయాణికులు వాట్సాప్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల్లో టికెట్లను వాట్సాప్ ద్వారా ఎలా బుక్ చేసుకోవాలో చెబుతూ వివరాలు కూడా ప్రస్తావించారు.ప్రయాణికులు 9552300009 నంబర్‌ను సేవ్ చేసుకోవాలి.. అనంతరం ఆ నంబర్‌కు వాట్సాప్‌లో HI మెసేజ్ పంపాలి. అప్పుడు కొన్ని ఆప్షన్స్ వస్తాయి.. అందులో Choose Service ను ఎంచుకోవాలి. APSRTC Services ఆప్షన్‌ను ఎంచుకుని..టిక్కెట్ బుకింగ్ ను ఎంపిక చేసుకుకోవాలి. అక్కడ ప్రయాణానికి సంబంధించిన వివరాలు (ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలో) సమాచారం ఎంటర్ చేయాలి. అనంతరం ఆన్‌లైన్ పేమెంట్ చేస్తే టికెట్ బుక్ అవుతుంది.. అనంతరం వాట్సాప్‌కు టికెట్ మెసేజ్ కూడా వస్తుంది. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు.వాట్సాప్ ద్వారా ఆర్టీసీ బస్ టికెట్లను బుక్ చేసుకోవచ్చని ప్రయాణికులకు అవగాహన కల్పించేందుకు బస్ స్టేషన్లు, రిజర్వేషన్ కౌంటర్లు, ఎంక్వైరీ కౌంటర్లు, బస్ స్టేషన్లతో పాటుగా అవసరమైన చోట స్టిక్కర్లు, బ్యానర్లు ప్రదర్శించనున్నారు. బస్సుల్లో కూడా స్టిక్కర్లు అంటించి వాట్సాప్ నంబర్ 9552300009 (మన మిత్ర) ద్వారా ఆర్టీసీ బస్సు టికెట్లు బుక్ చేసుకోవచ్చని ప్రచారం కల్పించనున్నారు. ఇంగ్లీష్, తెలుగు భాషలలో వాట్సాప్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. సంక్రాంతి సమయం కావడంతో ఎక్కువమంది ప్రయాణికులు వాట్సాప్ ద్వారా బస్ టికెట్లను బుక్ చేసుకునేలా ఆర్టీసీ అవగాహన కల్పిస్తోంది. మొత్తానికి ఆర్టీసీ బస్ టికెట్లు బుక్ చేసుకునే సేవలు కూడా వాట్సాప్‌లో అందుబాటులోకి వచ్చాయి.

# బుల్లెట్ ట్రైన్ పై అప్ డేట్...

**తిరుపతి, డిసెంబర్ 18, పెన్ పవర్:** ఏపీ మీదుగా హైస్పీడ్ బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం కసరత్తు జరుగుతోంది. హైదరాబాద్ – బెంగళూరు మార్గంలో బుల్లెట్ రైలు నడపాలనే ఆలోచనలో కేంద్రం ఉంది. అందులో భాగంగా ఈ మార్గంలో బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా అనంతపురం జిల్లాలో మంగళవారం భూ పరీక్షలు నిర్వహించారు. ప్రతిపాదిత బుల్లెట్ రైల్వే లైన్ అనంతపురం జిల్లా మీదుగా వెళ్లే అవకాశం ఉండటంతో.. నిపుణులు పలుచోట్ల మట్టిని సేకరించి.. పరీక్షలు నిర్వహించారుఆంధ్రప్రదేశ్‌లో బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు దిశగా కసరత్తు జరుగుతోంది. ఏపీలో బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు దిశగా అధికారులు చర్యలు ప్రారంభించారు. దక్షిణాదిలో పెద్ద నగరాలైన హైదరాబాద్ – బెంగళూరు, అలాగే హైదరాబాద్ – చెన్నై నగరాల మధ్య బుల్లెట్ రైలు నడపాలని కేంద్రం భావిస్తోంది. అందుకు అనుగుణంగా ఈ మార్గాల్లో బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం ప్రణాళికలు రచిస్తున్నారు. హైదరాబాద్ – బెంగళూరు బుల్లెట్ రైల్వే లైన్ ఏపీలోని అనంతపురం జిల్లా మీదుగా వెళ్తుంది. అలాగే హైదరాబాద్ – చెన్నై బుల్లెట్ రైల్వే లైన్ గుంటూరు జిల్లా మీదుగా వెళ్లేలా ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ – బెంగళూరు హైస్పీడ్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం అధికారులు కసరత్తు మొదలెట్టారుఅందులో భాగంగా అనంతపురం జిల్లాలో పరీక్షలు నిర్వహించారు. హైస్పీడ్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం

భూసామర్థ్యాన్ని నిర్ధారించేందుకు అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల్లో మంగళవారం రోజున మట్టి పరీక్షలు చేశారు. అనంతపురం రూరల్ మండలం, బుక్కరాయసముద్రం మండలంలోని కొన్ని గ్రామాలతో పాటుగా, సిద్దరాంపురం పరిసరాల్లో నిపుణుల బృందం మట్టి పరీక్షలు నిర్వహించింది. 40 పాయింట్ల వద్ద నుంచి మట్టి నమూనాలను సేకరించినట్లు సమాచా రం.మరోవైపు దక్షిణాదిలోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, అమరావతిలను అనుసంధానం చేస్తూ బుల్లెట్ రైలు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు గత కొంతకాలంగా కేంద్రానికి ప్రతిపాదిస్తున్నారు. ఈ బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం సర్వే కూడా మొదలైందని ఇటీవల సీఎం చంద్రబాబు వెల్లడించారు. విశాఖపట్నంలో జరిగిన ఇండియా ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్ 2025లో భాగంగా చంద్రబాబు ఈ ప్రకటన చేశారు. త్వరలోనే దక్షిణ భారతదేశానికి కూడా బుల్లెట్ రైలు వస్తుందని చంద్రబాబు ఈ సందర్భంగా వెల్లడించారు. సర్వే కూడా పూర్తైందని.. హైదరాబాద్, చెన్నై, అమరావతి, బెంగళూరును కలుపుతూ దీనిని ఏర్పాటు చేస్తారని చంద్రబాబు చెప్పుకొచ్చారు.ఈ నాలుగు నగరాల జనాభా కోట్లల్లో ఉందన్న చంద్రబాబు.. వీటిని అనుసంధానం చేస్తే ప్రపంచంలోనే అతిపెద్ద క్లస్టర్‌గా, అతిపెద్ద మార్కెట్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే బుల్లెట్ రైలు వస్తే దక్షిణాది ప్రాంత అభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారుతుందని అభిప్రాయపడ్డారు. మరోవైపు మన దేశంలో తొలి బుల్లెట్ రైలును ముంబయి– అహ్మదాబాద్ మధ్య ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే దక్షిణాదిలోనూ బుల్లెట్ రైలు ఏర్పాటు చేస్తే.. నాలుగు ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయం తగ్గుతుందని... వాణిజ్యం, వ్యాపారం. వర్తకం, సాంస్కృతిక, పర్యాటకంగా నాలుగు ప్రాంతాల మధ్య సంబంధాలు మరింత బలోపేతమవుతాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి

# జగన్ ను చుట్టుముట్టిన అగ్రిగోల్డ్ బాధితులు




**విజయవాడ, డిసెంబర్ 18, పెన్ పవర్:** వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల్లోకి వచ్చేందుకు నిర్ణయించారు. ఇప్పుడిప్పుడే ప్రజల్లోకి వస్తున్నారు కూడా. నిన్ననే విజయవాడలో ఇల్లు కూల్చివేత బాధితులను పరామర్శించారు. రేపు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ను కలవనున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ చేపట్టింది. అలా సేకరించిన సంతకాలను ఏపీ గవర్నర్కు నివేదించనున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే ప్రజా ఉద్యమాల దిశగా జగన్ అడుగులు వేస్తున్నారు అని అర్థం అవుతోంది. కానీ ఆయనకు మునుపటి మాదిరిగా స్వేచ్ఛ ఉండే పరిస్థితి లేదు. ఎందుకంటే ఆయన ఐదేళ్లు పాలించారు. ప్రజలకు ఎన్నో రకాల హామీలు ఇచ్చారు. అందులో కొన్ని హామీలను మాత్రమే తీర్చగలిగారు. మిగతా వాటి విషయంలో మాత్రం ఇబ్బందికర పరిస్థితులు తప్పవని తెలుస్తోంది. ప్రధానంగా అగ్రిగోల్డ్ సమస్య.2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలుపునకు ప్రధాన కారణం అగ్రిగోల్డ్ బాధితులు. అప్పట్లో లక్షలాది మంది బాధితులు ఉండేవారు. పెద్ద ఎత్తున డిపాజిట్లు కట్టారు. కానీ అగ్రిగోల్డ్ యాజమాన్యం చేతులెత్తేసింది. ఈ క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లింపులు చేస్తామని చెప్పింది. అధికారంలోకి వచ్చిన తర్వాత కొద్దిపాటి మొత్తాన్ని బాధితులకు అందించి ఐదేళ్లపాటు కాలం గడిపేశారు. పైగా అదే అగ్రిగోల్డ్ భూములను వైసీపీ నేతలు కొనుగోలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ పరిణామాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్రిగోల్డ్ బాధితుల విషయంలో మైనస్ అవుతోంది. విజయవాడ తో పాటు పరిసర ప్రాంతాల్లో జగన్ పర్యటిస్తే ఇదే ప్రాధాన్య అంశంగా మారుతోంది.నిన్ననే జగన్మోహన్ రెడ్డి విజయవాడలోపర్యటించారు. ఇల్లు కూల్చివేతకు సంబంధించి బాధితులను పరామర్శించారు. ఆ సమయంలో ఓ మహిళ జగన్మోహన్ రెడ్డి వద్దకు వినతిపత్రంతో వచ్చింది. ఇల్లు కూల్చివేత బాధితురాలు అని భావించి జగన్మోహన్ రెడ్డి ఆమె గోడును తెలుసుకునే ప్రయత్నం చేశారు. అయితే అగ్రిగోల్డ్ బాధితురాలు అని చెప్పడంతో తరువాత చూద్దాంలే అంటూ అక్కడ నుంచి పంపించేశారు. టాపిక్ డైవర్ట్ అవుతుందని చెప్పి ఆమెను పంపించడం విశేషం. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గతంలో ప్రతిపక్షాల విషయంలో ఇలాంటి మైండ్ గేమ్ లే ఆడాయి. అప్పట్లో నేతలు ప్రజాక్షేత్రంలోకి వస్తే ఏవేవో నిలదీత లకు ప్లాన్ చేసేది. కానీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి వస్తుంటే ప్రజలు గతాన్ని తవ్వే అవకాశం ఉంది. అప్పుడు టాపిక్ డైవర్ట్ అంటే కుదిరే పని కాదు. కచ్చితంగా జగన్మోహన్ రెడ్డి విషయంలో ఆయన తమ విషయంలో ఆడిన మైండ్ గేమ్ ను ప్రతిపక్షాలు సైతం ప్రయోగిస్తాయి. అందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉండాల్సిందే.

**జగన్ గేర్ మార్చాల్సిందేనా**

పార్టీ పెట్టినప్పటి నుంచి అనేక సవాళ్లను ఎదుర్కొని..జైలుకే వెళ్లినా తగ్గకుండా నిలబడిన నాయకుడిగా తమ అధినేతకు ఎలివేషన్ ఇచ్చుకుంటుంటారు ఫ్యాన్ పార్టీ నేతలు. కానీ 2024లో ఓడినప్పటి నుంచి వైసీపీ అధినేత ఫేస్ చేస్తున్న సమస్యలు అన్నీ ఇన్నీ కావు. ఓ వైపు ఘోర ఓటమి..మరోవైపు లీడర్ల అరెస్టులు..ఇంకోవైపు తమ హయాంలో తీసుకున్న నిర్ణయాలపై దర్యాప్తులు..ఇలా అన్నీ చుట్టుముట్టడంతో ఫ్యాన్ పార్టీ క్యాడర్ కాస్త నిరాశ, గందరగోళ పరిస్థితుల్లో ఉంది.నియోజకవర్గాల్లో లీడర్లు యాక్టీవ్‌గా లేకపోవడం ఒక సమస్య అయితే..మాజీ సీఎం జగన్ ప్రజాక్షేత్రంలోకి రాకపోవడంతో ఇప్పటికీ బౌన్స్ బ్యాక్ అవుతామో లేదోనన్న డైలమా వైసీపీ శిబిరంలో కనిపిస్తోందట. మరోవైపు వివేకా హత్య కేసు వెంటాడుతూనే ఉంది. లిక్కర్ స్కామ్ కేసు మధనపెడుతోంది. తిరుమల కల్తీ నెయ్యి ఎపిసోడ్, పరకామణి కేసు ఎప్పుడు ఏ టర్న్ తీసుకుంటుందో ఎవరి మెడకు ఉచ్చు బిగుసుకుంటుందోనన్న టెన్షన్ అయితే వదలట్లేదు.వైసీపీ అంతర్గతగా ఇన్ని సమస్యలు ఫేస్ చేస్తున్న క్రమంలో కూటమి దూకుడు పెంచుతోంది. ప్రత్యేకంగా టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు పార్టీపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ప్రభుత్వ పరంగా సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ..ఇంకోవైపు పెద్ద పెద్ద ప్రాజెక్టులను ఏపీకి తెచ్చేందుకు ట్రై చేస్తూ..ప్రజల్లో పాజిటివ్ ఒపీనియన్‌ను క్రియేట్ చేసుకుంటున్నారు.అటు పార్టీ పరంగా కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షుల నియామకం..పెండింగ్ నామినేటెడ్ పోస్టుల భర్తీ ఇలా అన్నింటిని క్లియర్ చేసి.. రెండేళ్ల పాలన పూర్తయ్యే సరికి ఇంకా స్పీడ్ పెంచాలని డిసైడ్ అయ్యారట. బలమైన ఈక్వేషన్లు..సామాజిక వర్గాలను తమ వెంటే నడిచేలా వ్యూహరచన చేస్తున్నారట. ఇలాంటి సిచ్యువేషన్‌లో అపోజిషన్ వైసీపీ పరిస్థితి ఏంటన్నది చర్చగా మారింది. ఇప్పటికిప్పుడు పార్టీలో మరిన్ని మార్పులు తెస్తారా.? జగన్ తన తీరును ఇంకా మార్చుకుని జనంలోకి వస్తారా.? అనేది ఉత్కంఠ రేపుతోంది.టీడీపీ పరంగా చంద్రబాబు దూకుడు అలా ఉంటే..ఇన్నాళ్లు వైసీపీని పల్లెత్తు మాట అనడానికి కూడా ఇష్టపడని బీజేపీ..అటాక్ మోడ్‌లోకి వెళ్తామంటోంది. ఎన్డీయేకు ఏపీలో కూటమి చాలా ముఖ్యం. రాజకీయంగా వైసీపీ అవసరం అయితే అంతగా ఉండకపోవచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే వైసీపీ అధినేత జగన్‌తో బీజేపీ పెద్దలకు ఇంటర్నల్‌గా ఉన్న సన్నిహిత సంబంధాలే ఏపీలో కూటమి పెద్దలను కాస్త కలవరపెట్టాయట.

లేటెస్ట్‌గా ప్రధాని మోదీ కామెంట్స్‌తో క్లియర్ కట్ క్లారిటీ వచ్చిందని అంటున్నారు.ఏపీ ఎంపీలతో మోదీ మాట్లాడుతూ వైసీపీని గట్టిగా టార్గెట్ చేయాలని చెప్పినట్లు మాట్లాడుకుంటున్నారు. దీంతో వైసీపీ మీద బీజేపీ జాతీయ నాయకత్వమే దూకుడు పెంచడానికి రెడీగా ఉందన్న సంకేతాలు పంపించారని అంటున్నారు. దాంతో బీజేపీ, వైసీపీ చీకటి దోస్తీ అంటూ నడుస్తున్న ప్రచారానికి చెక్ పెట్టినట్లేనన్న టాక్ వినిపిస్తోంది. ఇప్పటిదాకా మోదీ వైసీపీని పెద్దగా టార్గెట్ చేయలేదు. కానీ ఇప్పుడునున్న పరిస్థితుల్లో దేశంలో పొలిటికల్ ముఖచిత్రం మారుతోంది.ఏపీలో కూడా బీజేపీకి ఒక క్లారిటీ వచ్చిందని అంటున్నారు. వైసీపీని టార్గెట్ చేయకపోతే బీజేపీని కూటమి పార్టీలు స్ట్రాంగ్‌గా బిలీవ్ చేసే పరిస్థితి ఉండదు. అందుకే ఏపీలో కూటమి పార్టీలకు క్లియర్ కట్ ఇండికేషన్ ఇచ్చేందుకే..వైసీపీ విషయంలో బీజేపీ స్ట్రాంగ్ రియాక్ట్ అవ్వాలని డిసైడ్ అయ్యిందంటున్నారు. ఇప్పటికైనా వైసీపీ అధినేత గేర్ మారుస్తారా.? లేక ఇలాగే వెయిట్ అండ్ సీ లైన్‌లోనే ఉంటారా.? అనేది ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# ఇచ్ఛాపురంలో కొత్త నేత కావలెను..

**శ్రీకాకుళం, డిసెంబర్ 18, పెన్ పవర్:** ఏపీ రాజకీయాల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉంటుంది. గేట్ వే ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనే కాదు.. ఇది పాదయాత్రలకు పెట్టింది పేరు. ఏ నేత పాదయాత్రలు స్టార్ట్ చేసినా.. ఇక్కడి నుంచే.. ఇక్కడితో షెడ్యూల్ చేసుకుంటారు. దీంతో పొలిటికల్ సర్కిల్స్‌లో ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎప్పుడూ హాట్‌టాపిక్‌గానే ఉంటుంది. నిజానికి ఇచ్ఛాపురంలో వైసీపీకి ఎప్పుడూ ఎదురుదెబ్బలే తగులుతున్నాయ్. గత మూడు సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇక్కడ విజయం సాధించలేకపోయింది. ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినా.. అక్కడ ఫ్యాన్ పార్టీ జెండా ఎగరడం లేదు. ఐతే వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ రికార్డును బ్రేక్ చేయాలని.. ఇచ్ఛాపురం అడ్డాలో పార్టీ జెండా ఎగురవేయాలని వైసీపీ ఫిక్స్ అయింది. దీనికోసం ఎలాంటి మార్పులకైనా, రిపేర్లకైనా సిద్ధంగా కనిపిస్తోంది.ఇచ్ఛాపురం నుంచి టీడీపీ నుంచి బెందాళం అశోక్ కుమార్.. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ఉన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి.. ఇచ్ఛాపురం నియోజకవర్గం టీడీపీకి కంచుకోటలా ఉంది. అంతకుముందు.. కాంగ్రెస్సేతర అభ్యర్థులే అక్కడ విజయం సాధించారు. ఐతే వైసీపీ ఆవిర్భావం తర్వాత.. కాంగ్రెస్ ఓటు బ్యాంక్ ఆ పార్టీకి మారింది. టీడీపీ ఓటు బ్యాంక్ మాత్రం చెక్కు చెదరలేదు. 2014 ఎన్నికల్లో ఇచ్ఛాపురంలో వైసీపీ తరపున నర్తు రామారావు బరిలో దిగి ఓడిపోయారు. దీంతో 2019 ఎన్నికల్లో పిరియా సాయిరాజ్‌ను పోటీకి దింపింది వైసీపీ. ఆయన కూడా 7వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడిపోయారు. దీంతో 2024 ఎన్నికల ముందు.. సాయిరాజ్‌ను సమన్వయకర్తగా

తప్పించిన వైసీపీ.. ఆ బాధ్యతలను ఆయన సతీమణి పిరియా విజయకు అప్పజెప్పింది. అయినా వైసీపీకి నిరాశే మిగిలింది. 2024 ఎన్నికల్లో 39వేలకు పైగా ఓట్ల తేడాతో పిరియ విజయ ఓడిపోయారు. వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ విజయం సాధించాలని పట్టుదలతో కనిపిస్తున్న వైసీపీ.. కొత్త అభ్యర్థిని బరిలోకి దింపాలని భావిస్తోంది. దీనికోసం క్షేత్రస్థాయిలో కసరత్తులు కూడా మొదలుపెట్టిందని టాక్.సామాజికవర్గాల వారీగా అన్ని రకాల లెక్కలు పక్కాగా అమలు చేసినా.. వైసీపీకి గత ఎన్నికల్లో కలిసి రాలేదు. జనాభాపరంగా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో రెడ్డిక సామాజికవర్గంతో పాటు.. యాదవ, కాళింగ, అగ్ని కుల క్షత్రియ వర్గాల ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. వైసీపీ హయాంలో యాదవ సామాజికవర్గానికి చెందిన నర్తు రామారావుకి ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టిన జగన్.. ఆ వర్గానికి అండగా నిలిచారు. ఇక కాళింగ సామాజికవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ సతీమణి విజయమ్మకి.. బీసీ కోటా జడ్పీ చైర్‌పర్సన్‌గా చాన్స్ అచ్చారు. పైగా గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించారు. ఇక రెడ్డి సామాజికవర్గానికి చెందిన శ్యామ్ ప్రసాద్ రెడ్డిని.. సిడాప్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారు. ఇలా అన్ని సామాజికవర్గాలకు జగన్ అవకాశం ఇచ్చినా.. నేతల మధ్య సమన్వయం లేకపోవడంతో.. ఇచ్ఛాపురంలో వైసీపీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది.వచ్చే ఎన్నికల్లో ఇచ్ఛాపురంలో విజయం కోసం వైసీపీ పక్కాగా వ్యూహాలు అమలు చేస్తోంది.

నేతల మధ్య కోఆర్డినేషన్ లేకపోవడమే.. ఓటమికి కారణంగా వైసీపీ అధిష్టానం గుర్తించిందని తెలుస్తోంది. దీంతో ఇంచార్జిని మార్చే ఆలోచనలో ఉందట. పార్టీ వర్గాలు సహకరించడం లేదని పిరియా సాయిరాజు దంపతులు.. వైసీపీ బాస్ దగ్గర మొర పెట్టుకున్నట్లు ప్రచారం జరుగుతోంది.

దీంతో ఇచ్ఛాపురం పార్టీకి ట్రీట్‌మెంట్ మొదలుపెట్టిన జగన్.. నియోజకవర్గ నేతలతో సంప్రదింపులు మొదలుపెట్టారని తెలుస్తోంది. కొత్త నేత కోసం వేట మొదలుపెట్టారని టాక్. సామాజిక సమీకరణాలుతో పాటు అంగబలం, అర్ధబలం ఉన్న నేతలు కోసం సెర్చ్ చేస్తున్నారు. ఇప్పటికే అనేకమంది నేతలు.. అధిష్టానం ముందు తమకి నియోజకవర్గ బాధ్యతలు ఇవ్వాలని అర్జీలు పెట్టుకుంటున్నారని తెలుస్తోంది. మరి అధినేత ఎవరి వైపు మొగ్గు చూపుతారో చూడాలి.

# సత్తా చాటడానికి సరైన సమయం: గిల్‌కు చెక్.. ఐదో టీ20లో ఓపెనర్‌గా శాంసన్





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ ఎట్టకేలకు చాలా రోజుల తర్వాత టీమిండియా ప్లేయింగ్ 11లో చోటు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. గిల్ రాకతో మిడిల్ ఆర్డర్ కు పడిపోయిన శాంసన్.. ఆ తర్వాత జితేష్ శర్మ రాకతో ప్లేయింగ్ 11లో చోటు కోల్పోయాడు. జట్టులో రిజర్వ్ ఓపెనర్.. రిజర్వ్ వికెట్ కీపర్ గా సంజును టీమిండియా యాజమాన్యం కొనసాగిస్తోంది. సౌతాఫ్రికాతో జరగనున్న ఐదో టీ20 కోసం టీమిండియా తుది జట్టులో సంజు శాంసన్ ఓపెనర్ గా బరిలోకి దిగడం ఖయాంగా మారింది. గిల్ గాయం కారణంగా తప్పుకోవడంతో అభిషేక్ శర్మతో ఇన్నింగ్స్ ఆరంభించనున్నాడు.

సౌతాఫ్రికాతో నాలుగో టీ20కి ముందు టీమిండియా ఓపెనర్ శుభమాన్ గిల్ గాయం కారణంగా దూరమయ్యాడు. బుధవారం (డిసెంబర్ 17) లక్నో వేదికగా ఏకనా క్రికెట్ స్టేడియంలో మ్యాచ్ ప్రారంభానికి ముందు నెట్స్ లో ప్రాక్టీస్ చేస్తుండగా గిల్ పాదానికి గాయమైంది. దీంతో నాలుగో టీ20 మ్యాచ్ కు దూరమయ్యాడు. ఈ మ్యాచ్ పొగమంచు కారణంగా రద్దయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం టీమిండియా శుక్రవారం (డిసెంబర్ 19) జరగబోయే చివరిదైన ఐదో టీ20 కోసం సిద్ధమవుతోంది. నాలుగో టీ20.. ఐదో టీ20 మ్యాచ్ కు ఒక రోజు మాత్రమే గ్యాప్ ఉండడంతో గిల్ కోలుకోవడం కష్టంగానే కనిపిస్తోంది.

గిల్ స్థానంలో సంజు శాంసన్ ప్లేయింగ్ 11లోకి రావడం ఖాయమైంది. ఫామ్ లో లేని గిల్ ఈ మ్యాచ్ కు దూరం కావడంతో టీమిండియాకు ఎదురు దెబ్బ తగిలింది. గిల్ గాయంపై బీసీసీఐ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. టీ20 వరల్డ్ కప్ ముందు గిల్ ను మ్యాచ్ ఆడించి రిస్క్ చేయాలనే ఆలోచనలో బీసీసీఐ లేదు. చివరి టీ20కి గిల్ కు రెస్ట్ ఇవ్వనున్నట్టు సమాచారం. అదే జరిగితే ఓపెనర్ గా సంజు శాంసన్ నిరూపించుకోవడానికి ఇదే సరైనసమయం. ఆస్ట్రేలియాతో రెండో టీ20 తర్వాత ప్లేయింగ్ 11లో చోటు లేకుండా బెంచ్ కే పరిమితమైన శాంసన్ కు ఇది గోల్డెన్ ఛాన్స్ అనే చెప్పాలి.ఈ మ్యాచ్ లో సంజు భారీ ఇన్నింగ్స్ ఆడితే అతడిని జట్టు నుంచి తప్పించలేని పరిస్థితి. కొంతకాలంగా ఫామ్ లో లేకపోయినా గిల్ ను జట్టులో కొనసాగిస్తున్నారని సోషల్ మీడియాలో శుభమాన్ పై విమర్శలు చేస్తున్నారు. గిల్ ను తప్పించి శాంసన్ కు అవకాశం ఇవ్వాలనే డిమాండ్స్ వినిపించాయి. గిల్ కు దురదృష్టవశాత్తు గాయం కావడంతో శాంసన్ కు లైన్ క్లియర్ అయింది. మరి శాంసన్ వచ్చిన అవకాశాన్ని ఎలా వినియోగించుకుంటాడో చూడాలి.

**నాలుగో టీ20 రద్దు:**

దట్టమైన పొగమంచు కారణంగా.. ఇండియా, సౌతాఫ్రికా మధ్య బుధవారం జరగాల్సిన నాలుగో టీ20 మ్యాచ్ రద్దయింది. సాయంత్రం నుంచే స్టేడియం మొత్తాన్ని పొగమంచు ఆవరించి ఉండటంతో విజిబిలిటీ గణనీయంగా తగ్గిపోయింది. దాంతో టాస్ వేయడాన్ని ఆలస్యం చేశారు. అక్కడి నుంచి ప్రతి అర్ధ గంటకు ఒకసారి అంపైర్లు గ్రౌండ్‌ను పరిశీలించారు. విజిబిలిటీ మెరుగుపడితే తక్కువ ఓవర్ల మ్యాచ్‌నైనా ఆడించేందుకు ప్రయత్నించారు. కానీ వాతావరణంలో ఎలాంటి మార్పు కనిపించలేదు. 9.30 గంటలకు ఆరోసారి మైదానాన్ని పరిశీలించిన అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

# పొగమంచుతో లక్నో టీ20 రద్దు...టికెట్ల డబ్బు రిఫండ్ చేస్తున్న యూపీసీఏ

**పొగమంచు కారణంగా రద్దయిన భారత్-సౌతాఫ్రికా నాలుగో టీ20**

**ప్రేక్షకులకు టికెట్ డబ్బులు తిరిగి ఇస్తామని యూపీ క్రికెట్ సంఘం ప్రకటన**

**శుక్రవారం నుంచి రిఫండ్ ప్రక్రియ షురూ**

**ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో కొన్నవారికి వేర్వేరుగా ఏర్పాట్లు**

**ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1 ఆధిక్యంలో ఉన్న భారత్**



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరగాల్సిన నాలుగో టీ20 మ్యాచ్ దట్టమైన పొగమంచు కారణంగా రద్దవడం తెలిసిందే. లక్నోలోని ఏకానా క్రికెట్ స్టేడియంలో గురువారం రాత్రి జరగాల్సిన ఈ మ్యాచ్‌కు మంచు కారణంగా వెలుతురు సరిగా లేకపోవడంతో అంపైర్లు ఆటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో, మ్యాచ్ కోసం టికెట్లు కొనుగోలు చేసిన ప్రేక్షకులకు పూర్తి డబ్బులు తిరిగి ఇస్తామని ఉత్తరప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ (యూపీసీఏ) కార్యదర్శి ప్రేమ్ మనోహర్ గుప్తా స్పష్టం చేశారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ, "టికెట్ల రిఫండ్ ప్రక్రియ శుక్రవారం ఉదయం నుంచి ప్రారంభమవుతుంది. ఆన్‌లైన్‌లో టికెట్లు కొన్నవారికి ఆన్‌లైన్‌లోనే డబ్బులు వాపస్ వస్తాయి. కేవలం సర్వీస్ ఛార్జీలు మాత్రమే మినహాయించుకొని మిగతా మొత్తం రిఫండ్ చేస్తాం. ఆఫ్‌లైన్‌లో టికెట్లు కొన్నవారి కోసం ఏకానా స్టేడియంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. దీనికి సంబంధించి వార్తాపత్రికల్లో న ప్రకటన కూడా ఇస్తాం" అని వివరించారు. గురువారం రాత్రి అంపైర్లు కేఎన్ అనంతపద్మనాభన్, రోహన్ పండిట్ మైదానాన్ని పలుమార్లు పరిశీలించిన అనంతరం, పరిస్థితి అనుకూలంగా లేకపోవడంతో, మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో గుప్తా స్పందిస్తూ "మ్యాచ్ జరగనందుకు చాలా చింతిస్తున్నాం. ఎంతో ఆశతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. వారి సమయం వృధా అయినందుకు క్షమాపణలు కోరుతున్నాం" అని గుప్తా అన్నారు. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టు ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో ప్రస్తుతం 2-1 ఆధిక్యంలో ఉంది. చివరిదైన ఐదో టీ20 మ్యాచ్ శుక్రవారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరగనుంది.

# యాషెస్‌లో షాకిస్తున్న 'స్నికో' టెక్నాలజీ వివాదం.. క్లియర్ నాటౌట్ అయితే ఎలా ఔటిస్తారు..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న యాషెస్ మూడో టెస్టులో ఘోరమైన తప్పిదాలు చోటు చేసుకున్నాయి. DRS విషయంలో తీవ్ర వివాదం నడుస్తోంది. మ్యాచ్ సమయంలో ఆస్ట్రేలియా DRS ఆపరేటర్స్ పై నెటిజన్స్ తీవ్ర విమర్శలు చేస్తున్నారు. యాషెస్ రెండో రోజు ఆటలో భాగంగా ఇంగ్లాండ్ వికెట్ కీపర్ బ్యాటర్ జెమీ స్మిత్ ఔట్ కు అన్యాయం జరిగింది. క్లియర్ నాటౌట్ అయినప్పటికీ ఆస్ట్రేలియా స్నికోలో ఔటని చూపించడం షాకింగ్ మారింది. రెండో రోజు కమ్మిన్స్ బౌలింగ్ లో స్మిత్ పుల్ షాట్ ఆడేందుకు ప్రయత్నించాడు. షాట్ మిస్ కావడంతో బంతి వెళ్లి వికెట్ కీపర్ చేతుల్లో పడింది. బంతి బ్యాట్ కు తగిలిందేమో అని ఆస్ట్రేలియా DRS కోరారు. రీప్లేలలో బ్యాట్, బంతి మధ్య భారీ అంతరం కనిపించినప్పటికీ స్నికోమీటర్ స్పైక్‌ను చూపించింది. దీంతో థర్డ్ అంపైర్ స్మిత్ ను ఔట్ ప్రకటించాడు. స్మిత్ ఔట్ తీవ్ర వివాదానికి దారి తీస్తోంది. స్మిత్ ఔట్ అని ప్రకటించడంతో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్లు తీవ్ర నిరాశకు గురయ్యాయి. ఆస్ట్రేలియాలో టెక్నాలజీ దారుణంగా ఉందని ఇంగ్లాండ్ ఫ్యాన్స్ మండిపడుతున్నారు. మినిమమ్ కామన్ సెన్స్ లేకుండా ఔట్ అని ఎలా ప్రకటిస్తారు అని ఫైరవుతున్నారు.అంతకముందు తొలి రోజు ఆటలో భాగంగా ఇంగ్లాండ్ పై సెంచరీ చేసి జోరు మీదున్న ఆస్ట్రేలియా వికెట్ కీపర్ థర్డ్ అంపైర్ తప్పిదం కారణంగా పెవిలియన్ కు చేరాడు. మిచెల్ స్టార్క్ స్నికోను తొలగించాలని.. అది ఇప్పటివరకు చెత్త టెక్నాలజీ అని చెప్పడం స్టంప్ మైక్ లో వినిపించింది. మరోవైపు ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అంపైర్ నిర్ణయాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డెసిషన్ రివ్యూ సిస్టమ్ ఘోరంగా ఉందని విచారం వ్యక్తం చేశాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 377 పరుగులకు ఆలౌటైంది. ఆ తర్వాత తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 8 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది.

# పాత రోజులు వచ్చేస్తున్నాయ్.. ఇప్పటికైనా ఫేట్ మారుతుందా?





సినిమా ఇండస్ట్రీలో ఒకప్పుడు వరుస సినిమాలలో అవకాశాలు అందుకొని.. హీరోయిన్ గా ఒక స్టేజ్ కి ఎదిగిన తర్వాత.. సడన్గా ఫ్లాప్ లు పడితే మాత్రం అవకాశాలు పూర్తిగా తగ్గిపోతాయి అనడంలో సందేహం లేదు. అయితే కొంతమంది హీరోయిన్గా అవకాశాలు రాకపోయేసరికి స్పెషల్ సాంగ్ లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ఈ క్రమంలోనే ఒకప్పుడు తన అందంతో, నటనతో హీరోయిన్గా స్టార్ హీరోల సరసన నటించి స్టార్ హీరోయిన్గా పేరు సంపాదించుకున్న తమన్నా.. ఆ తర్వాత కాలంలో అవకాశాలు తగ్గడంతో స్పెషల్ సాంగ్ లు చేస్తూ వాటికే పరిమితమైపోయింది.ఒకప్పుడు హీరోయిన్ గా తన పరామేన్స్ తో అందరి ద ృష్టిని ఆకట్టుకున్న ఈమెకు మళ్ళీ హీరోయిన్గా అవకాశాలు రావాలని అభిమానులు కోరుకున్నారు. అయితే అది మాత్రం నెరవేరలేదు. గత కొంతకాలంగా బాలీవుడ్, టాలీవుడ్ అంటూ వరుస చిత్రాలలో స్పెషల్ సాంగ్ లకే పరిమితమైంది. దీంతో తమన్నా ఇక స్పెషల్ సాంగ్ లు తప్పా హీరోయిన్గా చేయదా అంటూ ఎంతోమంది అభిమానులు కామెంట్ చేయగా.. ఇప్పుడు మళ్ళీ పాత రోజులు వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పటికైనా ఈమె తలరాత మారుతుందా అంటూ కూడా కామెంట్ చేస్తూ ఉండడం గమనార్హం.అసలు విషయంలోకి వెళ్తే.. 35 సంవత్సరాల వయసున్న ఈమె ప్రస్తుతం ప్రముఖ నిర్మాత విశాల్ భరద్వాజ్ దర్శకత్వం వహించనున్న ఓ రోమియో అనే సినిమాలో నటించబోతోంది. ఇందులో ప్రముఖ స్టార్ హీరో షాహిద్ కపూర్ నటిస్తున్నారు. నిజానికి ఈ ఇద్దరి కాంబినేషన్ లో ఇదివరకే కమీనే, హైదర్, సంగం వంటి చిత్రాలు వచ్చాయి. పైగా ఇవి విమర్శకుల ప్రశంసలు కూడా అందుకున్నాయి. అలాంటి వీరిద్దరి కాంబినేషన్లో ఇప్పుడు సినిమా వస్తోంది.అందులో తమన్నా లీడ్ రోల్ పోషిస్తుందంటూ వార్తలు వినిపిస్తున్నాయి.ఇప్పటికే ఈ సినిమాలో షాహిద్ కపూర్, నానా పటేకర్, దిశా పటాని, త ృప్తి డిమ్రి, అవినాష్ తివారీ వంటి స్టార్ లు నటిస్తూ ఉండగా.. ఇప్పుడు ఈ జాబితాలోకి తమన్నా కూడా వచ్చి చేరింది. మొత్తానికి అయితే గత కొన్ని రోజులుగా స్పెషల్ సాంగ్ లతో ప్రేక్షకులను అలరించిన ఈమె.. ఇప్పుడు మళ్లీ హీరోయిన్గా అవతారం ఎత్తబోతోంది. కనీసం ఈ సినిమాతో నైనా ఈమె ఫేట్ మారుతుందేమో చూడాలి. ఒకవేళ ఈ సినిమా గనుక సూపర్ హిట్ అయ్యిందంటే మాత్రం మళ్లీ తమన్నాకు పాత రోజులు వచ్చినట్లే అంటూ కూడా నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. ఇక తమన్నా విషయానికి వస్తే.. ఒకప్పుడు అల్లు అర్జున్, రామ్ చరణ్ , ప్రభాస్, ఎన్టీఆర్, చిరంజీవి వంటి స్టార్ హీరోలతో సినిమాలు చేసి స్టార్ హీరోయిన్గా పేరు దక్కించుకున్న ఈమె.. ఆ తర్వాత కాలంలో కథల ఎంపిక విషయంలో తడబడి ఫ్లాప్స్ ను మూటగట్టుకుంది. ఇప్పుడు మళ్లీ హీరోయిన్ గా ఈమెకు మంచి రోజులు రాబోతున్నాయి అనే వార్తలు వ్యక్తమవుతున్నాయి. మొత్తానికి ఈ సినిమా ఫలితంపై ఈమె కెరియర్ ఆధారపడింది అని చెప్పవచ్చు.

## పాన్ ఇండియా...సీనియర్స్‌కు అంత ఈజీ కాదా?



-బాహుబలి- తరువాత టాలీవుడ్‌లో వినిపిస్తున్న ఒకే ఒక్క పదం పాన్ ఇండియా. చిన్న హీరోల నుంచి బిగ్ స్టార్స్ వరకు ఇదే మంత్రం పఠిస్తున్నారు. కానీ అందులో కొంత మంది మాత్రం సక్సెస్ అవుతున్నారు.. పాన్ ఇండియా మార్కెట్‌ని గ్రాబ్ చేసి బాక్సాఫీస్ వద్ద కోట్లు కొల్ల గొట్టేస్తున్నారు. కానీ మన టాలీవుడ్ సీనియర్ స్టార్స్‌కు మాత్రం పాన్ ఇండియా అందని ద్రాక్షే అవుతోంది. పాన్ ఇండియా రేసులో యంగ్ హీరోలతో పాటు క్రేజీ స్టార్స్ దూసుకెళ్తుంటే సీనియర్స్ మాత్రం తడబాటుకు గురవుతున్నారు. పాన్ ఇండియా పేరు చెబితే వెనకడువేస్తున్నారు. నిఖిల్ నుండి ప్రభాస్ వరకు అంతా పాన్ ఇండియా సినిమాలతో మార్కెట్‌ని సెట్ చేసుకుంటూ తమ పరిధిని పెంచేసుకుంటుంటే సీనియర్ హీరోలు చిరంజీవి, బాలక ృష?, నాగార్జున, వెంకటేష్ మాత్రం ఆ పేరు చెబితే వెనకాడుతున్నారు. ఇప్పటికే ప్రభాస్, అల్లు అర్జున్, నాని, నిఖిల్, రామ్‌చరణ్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలు పాన్ ఇండియా స్టార్స్‌గా పేరు తెచ్చుకోవడమే కాకుండా ఆ స్థాయి మార్కెట్‌ని స ృష్టించుకున్నారు.వారిలా ట్రై చేసిన సీనియర్స్ మాత్రం వెనకబడిపోయారు. సీనియర్ హీరోల్లో మెగాస్టార్ చిరంజీవి %--%సైరా నరసింహారెడ్డి%--% సినిమాతో పాన్ ఇండియా ప్రేక్షకుల్ని అలరించాలి అనుకున్నారు. ఐదు భాషల్లో రిలీజ్ కూడా ప్లాన్ చేశారు. కానీ తెలుగులో తప్ప ఈ సినిమాకు ఎక్కడా ఆదరణ లభించలేదు. దీంతో చిరు పాన్ ఇండియా ఆలోచనలని విరమించుకుని టాలీవుడ్‌పైనే ఫోకస్ పెట్టారు.ఇక నందమూరి బాలక ృష? కూడా చిరు తరహాలో పాన్ ఇండియా జపం చేశారు. -అఖండ 2-తో ఆ ఫీట్‌ని చేయాలని భావించారు. కానీ నో యూజ్. తెలుగులోనే పెద్దగా వర్కవుట్ కానీ -అఖండ 2- ఇతర భాషల్లో వర్కవుట్ కాదని గ్రహించారు. దాంతో పాన్ ఇండియా ఆలోచనలని పక్కన పెట్టి కేవలం టాలీవుడ్‌కే పరిమితం కావాలని నిర?యించుకున్నారట.వీరి తరహాలో నాగార్జున ట్రై చేయలేదు. కారణం అది వర్కవుట్ కాదని తనకి తెలుసు. అందుకే నాగ్ పాన్ ఇండియా మాట ఎత్తలేదు. వెంకటేష్ మాత్రం -సైంధవ్-తో పాన్ ఇండియా మూవీ ట్రై చేశాడు. తెలుగులోనే ఈ సినిమా డిజాస్టర్‌గా నిలిచి షాక్ ఇవ్వడంతో వెంకీ మామ పాన్ ఇండియా మాటే ఎత్తడం లేదు. కేవలం టాలీవుడ్ పైనే ఫోకస్ పెట్టి ఫ్యామిలీస్‌ని ఎంటర్ టైన్ చేసే -సంక్రాంతికి వస్తున్నాం - లాంటి సినిమాలు చేయాలనే నిర?యానికి వచ్చాడట. తాము నటించిన సినిమాలు పాన్ ఇండియా కాకపోవడంతో గత అనుభవాలని ద ృష్టిలో పెట్టుకుని టాలీవుడ్‌కే పరిమితం కావాలని సీనియర్ హీరోలు నిర?యించుకున్నారట.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965